క. వేలిమియగ్గి పొగల్లగు, వేలుపుడిగ్గియము సంగ వెలువడు నమరీ
జాలము తిన్నని పెన్నెఱి, వాలుఁగురుల కగరుధూపవైఖరి యగుచున్. 67

చ. ఇనహరిదాంకరశ్మి కెదమీయని యవ్వెడఁ బంకజాకరం
బునఁ గనజక్కవల్ వగనఁ బ్రొద్దులఁ గ్రుంకుట దెల్లవాఱుట
ల్గనమి జలాగనష్టి కులకాంతలమోమును కల్వరాయనిం
గనుఁగొని విచ్చిపోవుటయె గాని వియోగ మెఱుంగఁ దెన్నఁడున్. 68

చ. అని తెలుప న్మహీశుఁ డవుఁగా యని మెచ్చి పటానితేజిడి
గ్గినతఁడు మూఁగి గచ్చుటరిగె త్రెలిపావడ వైచి యచ్చపుం
బని మగటాతిచెక్కడపుఁ బావలు నిల్చిన వారలం గనుం
గొని యటు నిల్పి యాప్తులొకకొందఱు వెంట నెఱామునంబునన్. 69

క. చని నృపతి గనియె మునిజన, వనితాజనతానితాంతవర్ధితకేళీ
వనపాళీ కుసుమాళీ, జనితాళీనలినఘనము సంయమిసదమున్. 70

క. కని పర్ణశాలప్రోలకుఁ, జని యచ్చటివారిచెంత సంయమిపతికిం
దనరాక తెలియఁ జేసి త, దనుమతిచే వేగఁ జొచ్చె తదంతరసీమన్- 71

సీ. అచ్ఛదంతచ్ఛవి యామస్తకన్యస్తభసితాభిఁ జేరి కేకసలు గొట్టి
మోహావిరుచి గండమిళదురుశ్మశ్రుకూర్చయములఁ జప్పట్లు దనిచి నవ్వ
జడలఁ బవ్వనడాలు శాతోదరశ్రేణి కాంతులఁ గెకురించి కన్నుమాయఁ
బటునఖద్యుతి కరస్ఫటికాక్షమాలికాచ్ఛాయల డాసి కేకేయుసంగి
నవ్యశార్దూలచర్మాసనంబుమీఁద, యోగపట్టె బిగించి కూర్చున్నవాని
గాలవుని గాంచి చేనున్న కత్తిమంత్రి, యందికొనఁ జేరి సాష్టాంగమాచరించి- 72

క. నిలిచెఁ గనుఁగొని నరపతి, కులపావన యిందుకుఁ బ్రౌఢ కార్యంబనినా

నిల్పితివి తండ్రిపద్దులు, వెలసితి విటు లతనికన్న విక్రమ గరిమన్ - 73

చ. అనుచు బహూకరించుసమయంబున నూరకయుండి యుండి యాం
జనరుచి పుంజమంజిమకుఁ జగ్రహ మైనతమంబు పర్వె తో
డన హరిచందనప్రతిభటంబగు వెన్నెల దోఁచె వెంటనే
కనఁబడియె న్నిరస్తకనకస్తబకస్తుతు లైన యెండలున్ - 74

క. అది చూచి మేదినీవర, భిదురీ మృదురీతిగా దభేద్యము గంటే
యిదిసుమ్ము దనుజశాంబరి, గదిసె న్బరిపూర్తి దీని ఖండింపు మికన్ - 75

గీ. విజయ మగు నీకు గెలువు మోవీరవర్య
యనుచు గాలవుఁ డాడుచో నచటఁ గలుగు
పారిగాంక్షులు కటకటం బడుచు శిష్యు
లంటి చనుదేర నచ్చోటి కరుగుదెంచి - 76

క. మునిచంద్ర వచ్చి మావెం, టనెవచ్చు నటంటి వీతఁడా నృపుఁడేమ
య్య నరేంద్ర కన్నులారం, గనుఁగొంటివె వీని యదవగాకి తనంబుల్ - 77

ఉ. అయ్యయొ మాకు దంషమిడినంతిఫలంబు నరేంద్రచంద్ర యీ
దయ్యము తోడి జాగరము దాఁటఁగఁజేసి శుభమ్ము లిమ్ము రే
వయ్య కౌమాశ్యతండ్రి వయి యాశ్రితరక్షణ దుష్టశిక్షణా
క్షయ్యదయాపరాక్రమ విశాలుఁడవై మనుమయ్య యిమ్మహిన్ - 78

సీ. చదువుకొన్నామంచు జట చెప్పుచుఁ బరీక్షఁగొని వరింపు మటంచుఁ బెనఁగువారు
ననుజూచె ననుజూచె ననుచు రిత్తకురిత్త జడలు వట్టుక పోరఁ దొడఁగువారు
బులకము లైమ్మనిట్టపొడువంగ వడి నోరుదెఱచి మైమైఁ జూడఁ దిరుగువారు
జేసన్న నటజంబు చెంతకు రమ్మని మును దొంగమొక్కులు మొక్కువారు
నగుదు రీయయ్యలెల్ల వాఁ డసరుగడఁగ, గులుకుగుబ్బలు దలుకుఁ జెక్కులు మిటారి
మొలకనవ్వులు గలమోము ముద్దుగులుక, మాయపుం జెక్కులాడియై డాయునపుడు

సీ. అటుమొన్న భార్గవజటికి శౌనకమౌని కొకవాదుమై నొంటనుంచఁ జేసె
మొన్నఁ బారాశర్యముని యోటరాఁ గూఁతలెగయించి వెతవేఁకి యెత్తఁ జేసె
నిన్న విశ్వామిత్రునికిఁ దంచరఘటించి యొడలెఱుంగక పడియుండఁ జేసె
నేఁడు మార్కండేయునికి సివంబెత్తించి తలవీడఁగ బయల్ప మెలఁగఁ జేసె
మానవాధీశ విను మింతమాత్రమైన బ్రతుకవచ్చును వీనిచేఁ బడినపాట్ల
కొల్లఁబాటయ్యె మాతునిందునిక యేమి, చెప్పెడిది మాతపంబు నీచేతి దింక - 80

చ. అన విని యంతయేమిటికి నానతి యిచ్చెద రిన్నినాళ్ళుఁ ద
ద్దనుజుని నొంచి మీపద ముదారముదాకృతి నొందఁ జేయఁగుం
డినయది నాకు నేర మవునేకద యాకొదవ న్సహించిన
న్ననుపుఁడు వానిఁబట్టి నుఱుమాడెద నొద్దికఁ జెల్లఁజేసెదన్- 81

చ. అనిన రిపుక్షయోస్తు విజయోస్తు పతేభవతే యటంచు వా
రనుపదురాపకోప తరుణార్కవిభాదళితారుణాంబుజా
బనఁగను మోము కెంపుగఁ దదర్థరణోన్ముఖభృంగయుగ్మప
ఙ్క్తినటనభ్రూకుటిక్రమము దెల్పఁగ నవ్వేటుఁ దర్లి నిల్చినన్- 82

సీ. అధిపభృత్య పరస్పరాన్వేషణాకారణప్రతివక్త్రృతన్నామకార్య
మననుగతస్వామి హయవేగభూరుహచ్ఛాయాసమాశ్రితచ్ఛాత్రకంబు
ధావనాయాసాస్వజీవనవృత్తిధిగ్వాచకాందోళికావహజనంబు
సమ్మర్దబహుళాది సరణిక్షోభయపార్శ్వచారితవారణాధోరణంబు
సరయ సరదుష్టనిష్ఠ్యూతజర్జరధూర్త, గణ్యాగాణిక్యసంభవత్కమనహాస్య
వారణక్షమతత్సుతాక్రూరదృష్టి, సంవృతాశంబు సైన్య మచ్చటికి వచ్చె- 83

క. ఈరీతి సైన్యమంతయుఁ, జేరిన నొకబయట రాజసింహము భటులం
దేరిజ వేయంబనిచి గు, డారము లెత్తించి యంతట ప్రవిగుళింకఙ్- 84

గీ. పటుపుటంగడి వీథులేర్పఱచి కొంచె, పాటి నడగని సెక్కి యూపాలె మెల్ల
విడియ నియమించి తిరిగె వేవేలు దివ్వ, టీలవెలుఁగున సంగీతమేలమమర- 85

చ. తిరిగి యతండు వచ్చి వడఁదేర్చుచు ఘుమ్మను వట్టివేళ్ళచ
ప్పరము కురంగటందగు తుపారము చేరువఁ జారువజ్రపాం
డరరుచిగ్రమ్మ గుమ్మెతగుడారమునం గొలువుండి పట్టనాం
తరముననుండి వచ్చునరనాథులకమ్మలు వించు నున్నెడన్- 86

గీ. ఊడిగపుటత్తికాఁ డొక్కఁడొయిఁగుఁ జేరి
విభుని చెవిలోన నేమేమొ విన్నవింప
నతని కనుసన్న గనుఁగొని యయ్యా మంచి
దతనిఁ బిలిపించెద నటంచు నఱిగివాఁడు. 87

సీ. సేవమై సగము దీసిన బూదెపండుతోఁ గూడినబంగారు లాడె సింగి
బారసీలిపిని జొప్పడ భగవద్గీత లెన్నిక వ్రాసిన చిన్నిపలక
బుడుత పసిమిరుచి పులితోలు చుట్టతో బదనిక ల్నించిన పట్టుజోలె

యొకతిత్తి బరదేశుల కొసంగఁ గూర్చిన రసవాదపు మెఱుంగుఁ బసిఁడి బుడ్లు
కొండవలె నెత్తిపైఁ జుట్టుకొన్న జడలు, వెండికట్టులబెత్తంబు విడెముమీఁద
వీడియముగల్గుదార పాతలాఁడెజోగి, బిలికొని వచ్చి పొడఁగనిపించుటయును.

గీ. పతికరముఁజూప రత్నకంబళము మీఁదఁ, గడవసమునైచి కూర్చుండి బుడుతవీచు
సురటిగాడ్పుల నుదుటి కస్తూరి బొట్టు, రవలు రాలంగ నాతఁడా రాజుఁజూచి-

సీ. ఇది చేత నుండిన నిసుమంతవడిలోన నేదేశమునకైన నేగవచ్చు
నిది మోళి పైనున్న నెదుటి చేవెళ్ళిన వైరికైదువజాలి దారితప్పు
నిది దట్టిపాఱ నున్న నెటువంటిరూపైనఁ బాఁపించి వేడుకఁ జూపవచ్చు

* * * * *

* * * * *

* * బదనికలొసంగి యొకమాయ పన్నుటయును.

ఉ. కంటెఁ దగిల్చినట్టికొన గల్గిన చందురుఁగావి జాళువా
జంట పయంటపై నిగుడి చక్కని జక్కవ నిక్కు చొక్కపుం
జంట చెలంగు బంగరువు చాయలు దూచియనంగఁ జాలు వా
ల్గంటి మెఱుంగుఁ జూపులు దళారనవచ్చె మహాద్భుతంబుగన్- 91

ఉ. చొక్కపుఁ బంజుకమ్మల రుచుల్మెఱుఁ గెక్కిన చెక్కుజాలువా
నక్కలచక్కజక్కిణిగొనం బిగిగుబ్బలు పిక్కటిల్లఁగాఁ
జుక్కలరాచడాలు తెలిమాపులు త్రొక్కనిచోట్లు ద్రిక్కనా
చక్కెరబొమ్మయమ్మహిపచంద్రుని చక్కటికేగి గ్రక్కునన్- 92

ఉ. రంగు చెలంగ గుబ్బల ధరాస్థలివక్షము మోపలేమిసా
ష్టాంగ మొనర్చ సిగ్గుపడె నంచు నభంగురపాకభిన్మణీ
సంగతకంకణారవముచాటఁగఁ బైటచెఱంగు కేలితో
ముంగలఁ గొంకుచుం గొలువుమొక్కుఘటించి పిఱింది కేగినన్- 93

సీ. సయిదోడ చూడు నస్సాయ యిల్లేజ యిల్లేశవోజులపతి యింగిలయ్య
* జగ్గుమంటివి వచ్చిశాణ నిద్దాహుంత్త కారి బుర్సాపుత్త గాలిగుమ్మ
అట్టెచూస్తుండది యదెనన్నెమోసిలి గలవాఁడ నని యదిగాక గడిని
చిక్కారిసాదన జేసెనదియిఁన్న దోభాజలల్ల మెలుద్రిబజారి

---

* యీపద్యమును బ్రత్యంతరము లేకపోవుటచే నిచ్చవచ్చినట్లు దిద్దినఁగవిహృదయము చెడునని భీతిచే నాభారముఁ జదువరులకే వదలినాము.

దీని పైయెడుపై సేసి నానువాని, చిక్కటారికోలారికచిస్త్రికోలి
రాజుపాలానవిను యిటురాయటంచు, రాజదేవళ్ళు కిదలి విరాళిఁగొనిరి. 94

గీ. అంత వారెల్లఁ దత్కారణాభినూత, నాతివాచాటతాజ్ఞప్రభూతరోష
వీతిహోత్రసముజ్జాతధూతికీలి, కాత్రుటిస్ఫీతతామ్రాక్షులగుచు లేచి- 95

సీ. ఉఱులోడుత దట్టిపారల వంకులు డుస్సి తెలిచల్లడములతో నిలుచువారు
నింటి కిమ్మని పిల్లబంటుచేతికి సొమ్ము లొసఁగి వీరావేశమొందువారు
కౌనన్నఁ కేవెళ్ళు మనిహెచ్చరించుచుఁ జికటారి పాపలికి ల్సేయువారు
దీని ముంపరనొంచి వానిపైఁ బడువారు * * *
వాలు గొని లేచివచ్చు భూపాలుఁ ద్రోచి
యవ్వలి గుడారమున కేగుఁడనుచుఁ జెవకి
యతనిగద్దింపులకు భయమందువారు
నగుచు నంపఱు దొమ్మిగా నరయుటయును. 96

గీ. అంత నాలాడెజోగి మాయావిధిప్ర, పంచమంతయు నుపసంహరించి నిలిచి
మునుపుఁ గొలువున్న వేళ నేయునికినుండి, దట్లయుండఁగఁ గైవార మాచరించి- 97

క. పాతాళకేతుఁ డంపిన, దూతన్నా సామికెదిరి దురమున నిలున
న్నీతరముగాదు వినఁనీ, వేలెంచి బలంబుతోడ నిటు విడియుటయున్- 98

మ. తనచారుల్గని వచ్చి దైన్యమున నేతద్వార్త విన్పింపఁగా
విని మీసంబులుదిద్ది దైత్యుఁ డహహా వీరా పడిన్వచ్చిపో
రనునన్నుం గది యించువారు మఱివారా నన్ను మార్కొంచురం
చనుమానింపకవచ్చి నిల్వఁగల వీరాగ్రేసరు ల్పాపురే! 99

క. పెంపు విచారింపక విని, పింపఁగరాదనక వచ్చి ప్రేలెదు వీరిం
జెంపలు వేయరె యనుచు ని, లింపారి నిజాప్తులం బిలిచి యిట్లనియెన్- 100

ఉ. వింటిరె యొక్కవార్త మనవెఱ్ఱులు చెప్పిరి తాముకన్నులం
గంటి మటంచు నీతలిసిగాంద్రు మదీయమహోగ్రమాయకై
దంటతనంబునంజని ఋతధ్వజు సైన్యసమేతుఁ దేర నా
బంటుఁ దనంబుఁ బాపుటకుఁ బన్నినవా డటు వాఁడు వాఁడిమిన్- 101

సీ. గరళకంఠద్వేషి కరకకాయలు గొన్ని తినియైన నాఁకలి దెచ్చుకొనుము
దేవేంద్రమదభేది తెలిచాయ గలకోర పంటిమొన ల్వానఁ బట్టుకొమ్ము

ఘూర్ణమునస్ఫురకేశ తుష్పనట్టినఘోరజిహ్వ మిక్కిలివాఁడి చేసికొమ్ము
కుటిలాక్షి మాంసంబు గొంతునఁ బడినోరు తెఱవ విప్పకను సిగ్గు దెచ్చుకొమ్ము
తనవులకుఁ గల్గె మనుజయూథప్రచండ, పలలపారణ తప్రక్తపానకేళి
లాలనామోద విసుమాళింబు మీఁద, వసనసంపలు గంతులువైవుఁడింక 102

క. అని నన్నుఁ బనుప వచ్చితి, మనుజేశ్వర బాహువెట్టుమా రాజుల ని
వ్వాని తూర్పుదెసకు మాదొర, చనుదెంచు న్యోన్యవహన సన్నహనమునన్- 103

గీ అనినఁ జెలునప్పు నవ్వి యజ్జనవరాగ్ర, గణ్యుఁ డతనికిఁ గట్టునర్గం బొసంగి
మంచి పటునలె నేనడిపించు కొంత, మంచు వీడొల్ల నాకైత్యుఁడనుగుటయును-

గీ. అధిపతియుఁ జప్పలుధరించి యూరగించి, హితజనులు గొల్వఁ పగువారి యింట్లకెల్ల
గెలిగతినేగి యిది వేళ కీలిఁడమాట, వాసులకటంచు లాలించి వచ్చెనంత- 105

సీ. బొంగులు నిల్పియుబ్బగఁ బైఁడిబ్రాఁత బొమ్మలగుడారంబు లమర్చువారుఁ
గొయ్యలు నాఁటి యాకులతోడి కెమ్మలు వాటంపు గుడిసెలు నేచువారుఁ
బొక్కళ్ళవలెఁ గుంతములు చేర్చి యామీఁద గడితంపుఁ బచ్చడాల్గప్పువారుఁ
బచ్చికల్పెరుక్కుడుపాఱఁ జెక్కి పూబొదరిండ్ల మున్నుగాఁ గదియువారు
నచ్చముగ నీటికందువలరయువారుఁ, పురుఁగుఁబుట్టలు చెదర నుబ్బుచునొక్క
పరిగ నవ్వఁదుఁ జప్పట్లు చఱచువారు, నైరి తద్వేళఁ బాళెంబువారలెల్ల- 106

సీ. రాతిరి పొక్కళ్ళ రొలుకొల్పిన వహ్నిగలిగినపొగలు చీఁకట్లు గప్పె
గాశ్వాలచే నూఁదకయ బగ్గుమను శిఖులున్నగుడుచోటులు పట్టపగలుచేసెఁ
దగవార్చి మూకుళ్ళ దిగువాఱనుంచిన కూటిబట్టావు లాగుబ్బకొనియెఁ
బొరలించి చంద్రనిప్పులమీఁదఁ గాల్చిన కఱకుట్లవాసనల్గ్రమ్మకొనియెఁ
ద్రోవఁ బోనీక బల్లెముల్ దువ్వితెచ్చి, కడిగి జింకలవ్రేలాడఁ గట్టి లిత్తు
లాలుమ భీభత్సరసము మహోగ్రమయ్యె, భుక్తిగొన్నట్టివారి తేఁపులుఁపాసంగ-

క. చాలఁ గురంగటినుడుగుల, గాఁకపుర్వెఁటలాడఁగా దొరకినబ
ల్మ్ములు చవిఁదేల్చ నపుడా, పాళెంబున డిగినబక్కబంట్రౌతులకున్- 108

సీ. వలసినయెడకుఁ గమ్మలుబ్రాయుబ్రాయసంబులవారి గంటాల కిలకిలలును
దొరపలంచిన కార్యసరణు లెంచు నమాత్యకుంజరంబు లొనర్చు గుసగుసలును
బొలదిండి రాయల యొలవుల గనినచ్చి సిలుచు వేగులవారి కలకలములు
వనస కింపఱటంచు నంతులేర్పడియున్న బలకిరంబులవారి యబ్బలములు
నెపుడు వేసలు నొక్కోయంచు నెంచి యాడఁ

జూచు సంగీతమేళంబు సొగసుకాండ్రి
ధిమ్మనెడి మద్దెలలమ్రోఁత గ్రమ్ముకొనియె
రాజు పవళించు తెలిగుడారంబుమ్రోల- 109

చ. నలుఁగిడి చల్వదాల్చి పయనంపు టలంతల నిద్రఁ జెందరో
వెలఁదులలేపఁ గొంకి పతివింతగుడారపు పారివారిగం
టలరొద కుల్కి లేవఁ జిఱునవ్వులతోఁ దమవారిఁ గూడి యిం
పులతమి దీఱినన్ నిదురవోయిరి నవ్వుబోజుంగు లత్తఱిన్- 110

చ. గుమిగొని తెచ్చికోలుకుసిగుంపులఁ జెట్టులనీడఁ బొట్టిమం
చములపయి న్శయించి పటసారకుటీరము లెత్తి మేలిజా
నమున రమించు పల్లవులనంటున నేరము లెన్నుచున్నృప
ప్రమదల మ్రోల నీటు నెఱపం బనిపూనిరి గుత్తలంజియల్. 111

చ. కనుకని తెల్లవాఱుదనుక న్నతిగోరెదు పల్లవాళి మే
ల్గనుఁగొని వీడెముంగలుపులాహిరి మేపుల నిద్రఁబుచ్చి చెం
దిన చిఱునవ్వుతో నపుడె నిద్దురలాయని వింతపైఁడి ప
ట్టిన వెలముద్దుగుమ్మలు నడిన్శయనించిరి చప్పరంబులన్. 112

క. అల పాళెమునకు నిలుపని, బలకరమై పారివారి పరిసై తగును
క్కళమై నిదురించని సరి నలపుల వెలచెలుల విటులవతిఁజాలు టమరెన్. 113

సీ. ఒక్కండు పట్టుగా నూఁకొనఁ దబ్బిబ్బుబాటు గొల్లసివాలు పాడుకొనుచుఁ
బాముసాడించు నేర్పాటునఁ దలయూఁచికొంచును జెంగు విన్పించుకొనుచుఁ
దమవారి గుమిగూడి దమ్మరాజులకత లొన్నటికష్టములేక నోడివికొనుచు
లయయొక్కట్రోవతాళంబొక్కత్రోవఁగా నేమేమొ ఢక్కవాయించుకొనుచుఁ
జిటుకుమన్నఁ బరామరిశించుకొనుచు, నంటుకత్తెలు తమపయనంబు సమ్మ
తించకాడిన వగఁ జెప్పుకొంచుమించి, రుక్కళపునల్లమందుల యొంటికాండ్రు. 114

సీ. వెఱవకుమని వెన్ను చఱచి వేలుపుఱేఁడు తెలిపిననింద్రాణి తెలియ దయ్యెఁ
దనుతాసె తెలిసి మూసినకంటితో వాణి వీనులపైఁ గేలు మానదయ్యె
నది పరామరిశింతునని యేగు పతినాఁగి జలధినందనకొంగు విడువదయ్యె
దడదడమన గుండె తాళిబొట్టుదర గుబ్బలిపట్టి పడుకయిల్వెళలదయ్యె
బాళెమున నక్కడక్కడఁ బదిలముగను, మ్రోయఁజేసినతముకుల మొదలిపోటు
దారమ్రోతల పటహంపుధణధణలకు దొంతిగా సంద్లనిటులున్న యంతలోన. 115

క. అలరాజు విజయ మెనయం, గలఁడని చంద్రుఁడును దారకావనితలతోఁ
గలహించి ముడియవైచిన, పొలుపలరన్ వేగుఁజుక్క పొడిచెం బెడఁగై 116

క. అంతట దనుజేంద్రుం డొక, దంతపుఁజవికన్ బ్రధాన దైత్యాళితోడ
న్మంతనమాడుచు నృపుబల, వంతపు సైఖరులు వేగువారలు దెల్పన్ 117

క. పడవాళ్లఁ బిలిచి బలముల, వెదలింపుఁ డటన్న వారు వెసఁ జని నిద్రా
జడులను బలాళి వీరుల, నడిగా మేల్కొల్పి ప్రకృతవార్తలు దెల్పన్ 118

చ అపరుచు వచ్చె నొక్కపలలాశి నిజాంగన సిగ్గుతోడి న
వ్వొపవెడు మాడ్కిచేతఁ దనయుల్లములోని పునారతక్రియా
భ్యుపయపు వాంఛ దెల్పఁ గనుబొమ్మ నదల్చుచు మీఁది వేలుపు
న్మదితల నంటు దానిపయి ముందుగఁ జొక్కఘటించెనోయనన్ 119

చ. ఒకదనుజాధినాథుఁడు మదోద్ధతి గందమలందికొంచు గొం
చక చనుదెంచె నుగ్రరణసన్నహనంబున రాజమార్గణా
ళికి నిఁక మీఁద డెందము బళీ యిరవౌనని ఱొమ్మగోడపైఁ
జికిలియొసంగి పన్నియలఁ జెన్నగు సున్నము వ్రాయుకైవడిన్ 120

గీ. విరులు సిగఁ జుట్టికొని యొక్క వీరదైత్యుఁ, డరిగె నిఁకమీఁదఁ గల్గు కల్పావనీజ
పుష్పముల సారసౌరభంబునకు వాని, వలపునకుఁ బూని సరిచూడవలయుననఁగ. 121

క. ఈ నేలచుట్టుఁ దిరిగినఁ, బోనీయఁడు రాజు పాఱపోరాదను తీ
రూనఁగ నొకనక్తంచర సూనుఁడు చక్రంబు ద్రిప్పుచుం జనుదెంచెన్ 122

క. అనలోపమనృపశరముల, మొనలంబడి తరణిబింబముం జొచ్చుగతిం
దనుజుం డొక్కఁడు గ్రక్కునఁ, గనకరథంబెక్కి యక్కుగ్రిక్కుచు వెడలెన్. 123

సీ. పడవాళ్లగమికిఁ జేపుడికి దబ్బఱనొప్పి పైపైచుకొని మూలఁబడినవారు
నిండ్లలోననయుండి యెటువోయిరో కాన మనిపించి కనిపించక డఁగువారు
నింటికావలికి నచ్చట నిల్వరు గదా యని వేల్పులకు మ్రొక్కఁ జనెడువారుఁ
దొలునాఁడె నృపుని వార్తలు విని యొక లేనిపనిఁ బూని యొందెందొ చనెడువారు
గ్రాసములు చెల్లలేదని గాసిచేసి, కొలువుజీవితముల కొప్పకొననివారు,
నగుచుఁ గోఁచపిశాచము ల్దిగులుపడఁగఁ, దక్కరక్కసిదొరలు ముందటను నిల్వ 124

సీ. నిలుచుండి వీణ చేతులఁబూని తెఱఁగంటిబయకాఁడు మేల్కొల్పు పదముఁబాడ
నలుకుతో నాల్గుమోములదేవుఁ డొకయోర దినశుద్ధి దెల్పి వేవెనుక కొదుఁగఁ
దనయూరినుండి తెచ్చినపూలమాల జేజేలరాయఁడు చేరి చేతికొసఁగఁ

జోరువచేసికొని శంకరుఁ డిచ్చుకాలకు సఖుఁ డొకు చేరుపైఁ జూడి చెప్ప
గడియకుడుక మునుంగుటఁ గని గురుండు, తెల్లవాఱెడునని పఱితెంచి పలుకఁ
గటికవారెల్ల దొరలునచ్చుట వచింప, దనుజపతి లేచి యొకభద్రపంతి నెక్కి 125

సీ. కోటకావలికై యాప్త కోటితోన, నీవు నీవని నియమించి నిలిపి తక్కు
రక్కసులు వారణంబుల రథములందుఁ, దురగములయందుఁ బొసఁ జూపి తోడనడువ

సీ. చెకుముకి యగ్గిజానకిత్రాటిమిడుఁగురుల్ గ్రాలెడునది యెలగోలుమూఁక
వెదురుమల త్రెళ్ళ విధమున నీటియార్చాళ్ళిపాల్చిఁయది పండిబారు
లిరుగోపులను దుమ్ము లెగయించునది సిలేముస్తీబుగల కాలుమొకరిపాబా
కొమ్ముకత్తుల మెఱుంగుల వెల్లపావడ ల్గానునది మస్తేనుఁగులచయంబు
సుఱగిరింద్రంబు పిల్లలై చుట్టుచున్న, కనకరథముల నడుమ సింగాణి విల్లు
దొనలు మెఱయంగఁ దేరిపైఁ దోఁచువాఁడు, ధారుణీశ్వరుఁ డెని వేగువారు దెలుప

చ. అరిగి మహాభయంకరతరాహవదోహలబాహుప్రతా
పరుచులు వోలు చెందిరపుఁ బానపచేఁ బుజుచేయి వీపసు
స్థిరమతి సంపపెట్టుకొలఁదిం గజరాజము నిల్పి దానవే
శ్వరుఁ డెలగోలనప్పుఁగ నిశాచరుల న్నియమించి నంతటన్. 128

చ. అలరు మొగంబుతోఁ గువలయాశ్వము నిల్పి సరేంద్రమాళి తూ
పులపొదివోయి వీఁపుకడఁ బొందుపడం బిగియించి మించురా
చిలుకలఁ బ్రాఁతగచ్చుపని సింగిణి సైకొని యెక్కువెట్టి సే
నలు తనసన్న గోరఁగ గుణాస్వనిచేయుచుఁ జేయి వీచుమున్. 129

క. పేరములువాటి యొక్కొక, చేరువ గుంపగుచుఁ దారసిలి యిరువాగుం
ఘోరపుబాణపుఁ జువ్వలు, బోరనఁ గొనవిడిచి వైనఁ బొసఁగ న్మ్రోవటన్. 130

క. కొనద్రుంచివైచు బాణపుఁ, జెనుజువ్వలు పాతి నేలపెట్టుగఁ బడుఁజీ
బున సిగిడి కాలుసేతులు, దునియలు గావించి ముందు దురుసున నడచెన్. 131

క. ఉయ్యాలచేరులనఁగా, నయ్యిరువాగులును వలిమి యాటు దిరుగుచు బ
ల్కుయ్యా మొనరించి యించుక, దయ్యక యొద్దె పయిఁ బెట్టుటయు సట్టియెపన్.

చ. ఒకపరియొడ్డులోని రిపులుగ్రతవైచు తుపాకి మందు గుం
డ్లకు వెనుదీయకాఁగి యచటంబడు నాపులఁ గోలుగొట్టనీ
య కనిఁ బెనంగి యంతఁ బరియం బడి యచ్చటివారలం గకా
పికలుగఁ దోలి యొడ్లు పిడిపించిరి చేరువ కాంద్రులు మెచ్చఁగన్. 133

గీ. అలసినట్టి జనులు తేలి యవలికరుగ, వేలుతుటుములు పెనుబోటు భేరిమ్రోఁత
లమర నురుడించి దొడ్డకయ్యమున నవియుఁ, బడలనంతయుఁగని వండి బాయగదిసె.

క. అంపములునిట్టలు నచ్చిన, యంపము గనుపట్టెఁ దద్రణాంభోనిధి దాఁ
టం దెప్ప గట్టఁ బూనిన, చందంబున నలుగు లరిదిచాయల నీనన్. 135

గీ. ఒకఁడు కుంతానఁ బగవాని యురముగ్రుమ్మ
వెంట నేయాతఁ డీటెచే వెళ్ళఁ బొడువ
వెలసె నద్దాలు నిల్చిన నిలుపు కడన
కాళికై కానడించిన కానుకనఁగ. 136

క. పగవాని గ్రుచ్చి యీటెని, నెగనెత్తెనొకండు రణమహీంద్రుమాలమునం
గగనంబునుండి గ్రాలెడు, ఖగపాళుల కంది యిచ్చు కైవడి మెఱయన్. 137

క. జముదాడి నొక్కవీరుఁడు, విమతేంద్రుం బొడిచి వాఁడు వెస నిజభుజసా
రము మెచ్చి చల్లునపుడుం, కుసుమబలెఁ దద్రక్తమున నిగుంభితుఁ డయ్యెన్. 138

క. అలుఁగునగచూపువేళం, దలతలమను నంతసోఁకెడ నృగవానిం
గళగాఁకెఁ బెనఁగు నొకమొ, క్కలపుదొరకరాసి నీటుకత్తియ యగుటన్. 139

ఉ. నిగళము నూర్వనెత్తి కరిణీపతి చేరినఁ దేజిపావడన్
మొగిమునఁ గప్పినూకి యొకమొక్కలపు న్నొకరౌతు కుంభము
ల్పగులఁగ నేసిన న్వెఱలెఁ బట్టము వెంటనే మౌక్తికావళు
ల్మొగఁటమి మెచ్చి చేరి జయలక్ష్మి సువర్ణాంజలి యిచ్చుకైవడిన్. 140

మ. బలియుం డొక్కపదాతి రౌతు తనబాబానూకుచు న్రెండుపీ
ధులమాస్ట్రీలతలల్క్రిరాసిలతికిం దుండించుచుం జుట్టిరా
నలకెం పత్తినువు ల్పరంబడుట భూతాజ్ఞప్తిచే వెట్టిమో
పులు నేలం బడవైచి కూలఁబడుకాపుల్పోలె నప్పట్టునన్. 141

క. నరపతి యంతట దనుజుల, యురువడిఁ గని చేయివీవ నుగ్రాకార
స్ఫిరతంగరులకుఁగరులున్, హరులకు హరులరదములకు నరదము లెదురన్.

సీ. రాజ నాచెయిచూడు గ్రాసంబు బుణవఖ్యాఁ జేయుదు నే యంచుఁ జేరువారు
లలితంపుఁ దులశిరోగులుఁద్రుంచి నోటిలోఁ వైచికొంచుఁ దురీనవచ్చువారుఁ
గలనిలోఁ బొలియుటకంటె భాగ్యమ్ములున్న వెయంచుఁ దెగి యనికలుమువారు
నేలినవానికట్టెదుటనే పనికివచ్చుటగదా మేలని చొచ్చువారుఁ
బూర్వవైరంబు మాని సొంపులు జనింప

నొకని కొకఁ డెచ్చరించుచుఁ జికిలియొఱలు
పాఱవైచుచు వడిఁ జొరఁ బాఱువారు
నగుచుఁ గైజీతములవార లనికి నిగిడి. 143

క. దనుజులఁ గదిసిన నత్తఱి, జనితంబగు ధూళిపాళి చదలఁ బొదలఁగా
ననిమిషకోటికిఁ గరములఁ, గనుదోయిం బులుముకొనుచుఁ గనుఁగొనవలసెన్.

సీ. అరదము లురదురఁ నరుదార నరుదేఱ నరదము లురదురనరిగె నెదురు
కరులు ఘీంకార బంధురములై నడతేఱఁ గరులు ఘీంకారబంధురత నెదురు
హరులు హేషాతిభీకరములై పఱతేఱ హరులు హేషాతిభీకరత నెదురు
భటకోటి చటులతోద్భటములై చనుదేఱ భటకోటిచటులతోద్భటతమీఱు
సారథులు వ్రాలఁగొమ్ములు చదిసికూలఁ, బక్కెఱలు వ్రీలఁ గరవాలపటలితూలఁ
గేడివారంగ నవి పోరు ఖేచరాళి, హర్షమునఁ జూడఁగా బొమ్మలాడినట్లు. 145

మ. చదిసెం దేరులు పాఱె వారణము లశ్వమ్ములర్వం గూలెఁ గం
జెదరెన్ సైన్యము వ్రాలె బాహువులు ద్రస్సెన్మాంసము వ్రాలెనం
గదము ల్దీలెఁ గిరీటము ల్పఱచె రక్తశ్రేణి కయ్యంపుఁ జొ
క్కుచనర్పన్ భుజదర్పమొప్ప నిరువాగుం జేరి పోరాడఁగన్. 146

సీ. ప్రేగులుమీఁదఁ గప్పించి నవ్వేడు తలల్దూఁడులుగల తమ్మితుటుముఁ దెగడెఁ
గెంపుటుంగరపుడా ల్గీల్కొన్న బాహువు ల్ఫణమణు ల్గలయహిప్రభులఁ దెగడెఁ
బలు జముదాడి పోటులమించువక్షము ల్మెఱయ లూనిన భూమిసీటుఁ దెగడెఁ
ప్రేటులరక్తము ల్వెదలించుతొడలు కుంకుమనీటి చిమ్మనగ్రోవిఁ దెగడె
దనుజమనుజేంద్రసైన్యముల్ దైన్యమెడలి
కయ్యమొనరింప సంగరాంగణము చూచి
దివిజవర్యులు మొగములు ద్రిప్పికొనఁగ
నప్పు డమ్మొక్క యనిపించె నద్భుతముగను. 147

వ. వెండియు నుద్దండతరదండధరకోపాటోప విభ్రమభ్రమిత నయనభ్రమావహస్యంద
నసహస్రసంగతరథాంగనికరావద్భ్రభ్రమణ విధూత ధూళీపాళికా ధరాధురావ
హ గిరీశదరీణకరీశ్వరంబును గరీశ్వరధారాధరక్షతజపూరపారావార దుర్వారత
రంగాయమాన కనకపరికరంబును బోరనెడఁదగాయంబులవారలం గుంతసంఘ
టితద్విషేటికాడోలికలం గొనిపోవువారును మున్నుఱకమై నెక్కినకత్తళాణంబు
లం బరులపాలు చేయ నోపక డిగ నుఱికి కటారుల డొక్కలు విదారించి

నడచి పడువారును క్షతంబుల వెడలు ప్రేవుల నూడనీక యదిమి కదనోన్మాదంబున దుష్పటులు బిగియించి యెదిరించువారును గెలుపుగాయంబులం బడియుండియు మండిగాలిడుకొని కైదువులు జడిపించుకొనుచు రౌద్రాకారంబున నున్నవారును గళదెలిసి నలుదిక్కులుం బులుకుపులుకునం జూచి మానధనంబునం దొడిగినచల్లడంబు లక్కడక్కడం జించుకొనువారును బ్రాణనిర్యాణసమయంబునందును నిజస్వామివిజయంబె విచారించువారును నడుగక మున్న యభ్యర్ణంపుమడుంగుల జలంబు దెచ్చి దప్పినివారించు బంటుల ఋణంబులు దీర్చుకొని వారితో నాత్మీయులకు వలయు బుద్ధులుపదేశించువారును దెట్టువలుగట్టియున్న క్రొన్నెత్తురులు గనుంగొని నెత్తురుకళవట్టి తమకుందామ వ్రాలువారును దోలంగక క్కడక్కడభ్రమపడచిన ముదురుమానిసులకతంబునం బోఁగూడక నమోనమో యనుచున్నవారును గ్రించుఁదనంబునం గొంచెపాటిచెనకులం దెచ్చికోలు వేసనలంబడి తన్నుకొనువారును గలిగి సంగ్రామంబు గావున నధికధామంబును జన్యంబు గావున భూతక్రియామాన్యంబును సమరతలంబు గావున ధర్మోజ్జ్వలంబును నై యాసమీకంబు సమాకులితనాకలోకం బయ్యె మఱియు. 148

గీ. పోరఁ బెనువానగా రక్తపూరమొలుకు, కాయములు పూను భూతనికాయములకుఁ
గేళిగతి నిల్చు రణభద్రకాళిమ్రోల, వరలు పన్నీరుతిత్తులవారనంగ. 149

సీ. గ్రుడ్డులు మిడికించుకొని దప్పికిమ్మను దమవారినొక్క బేతాళమాళి
గ్రొంతుమ్రోచిన దిగులొక్కని నోర వ్రేలిడి క్రక్కునొక్కపిశాచికావిభుండు
అన్నువట్టినను మ్రాగన్నుతోఁ బొర్లాడు నేలపైనొక డాకినీవరుండు
కక్కుర్తిమెక్కి యగస్త్యమంత్రమువల్కు బొడ్డు నంటుచు నొక్కభూతనేత
తనివితీఱినత్రేఁపు విన్ననకుసిక్క, శతపదాల్ద్రొక్కు నొక్కనిశాచరుండు
పలలరాసుల బువ్వంపుబంతివిందు, మించుబోఁడులతో నారగించువేళ. 150

గీ. ఒక్కనికళేబరమరసియుఁ దగఁదినక, వీనిఁబడవైచె నాతఁ డావీరుఁ డనుచు
గావనుచుఁ గుమ్ములాడునక్తంచరాళి, యెంతకార్యంబు దమకేమి యెవ్వఁడైన. 151

క. ఒకవీరవరుకబంధము, నకుమూఁగి పిశాచికాగణము భూతావే
శకమున నది యెగిరినచోఁ, బకపకనవ్వించె నులికిపడి డాకినులన్. 152

* సీ. శౌనకమౌని విశ్వామిత్రుతోఁ దెమ్మ పన్నిదం బనుచుఁ జేపట్టి తిగువ
శుకుఁడు * * * *

---

* ఇక్కడఁగొంతగ్రంథభాగము మాప్రతిలో లేదు.

మాలిని. ధరణిభరణశేషా దర్పకద్వేషవేషా, శరనిధిసితకీర్తీ సౌధయూథాగ్రసక్తీ
వరగుణమణిజాలా వర్తితోద్దిష్టలీలా । నరపతికులహేళీ నారసత్కృపశాళీ

గద్య

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయాభరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలనాత్మసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్ర కాశ్యపగోత్రపవిత్ర జాతీశాస్త్రాకవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రం బనుమహాప్రబంధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవనజామృదుపదలా, కూరసకోపాంబుజప్రసారితవీక్షా
దూరితవైరికలాపా, నారీజనకుసుమచాపనారసభూపా! 1

గీ. అవధరింపుము జైమిని కలశతనయ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
నట్లు పాతాళకేతుఁ డయ్యాతుధానుఁ, డటలికన్నను మున్నుగాఁ బాఱుటెంచి. 2

క. దళవాయితోడఁ గోటకు, వెలుపటియిల్లిండ్ల నెల్ల వేయించి పిదం
గులు లగ్గంబులమీఁద, న్నిలిపించెఁగెఁ దనిచి నిగుడు నెవ్వగతోడన్. 3

చ. అరిగిపురంబుసొచ్చి పలలాశనశాలి సమాజితోడమే
ల్సరియగు దైత్యులం గనుల నిల్పవ నియమించి యాయుధ
స్ఫురణఁ దనర్చు కోటతలుపు ల్బిగియించఁగఁ బంచి ధీరతా
స్థిరమతిఁ జేరఁగా నగరుఁ జేరి హజారము నందు నిల్చుచున్. 4

క. మించు తమిఁ గణజము లైదు, పంచుచుఁ దైతేయులకును వేర్వేఱ బ్రా
యించుచు నెలకొలువునకుం, బంచియిడుచు నుందుగొంటు బాణములెల్లన్. 5

క. ఇటు లుండ నచట నృపుఁడు, ఘటగతి దానవుని కూటిపాలెం బెల్లం
దటుకున జూచి లోసంగుచు, నటు నిలువక సేనతోడ నప్పురిఁ జొచ్చెన్. 6

చ. అచలితవృత్తి నిట్లు విడియం దళవాయి పలాశి పీడు మె
చ్చుచు నలకోటకేగు జలసూత్రపుఁ జోటు లెఱింగి యష్ట క
ట్టుచు రసవర్గ మచ్చటకదున్నడిఁ జేరఁగ నీక శూరతా
రచనలఁ జిల్లరల్చులుపు రక్కసిపాలియగాండ్రఁ గొట్టుచున్. 7

క. ముత్తికె వేయించిన రితి, జొత్తముఁ డించుక యుబెదర కుప్పటకీఁడో
దాత్తమతి నగరు సొరక వి, యత్తటి నటునూను గనినియందె వసించెన్. 8

సీ. తెఱగంటిదొర నరాధిపు మెచ్చఁ జనుటకై యలువతో నాలోచనంబు సేయ
నిలనుండి వచ్చు వేగులవారి వెంటనే సురమాని గొణుగుచు సుద్దులడుగ
గిరిభేది నగరివాకిటివార్త లడుగంగ దిగధీశులు నియోగి తెగల నంప
అడ్డెలు విడి వేల్పు లమరగాండ్రసురేంద్రు కార్యకర్తలబందుగట్టికొనఁగ
ఘోరభుజశక్తి మ్రుచ్చిమిపోటుగాఁగ, మేదినీభర్త పాలెంబు నీఁదఁబడిన
దానవులమూఁక తెమ్మెహాసంఘటఘటోగ్ర, ఘాటఁ గ్రిడించి కమ్మఁ గోటఁ జేసె.

సీ. అచ్చట చెలువ లుయ్యాలచేరులు నేలవ్రైచితి రని తోడి వారిఁ బదరఁ
జోటించుకయు లేక కోటరంబులలోని యురవుపాములు పెఱ బొఱియఁజొరఁగ
నఖిలపక్షులకులాయములుఁ బోఁ బిల్లల గఱచి యవ్వలి కోనకడకుఁ బఱవ
ముంచి చీఁకటులుకల్పించు నీడలు పోవఁ బద్మాకరంబుల పాఁచి విఱుగఁ
జెట్టుగులులేని పెనుగారుచిచ్చు వచ్చె, ననుచుఁ జెంచెత లెంపికైయలమటింపఁ
బార్థివేంద్రుని భటులు డాబాలు నడుప, నఱికి రయ్యద్రిపై విపినంబునెల్ల. 10

క. దనుజుల తుపాకిగుండు, ల్లనఁబడు డాబాలు పలకలందాఁకి బిరి
లునఁ దిరుగుఁ దమునియోగిం, చినవారల నొంచ మగుడు చెలువం బమరన్. 11

క. మనుజేంద్రుఁ డంత సేనలఁ, బనుపుచు సురత్రాణి లగ్గఁబట్టించిన న
ద్దనుజపతి వీరధర్మం, బునఁ దెగువకుఁ జొచ్చి యెదుర ముదిరిన కినుకన్ 12

మ. అరరే వేఁడి మెఱుంగు తూపుఁ గొనియయ్యా యెంతయో వింత యా
నరనాథాగ్రణి యేయఁగా నది దిశాంతభ్రాంతరోచిర్భరం
తరమై వాని శిరంబు గైకొని యనంతాకాంతపైఁ దార్చెఁ బం
తురసంతోషహృద్వంతులై ధిగధికాంతుల్వెంత చింత ల్విడన్. 13

ఉ. అంతటఁ జేరవచ్చిన వియచ్చరనాథుల దీనకల్మహీ
కాంతుఁడు గాంచి వారి వృషగౌరవసారవచోవిభూతి న
త్యంతము సంతసం బొదవ నవ్వు నిజాంచితసైన్యము న్బహిః
ప్రాంతమునందు నుంచి పరహాసవిలాసవిభాసమానుఁడై. 14

క. నగరిపురిపునగరుండ, న్నగరేఖయూథసౌధనానావిధరు
గగధగలు చూచువేడుక, చిగిరింపఁగురింపరాని చిడిముడి వొడమన్. 15

క. ఒక్కఁడె పవనోద్భవజవ, ధిక్కరణధురీణమైన తేజిన్వడిగా
నెక్కి ప్రకాశాత్యవశద, దిక్కంబగు పురముసొచ్చి ధృతి నచ్చోటన్. 16

ఉ. గోడలుగోపురమ్ములరిడి గుళ్లు గృహాంగణము ల్గజస్థలు
ల్మేడలు మేలుకట్టులును మిద్దెలు ప్రాకలు మేలుమచ్చులున్
వాడలు వేదులు న్విపణివర్గములు న్వనజాకరంబులుం
జూపఁ బదాఱువన్నె గల శుద్ధసువర్ణము లౌట మెచ్చుమన్. 17

సీ. పరఁగఁ బిరంగీల బలుగుండ్లకై డాఁగఁ బఱిక లమర్చిన పాఁతరలును
వెలుపటి మందుతిత్తులు గూలిన యరాబు కొఱకమర్చిన పచ్చిగోడగుంపు
లెనసి మార్తుగు లగ్గకెక్కఁ దుంపింగఁ దార్చిన కాంచనంపు దందనపుఁ జేతు

లెచటి సురంగంబు లెఱిఁగి యా చాయఁగాఁ గల్పించు ప్రతి సురంగముల గములు
ప్రతిబలము ప్రేయు తిరుగుడు తాళ్లకతనఁ, గుమ్మ లానిన బంగారు గోడలుఁ రలి
పడిన మగరాలు చూర్ణమై పుడమిరాలు, నీలములచాలుఁ జూచి వర్ణించుకొనుచు. 18

క. ఘోరదశాధార నిశా, చారికృశాంగులను జూచి జడియకుఁ డనుచున్
సారతరదాత్మమహిమం, బూర ధరాజాని యభయ మొసఁగుచునంతన్ 19

సీ. కోటవెట్టికి ముద్దుగుమ్మలతో మట్టి తట్ట లందిచ్చు గంధర్వచయముఁ
గనునీళ్లు పులిమికొంచును బానశాలలో మంచు గట్టించు నమర్త్య కులము
మలఁగికొంచును ఫిరంగుల లగ్గములమీఁది కురువడితోఁ జేర్చు నురగగణము
బలిమికాండ్రగు రక్కసులకు సంకెళ్లతో జలకుంభములు మోచు సాధ్యపటలి
విబుధరిపు పాటుఁ జెప్పుకో వెఱచినుత్తి, యపుహజారాన గుసగుసలాడుమన్న
కిన్నరశతంబుఁ గని బుజ్జగించి పనిచి, నను చు వేడుక తోడుగా నగరు పరిసి. 20

సీ. నలఁగిన మైలచీరలను మైఁ బొంగారు నిగ్గులు బంగారు నీరుగాఁగ
ముడివీడు నిడుదక్రొమ్ముడుల డాలు శరీర మునకు నల్లని మేలిముసుఁగుగాఁగఁ
బనలించు కటివభూభాగమ్ముమీఁద నిబ్బరపుఁ జూపులు కల్వపూవ్వుగాఁగ
నాఁకటి కన్యోన్యమలసతమై నాడు మాటలె యమృతంపు తేటగాఁగ
దనుజు చెఱసాల నున్న గంధర్వకాంత, లపరిపాటునఁ దనుఁజూచి బెదరిలేచి
కొంకుసిగ్గులతో మఱుంగులకుఁ బోవ, నిలచి వారలఁ జేర్చి మన్నించిపనిచి 21

క. తోవరాచరాతినిద్దపుఁ, జవికెల తెగల న్నగళ్లచావళ్లను నుం
బవడపుఁ గోణిగెల లోగిలి, నవరనికేరులునుదాఁటి చనఁ జన నెదుటన్. 22

గీ. పచ్చిదేరఁగఁ జిలుక బాబా వజీరు, జగడమునఁ గుమ్ములాడు నచ్చరమిటారి
కత్తెయల వేల్పునెఱినీటు కాంద్రప రూప, ముందు బొమ్మలుగల మేడయొకటిగాంచి.

క. తగురా మగరాసగనిగ, లగురా తోగరాచసాలల స్వన్నువుం
బిగడాలడా లిదెంతటి, సొగసని తేజీని డిగ్గి చోద్యంబలరన్. 24

మ. చను వో నాతని కందుఁ గర్ణపద విశ్రాంతంబు లయ్యెంగడున్
వఁతా యెంతటి చేల వే నెలఁత యైనం జింతనే చింత గుం
దునఁటే యందని మ్రాని పండులకుఁ జేతుల్ చాతురే యైన న
ద్దను జోవంత మెఱుంగు నంతకును గాంతా తాళుమ న్వాక్యముల్. 25

క. అది విని మఱియున్ విని విని, యిదియేమో కాని చూతమిపుడనియుపనీ
ధునేత బూరికోరిక, నవలికి జని జనిత విస్మయ నిమగ్నుండై. 26

సీ. పలచని పావడపై నొంటి కట్టుగాఁ గట్టిన వలిపె చెంగావికపవు
పొన్నపైఁ బోఁదల నిప్పారఁపు గుబ్బల పోఁకపటలి పెట్టెలునఁ జిటిలిరాల
కెంపులు నిట్టూర్పులఁ గెవ్వాడి, బిగులంగ గోరునఁ జిమ్ము కస్తూరునడిన
బంగారు గోడకటంగిపోఁ బలాట బటువుల్లుంతటఁ బిపెఁగినేమె
పనికిదిగ్గున లేచి పూవాస్పమీఁద వ్రాలి కూర్చుండి ముక్కుపై వ్రేలు నిలిపి
యొక్క చెలికత్తె యూరార్పఁ జెక్కుతలఁపు, లన్ను కొనను న్న యొకనాన్ననాడిఁగాంచి.

మ. భళిరా కన్నులు మీలఁ గీసాగను రూపా చాల సేనాసురా
కళలందించ్చు మెఱుంగు ముద్దుమొగ మింకేం జగ్రుఁడాకీనిముం
గళ నారా బలితింపు గుబ్బలివియే కాబోలుఁ బూచెండ్లమిం
డలు మేలే కురు లింద్రనీలముల కన్నన్ మిన్నలౌ నేకదా. 25

క. నెమ్మిగదా నడ తమ్మెల, దొమ్మిగదా జెపఁగుగురులు తొలుకనిమించుం
గమ్మ గదా మెయి వాసి దో, చుమ్మిగదా తేనె మాపు తొయ్యలికిష్టీ. 26

ఉ. దబ్బర కాను మాట వనితామణి కొను మెఱుంగు జాళువా
గుబ్బలి జేని కోటపలి గుబ్బెత చన్గవ పేర్వారాచరా
ప్రబ్బలి పాలితేట యెలరాజ ముఖీమణి వేణికారుచుల్
లిబ్బిపడంతి పట్టి కవలీల జయంబగు దీనిప్రాపునన్. 31

చ. కలకల నవ్వుమోమున మెఱుంగిడు పరాలను చాదఁజేసి క
న్నులు పిడికిట్టెలో మిను మినుక్కను కానను ముద్దుగాను ప
లుక్కలుఁ జెవికమ్మచేఁ బలుకులుక్కను చెక్కులఁ బుట్టజేసి గు
బ్బలుఁ గొను చూపు మేరకు గుభాలను తావులు దీంకే తగున్. 32

ఉ. చక్కదనమ్మునన్ గలికి చన్నులమిట్టకు నేమిపుట్టువో
చక్కెరదీవికన్ దనరె సన్నపుమోవికి నేమి వాసియో
నిక్కవకానికిం జెలువ నిద్దపుమేనికి నేమి సేస్తమో
చుక్కలకోటికి న్మగువపోంపుల గోటికి నేమి కూర్మియో. 33

క. అనియెంచి యించువిలుపీ, రుని యలుఁగులగుంపుమాని చురుక్కనఁ నాటన్.
జనియించిన తమకమున, క్కొనిమూఁచినఁ గెఱఁగి లెచ్చికొల్ ధృతిమించన్. 34

క. ఎంత కష్టంగి నటించిన, నంతకుఁ బగు నేకదా మదాళినవాళీ
కుంతల కాంతనసుమనః, కుంతలనపొంగకంది కుందడి దేవా. 35

చ. కనుగవకెంపు కొప్పుపసఁ గా ముడిగొప్పెకు బొండిమీఁది బం

కావునఁ జెప్పు మెవ్వఁడు నగించని నవ్వు నయంగ నుతించి ప
ల్కును గిరి దేరుమేనుఁ గనుఁగొన్నను జక్కఁదనమ్మ యొక్క చ
క్కని మొగవానికి న్నలచేఁ గావలయుం గలయం దలంపఁగన్. 36

క. బలవంతపు వలవంతలఁ, దెలుపంతయు నేరిసొమ్ముఁ జేసెనో యీ
వలపునఁ దగిలినవానికిఁ, దలఁపున లవలేశమైన దయలేదే మో 37

ఉ. వానిది గాక జన్మమను వారము నీరసణీలలాల య
య్యో నగుబాటుగా నతని యొడ్డుకు నెచ్చెలిఁ బంచి పంచినం
దాని టుదాక వేఁడిమి యొనర్చెనొ నావలపంచు నించు వి
ల్కానికి లొంగి నెమ్మదిఁ దలంచుకొనన్ వలపించె నెవ్వఁడో. 38

క. అన్వల నొకనికి మీఁదుగ, జవ్వనమిటు గట్టికొన్న జలజేక్షణతో
నెవ్వగఁ బలుకులు పలికిన, నెవ్వగ యేకాని చేర నేరవు కోమలీ. 39

గీ. ఏఁ నేమగు దీనిస్థాంతె మెల్ల, దలియనచ్చునే యంచుఁ దొలఁగి యొక్క
లోపమఱుఁగున నిలువ నాలోలనయన, జేరి నెచ్చెలి హారాళిఁ జిక్కుదీర్చి. 40

మ. తలిరుఁ బ్రేమ మన వినిశాంతుని చేతం జిక్కి తిక్కిరి యీ
యలఁ గాసిల్లుట గాన కేమయినొ వారే మైనఁ గానిమ్ము నీ
యెల ప్రాయంబు నిరూఢి కాసపడి వీఁడేమేమి గావింప న
లిఁ దెలుచున్నాఁడో యెఱుంగ మిందులకు యింతీ వంత లేదాయె నే. 41

క. అక్క బుతధ్వజభూపను, డొక్కఁడ వివేకఁ డే యిజ్జెటికేని
చొక్కపుఁ జక్కఁ దనమ్మెన్ని, నిక్కియయి తోడ్పేదే వగ యేలే. 42

చ. తలఁపున నెంత మోహ పరితాపము గల్గిన గాచుకొందురో
యలయక లేక యీ కఠిణి సంగడి వెట్టియురో సమూటుగా
పలుకవు నిన్నువంటి కులభామలుఁ గానవో నారికామ్ర నా
ఘులపయి బాళిలేదో తమిఁబుట్టిన పట్టున మట్టుపెట్టరో. 43

క. తగులెఱుఁగఁ జేసి కూడఁగ, మగవానికిఁ జెల్లుఁగాని మఱియొంటైనన్
మనుపకుఁ జెల్లదు మీఁదట, నగుబాటగుఁ బిన్నపనులనన్ రాదు చెలీ. 44

ఉ. నీమది నింతకోరికె జనించినయప్పుడు యొట్లు కూర్చునో
యామరుఁ డింక నిన్ను వసుధాధిపమౌళికిఁ గూర్చకుండ నే
మీమనమంతగా రిపులమే మఱి వానికిఁ దానఁగేలిగా
దేమరియూడ తప్పినసతీ వినుమొక్కటి సావధానపై. 45

క. మనలందెచ్చిన యాడై, త్యనిబాధలఁగలఁగి మునులతో తెరఁగన
జ్జనపతి యాతనితో నిడ, యనిసేయుచు నున్న వాఁడటంమను వింటిన్. 46

క. పురదనుజ కామినులు కా, తరలై తరళైకవ్యాపయుతం గుందుము నా
తురలై గరళైధిత వా, క్పరతంత్రత మాని యునికి గనుఁగొనుమబలా. 47

క. గావున నృపతిజయించెం, గావలయుంజూడు మెడమ కన్నదరు ననం
గావిని పలికిన దానవు, నీవాయని చూఁచి కామినీ మణి కలఁకన్. 48

గీ. యేటి పలుకమ్మ యతడు నన్నేల యేలు, తిరిగి సంధించి నన్ను బోధించరాకు
మింత యేమిటికింక నాయించు వింటి, వానికెక్కిన ప్రాణమే వామనయన. 49

చ. అనిపలుకం ధరాధిప సురాధిపుఁడీసతి నెమ్మనమ్మనన్
ననునెనయం దలంచుట కనంబడె బోటి ఋతధ్వజేశ్వరుం
డని కొనియాడె గాన నటులైనది నిక్కమయ్యెనేని నే
దనువిపుడీ వధూమణి పదంబుల వైవఁగఁ దామసింతునే. 50

శా. నాభాగ్యంబదిరయ్య యీయతివ యందంబిందు భావించినా
కేభంగింగనయంగఁ గల్గునని యూహింపన్ మహర్షంబుగా
నాభీలాభవ భూరి ఫాలదహనాభానంగ కౌక్షేయక
క్షోభక్షయ్యతఁ జెంది యున్నయది యిచ్చో మెచ్చ వచ్చుంగదా. 51

చ. ననుఁగొని తెచ్చినట్టి మునినాయక నిన్ను నుతింతు నోబలా
మునిఁ గొని యాడనేల పెను మొక్కలిరక్కసి కేలికై కదా
యమకల భావనాపరహయంబుగ వచ్చితి గాన నింక నా
తని యవదానమెంచవలదా జలజాలక నిందుఁ గాంచుటల్. 52

చ. ఇపుడిటు కానుపించుకొని యేను ఋతధ్వజరాజనందు
దట్టపు దమిఁ దెల్పి జాణయగుటన్ జెలి యెవ్వలికేఁగ సిగ్గు దో
రపువగకొంత్తు జారఁగ బరాబరి సేయుచునిందు మారుక
య్యపురుచిఁ జూపి దీనివిరహాంబుధికింగడఁ జేరనిత్తునో. 53

సీ. యీగుబ్బలిఁకమీఁద నాగోటికొనధాటి గదిసిన గజిబిజి గాకయున్నె
యీమోవియిఁకమీఁద నామోము మునిపంటి ఘాతచే నలిబిలి గాకయున్నె
యీదేహమిఁకమీద నాదు కౌఁగిలింత వగచేత వసివాఁడుకున్నె
యీకురులిఁకమీఁద నాకూర్మిపెనఁకువ, పాటుచేపడిఁ జిక్కువడకయున్నె
చిక్కువడుగాక యేమినా చింతదీర, ననుభవింపక పోనేర నకటయిట్టు

లేల తలనిలిఁ బువ్వువంటిదీలతాంగి, గానశోకయింతయోర్వదోకద యిదేల 54

క. భళి యేటి కోర్కు లివితో, య్యాలిచేఁ బేర్కొన్న యట్టి యాతని నమఁగా
దలఁచితి వేజోకఁడెమో, యిలలోన ఋతధ్వజేంద్రు లెంపఱుగలరో 55

గీ. జన శోకసాధనం బున్నదా ఋతధ్వజేశ్వరుండీ పలాశిలోకేంద్రుతోఁడ
నని యొనర్చుచు నున్న వాఁడని వయస్య, పలికెఁ గావున నతఁడె కావలయు నేను. 55

క. అన్నిటికిని మంచిదియే, సన్నలతాంగులను డాయఁ జని తద్వచనా
చ్ఛిన్న మకరంద ధారా, భ్యున్నతికిం గర్ణపుటము లొగ్గుటయనుచున్. 56

ఉ. లోన మఱుంగువాసి జనలోకప్రసాకరబాకశాసి మై
తావులకంటె మున్నరుచి ధారలు బారులు దీర్పఁగా రతి
స్త్రీవిభు రంభ చుట్టమును జెక్కిలి గొట్టు నోయార మొల్కఁగా
నావనజాక్షులున్నయెడ కద్దరిపాటున వచ్చి నిల్చినన్. 57

చ. కనిహృదయంబు ఝల్లుమన ఘల్లుమనంగఁ బదాంగదంబు ది
గ్గన వెస లేచిలేనవ యొయారముతోఁ దెరచాటుఁ జేరెఁగా
మినిచెలికత్తె తత్తరము మెకొన్న గద్దియఁ దెచ్చియుంచ మిం
చిన తమినందు మీఁద నివసించె ధరావరుఁ డావరాత్ముఁడై. 58

ఉ. అంతటలో ఋతధ్వజ నరేంద్రుని మోహనమూర్తి మున్న గ
న్నంతయుఁ గన్నులంబడిన నాతఁడు కాడ యతండె యాగదా
కంతుని దాడికిక్ వెరవగా యని డెంపయునందు నెంతయుం
జింతవహింపుచుండె సరసీరుహ లోచన బోటి యచ్చటన్. 59

చ. ప్రకట గుణాంక యోపురుష సింహమ నీమహనీయమూర్తి మా
మకహృదయాంబుజమునకు మక్కువ నెక్కొనఁ జేసె నింకఁగొం
కక కనిపించమంచు నడుగన్ బనిలేదయినక్ శుభాభిధా
యకమగు నీచరిత్ర ముదయంబులకుం దగు నంపమొందఁగన్. 60

చ. బహుతరదేహధామ ఘనబాహు విహారముఁ జూచినన్ మహా
మహుఁడవు గాక యొక్క నరమాత్రుడవేయనిదా నెఱింగియుక్
సహజపుముగ్ధతాగుణమునన్ వినఁగోరితి గాక నీశుభా
వహాన ధురీణమైన గుణవారము నే విను నంతదాననే. 61

గీ. ఓ మహాభాగ నీకథాభ్యుదయమెల్లఁ, దగినచందాన వినినయందాక లేదు
పారవిరహిత ఘోరార్తి వారిరాశి, మగ్నమామక చేతోతి మహిమకతన 62

క. కతలయ్యా మావితమా, వెతలన్నియుఁ దెలుపనున్న వీనవు వినుమా
జతనమున గుణము లనియెడు, రతనంబుల గని యటంచు రమణివచించున్. 63

వ. అని చెప్పి మఱియు నెచ్చెలి యిట్లనియె. 64

సీ. అనఘ విశ్వావసుండనియెడు గంధర్వరాజు మద్గావురిత్రాత వెలయు
నతని పాణిగృహీతి హారిణియనుపేరుగారి కాంచినముద్దుగుమ్మమించు
నాయమ్మ సుతులెంపఁ డైన గల్గియు కూతు, రొక తెలేమికిఁ జాల నుమ్మలించి
యాత్మ జాత నొసంగుఁడనుచుఁ దేవుంపనియే, కంటఁ బమురాతికల్లమొక్క-
వట్టిదకదా వధూటుల కల్గుఁడనుచు, నగవు పగవులటంచు నెయ్యంబులంచు
సంపకములంచు మఱియెన్ని యైనకలవు, కాంతులవియుండె వీఁపటి కతలువినుము

గీ. అంతనక్కాంత గర్భాలసాంగియగుచు, నాకుఁదెలియదుగా యొక నాటిరేయి
వంపఱును మంచిశుభవేళ యనుచుఁబలికి, రప్పుడీ యుద్ధరించెదు నమ్మఁగనియె. 66

గీ పుట్టినప్పుడె జన్వనంబును సమస్త భామినీకోటిఁ దలపన్ను పాటి వెలువు
గలిగె దీనికి నదియె దుఃఖములకెల్ల, మూలమైనది యంత నాలోచనయుఁ. 67

క. అసమాన వయోమహమున, లసమాన కలాదులం జెలంగఁ జూచిముదా
లసయనుపేరిడె విశ్వా, వసుఁడున్ హారిణియు గారవంబునఁ బెనుపన్.

ఉ. అయ్య పరాను వాఁ ప్రియవయస్య యటంచు వచింపలేను మా
తొయ్యలి వీధిలో నోటుపుతో నవయాడఁగఁ జూచెనేని యా
తియ్యని వింటిజోదు శరధిం గదియించిన పూవుఁదూపులే
యెయ్యెడ వైచికొంచుఁ దమి హెచ్చినఁ బోఁ బొరలాడకుండునే. 68

క. ఏటికి మాటలు నాఁటికి, నేఁటికి మగవాఁడు నలచునే కప వినుమా
బోటి తటాలునఁ జూచిన, నాఁటదివలచు న్మనోంబుజాగ్రమునంటన్. 69

సీ. బలవైరి పనిచినఁ బిలువ వచ్చినవానిఁ, గనుసన్నచే నిల్పి కడవఁ బనివి
మూపుపైఁ గేలుంచి ముచ్చటాడుచు వచ్చు నలకూబరుని మన్ననలు వరించి
నెనరుతోఁ గడునాచి కొనివచ్చు నను గద్ది టరిగెలవారి నందంమునిల్పి
కడువేగ మడుపులు గైకొని యుడిగంపు రాజీవముఖి హాజారమున నిల్పి
కొలువునకునేఁగు రంభ నిచ్చలముగాగ, నగరులోపలఁ జొచ్చి మానాతిఁ జక్క-
దనము వీక్షించి యామెనిద్దంపుఁ జెక్కు-, నొక్కముద్దిడుకొనిపోవునొక్క-వేళ. 70

సీ, శచిచేత జంభశాసనున కొక్కొకవేళ స్వారిసరాగాలు జరుగఁ బాసె
రంభచే నల యక్షరాజపుత్రకునకు లలి హుషారుగ వెషలంగఁ బాసె

బాల్యగతిచే నర్థ పద్మారి మాళికి నిట్టట్టుఁ బీరంబు లెత్తఁ బాసె
కమలచే నీలమేఘశ్యామమూర్తికి గరుడునెక్క వయాళిగనఁగఁ బాసె
నెందుసర్వసుపర్వపర్వేందు ముఖుల, చేతనిర్శ్వసదేవతాశ్రేణికెల్ల
సదన కోటులలోఁ గట్టుగవలఁబాసె, ననఘ మానాతి జాతుకో యనుభయమున. 71

ఉ. ఆ వెతలెన్నఁగానొనఁ గలవయ్య మహాత్మ వచింప భారతం
బీవనజాక్షి మెచ్చఁ జనదెవ్వరికెట్టి మహానుభావుతే
జోవిభవంబు దెల్పినను జక్కను నెవ్వరి రూపమెంచినం
దావినవట్ల పోవునొకొ తప్పుపనుల్ గదియించి యవ్వలన్. 72

గీ. అంత నొక నాడు తలిదండ్రు, లనుప భూమిఁ గలవిశేషంబు లీక్షింపఁదలఁచియేను
లోనుగాగల నెచ్చెలుల్ వేనవేల, నొలువ నగ్గజయాన యయ్యలకు డిగ్గె. 73

క. ఇంపుఁగల పుణ్యభూములు, సంపదఁ జరించి కోకిలాళి మహాళీ
కంపలిత కేళిపాళిన్, సంపదముంగ నొక వనంబున విడిసెన్. 74

చ. విడిసినయంత నొక్కరుఁడు వేఁటకు వచ్చెనొ కాని కొంచెపు
న్నడిగిని నెక్కి చేతను గనంబడు నెట్టిము మీఁది జేగయున్
బడలినమోము గువ్వగుమి పట్టుల బాలెడు తూపు మించఁగా
దొడిఁదొడినూడిగంపుఁ జెగతోఁ జనియెన్ మముఁ జూడఁజేమియున్. 35

గీ. అతనిఁ గనుగొన్న నేకెన్నదైన వలచు, నమ్మహారాజుముద్దుగ వేగాలితయము
నంది చనలేక యంతెంతెనరుగువారి, నడుగవాయ బుతొధ్వజాంపెనుచుఁ జనరి. 76

గీ. అతనిఁ జూచినపుడట యీసు ధాంశొ వదన, యదియ నెపముగ దణిదేపియాతుమూచి
నోటకందియ్య వగకోటి నూటికోట, యెసనేర్చి మనోజాతుఁ డింతిమీఁద. 77

చ. అదిమొదలీవఘూటి విరులంటదు కస్తురి గీరుబొట్టు పె
ట్టదు పువుఁదోట రాయదు పటంబులు వ్రాయదు వీణచెంతఁ జే
రదు నెనరైన చిల్కనుకరంబున దాలిచి ముద్దటించుఁ దా
గద్దియదు కింజకాంచు కరకాయ్మకి కర్మహతాహతాంగియై. 78

చ. చెలులు మొదంగినిల్చి తనసిబ్బెపు గుబ్బలు నారుతీరు ని
గ్గులుగల కేలుఁదమ్మి కనుఁగొంచు నయోయిటువంటి మేనికిన్
వలదె తదీయనారుతెర వక్షమునం బువుపంపెఁ బోలె నీ
యలసత దీవ నిప్పఁగననంచుఁ దలంచి విత్తాకురాలసున్. 79

చ. ఎలమిన రేంద్రపూళి తనయింటికివచ్చిన యట్లు గా మదిం

దలఁపుచు సిగ్గుతో మరుఁగునన్ నిలువంబడి వచ్చినాతఁడా
చెలువుఁడు చూడరేయనినఁ జెల్వలిఁ దెవ్వరిఁగానమేయనం
దలఁకుచుఁజూచి కల్లయె యనంగడు వెల్వలఁ బారు దీనయై. 80

సీ. అధిపప్రతాపాగ్ని నరికట్టుకొన్నట్టి, సొంపునం గనుఁదోయికెంపువనరఁ
బతికీర్తిచంద్రికాపటలిఁ గౌఁగిటఁ జేర్చు మాట్కి మేనున బాండిమంబువెలయ
విభుదానధారాంబువితతికిఁ జోటిచ్చు పోలుపున శ్రమజలంబులు చెలంగ
నాయకధైర్యంబు బాయకుండఁగఁబట్టు కైవడిన్నైశ్చల్యగరిమ మెరయఁ
గడపట నిజేశు మదిలోనఁ గట్టివైచి, కొన్నగతి సంతతధ్యానగుణముపసర
నమరియునతండు గనిపించినట్టులైన, నపరిపడి లేచు ఱేలెల్ల నిదురలేక. 81

సీ. తలచూపవెఱచు నీయళివేణి సమరంపసుమబ్రూపనవకాంచనములుగన్న
పెదవెత్తవెఱచు నీబింబోష్ఠి తరువార సుకుమార తతధీర శుకముగన్న
బోవఁగట్టవెఱచు నీపువుఁబోడి ఝుంకార భారాలిభయపషట్పదముగన్న
నడుగిడ వెరచు నీయబ్జపాదసమీప వికటానుభావహంసికలఁగన్న
వెడవిలుతుచేతనగు నలజడియుఁ దేనె, జడియుగమ్మని దెమ్మెరల్ తోడరుజడియు
నలయునెమ్మెనఁ జలువఁ దాకలపరించుఁ, గలవరించునోకానోక కలవరించు. 82

క. పొన్నలకుం దెలిజాబిలి, మిన్నలకుం దలఁకు చిలుక మేలిమిపలుకుల్
విన్ననగున్ విన్ననగున్, గ్రొన్ననగుంపులకు దిగులుకొని మదిఁ బొగులున్. 83

క. ఈరీతి నారికీరీ, శారీభారీకృతోక్తి చకితాత్మకయై
పారరహితవిరహావశా, పారావారమున మునుఁగఁబడియున్నయెడన్. 84

మ. తనరెన్ మన్మథజైత్రయాన సుముహూర్తక్రమంబేరు పే
యనిశృంగారము భూరుహాళికి రతివ్యాలోల బాలామనో
జ్ఞనవప్రేమలకుబ్బు మంపలి వధూజాలంబు పాలింటి పి
ల్వని పేరంటము వాసనాజనకమై వాసంతమాసంబిలన్. 85

క. బెడగడరెలతావనితలు, నడతెంచు వసంతరాజునకు నడుగులకున్
మడుగులు వఱచినకైవడి, నడరెను తెమ్మెరలఁ బండుటాకులు రాలన్. 86

చ. తనరస మెల్లఁ జూపవలదాయని వేళ యెఱింగి యత్తరిన్
గనఁబడు మన్మథాగ్నిమొలకల్ వలె మోసులుగా జనించి యా
మని పథికాంగనాపురుష మండలి డెందములొండఁ బంచివే
సినగతి రెండుగాగ విరిసెంపలిరాకు వనాంగణంబులన్. 87

క. తమ కుపమేయస్థానము, కొమిరెల మృదుపాద మగుటకు వైవర్ణ్య
క్రమ మొందిన సరణి రసా, లములుం గెంపలియుటాకులం బస రెక్కెన్. 88

గీ. వఱలె వనరాశిలోనఁ బ్రవాళపాళిఁ, గాంచి యీసునఁ బలెఁ బొడకట్టినట్టి
ముత్తియపు గుంపులను దలంపులు జనింప, తారకతమోనివారకకోరకములు. 89

క. మనలతకూనల మాధవుఁ, డనువుగఁ గూడె నని యుస్సురను వనపద్మాం
గనల ముకుళీకృతాస్యము, లనఁగాఁ దరులందు మొగ్గ లరవిరి యయ్యెన్. 90

క. మనసిజుఁడు రోఁజుచుం ది, మ్మను తుమ్మెద నల్ల ప్రజలకై నానా పు
ష్పనికరదళనవ్యాజం, బున నత్తఱిఁ దేనెకణజము ల్దెఱపించెన్. 91

గీ. లతలసొమ్మైన కుసుమజాలంబు లూఁదయు, నకరువులపేరి యెమ్మెచ్చు పెకలిరాలఁ
దొడిమలకట్టులఁ బచ్చితాతుటుము గాని, పించె ననఁ బసరుఁజాయలపిందెలమరె.

గీ. మన్మథబ్రహ్మమునకు సమానదేవు, నొకని గల్పించి కైకొనరోయి యనుచు
నలవసంతుఁడు గట్ట వ్రేలాడు పసుపుఁ, బూఁతజాలెలవలె ఫలంబులు సెలంగె. 93

క. వ్రాలిన విరిజొంపముపై, రాలినపుష్పాదులు ప్రసవరస మనుమ్ర
గ్గీలుకొనఁ బొలుచుచిలుకగు, ఱాలదు నేదారి కొలుచురాసులవంగన్. 94

సీ. దాఁచఁ బెట్టినవా సుధామాధురీధురీణమరందబృందసూనవ్రజములు
కాణాచులా యనర్గళపచేళిమభిదేళిమచూతపోతావళీఫలములు
సంతరించినవా విశాలమార్దవనిర్దయోల్లూనకటుకాగ్ర పల్లవమ్ము
లప్పళించినవా వియద్ధరాపద్ధతిప్రారూఢసంచారిసౌరభములు
దొమ్మిగాఁ దుమ్మెదలుమూఁగి తొక్కులాడు
పొగరుతోఁ గీరములు చేరి జగడమాడు
గొంటుగాఁ గోయిలలు రేఁగి కుమ్ములాడు
మొనసి వలితెమ్మెరలు కెర్లి పెనఁగులాడు. 95

సీ. చిలుక బాపనకోలంబుల బంధుగులకెల్లఁ గలితామ్రఫలకోటి గ్రాసమొసఁగు
సెలదేఁటి రాచకుంభుల చుట్టములకెల్లఁ బలుకుఁదేనియ పళ్లెబట్టలొసఁగుఁ
జలిగాడ్పు కోమటిచాలుసజాతీయములకుఁ దావులసంచిమొదలొసంగుఁ
గోయిల నాలవకోలము దాయాదుల కేలుకోఁ జిగురాకు నేలయొసఁగు
కొమ్మల నెలర్పు సాలజాలమ్ములోనఁ, జిలుకసాంబ్రాణితేజీవజీరుఁ డనుపఁ
దాణెమున్న వసంతుని రాణువెల్లఁ, గన్నుగుట్టెడు కడుపుంజి గనుటకతన. 96

మ. ఎసలెం బస్త్రాణి దిక్కులేజిని జుమాయించఁగఁ బల్లాలు బ

ల్వడి పంచశరసమొత్తుల కేఁజెఱకుమేల్విల్లెక్క డించంగ న
వ్వేడపిల్లకు నికి దూరదేశగమితోవిశ్లిష్టమోహావల
జడిమాకంపితధైర్యదంపతిహరచ్చైత్రాదియాత్రారతిన్. 97

క. ఆతఁడే పమి వెన్గెలమై, శాతోదరి పొగుల మిగుల జడిసి శరీర
ద్యోతకము లైన చిన్నెల, చేత న్విరహ మని తెలిసి చెలువలు తమలోన్. 98

సీ. ఆయెనమ్మ యిదేటి యాగడా లిదియేమియెఱుఁగు నిన్నటినేఁటి మెఱుఁగుబోఁడి
యెఱుఁగునా యనఁగూడదిప్పు డిప్పుడు కొంత గడిదేఱలే పలకారిపగల
గడిదేఱ కింక నెన్నఁడు మంచిమగవానిఁ గోరించు జవ్వనం బూఁదఁజేయు
జవ్వనం బౌనెకా చదువుకొన్నది గాన మనసు నిల్పఁగలేక మరులుకొనియెఁ
జెలువ యీబాము లనుభవించినను గాని, తెలియదే క్రేగులోపలి తీఁట వంటి
వలపుకసికోఁత లివియగవారి కైన, పలదుగా దీని కిపుడేల వచ్చెనమ్మ. 99

చ. తడఁబడు మాట గద్గదిక దార్కొను నిల్చినచోట నిల్వరా
దడుగులఁ దొట్రుపాటు గదియుంబడుఁ గంపము చెందు నిద్ర రా
దెడపని కోర్కె హెచ్చు మదినేమొ వితావిత జాలిజాలి యా
నడిగినఁ జెప్పఁగూడ దకటా మరులెత్తిన యాఁటదానికిన్. 100

క. ఇవి యన్నియుఁ జెలులారా, చివురాకుం బోఁడియందుఁ జెలువొందెడు ని
క్కువ మింతకు విరహము హా, వన మేకాన్గనము మాఁదఁ దగ వెయ్యదియో! 101

మ. అతివా యింతకుమున్న నన్బిలిచె డాయంబోయితిం బోయిన
న్బితివా యంచనె నేడ కంటె నదె రాజీవాక్షి యే తెప్ప వేఁ
డితిఁగా నిన్నె నేటికే చెలువ యంటి న్నా వెత ల్చికు స
మ్మతమా యన్న వితాకురాలయితి నమ్మా కొమ్మ యమ్మాకటా. 102

క. అని పట్టుసేయు బోఁటులఁ, గనుసన్నలఁ గడపఁ బోవఁగాఁ బనిచి తనుం
జనవిచ్చి మనుపుఁ గావున, నెనసినతెమి పనితెఁ జేరి యే నెయ్యమునన్. 103

గీ. వచ్చి తడవాయెఁ గద మహీపాలయమహామఁ
జూచిన ట్లాయెఁ గద యింక శోభనాంగి
పోవవలదె మనపురంబునకు మగిడి
తల్లిదండ్రులు కనుఁ దల్లడిల్లకుండ. 104

క. తెలిసె నిఁకఁ గొన్ని నాళ్ళ, యిటఁగల చెలువములు చూచి నిచటనె నిలువం
దలఁచినకైవడి నున్నది, చెలువా యది తెప్ప యట్ల చేయుట మేమా? 105

క. అన నన్నుఁ జూచి తలవాంచిన దగ్గఱఁ జేరి యేమొ చింతాసంతా
పనిరూఢిఁ జెందినదము, గనఁబడియెడు నిట్టు లేనొ కాదో యెఱుంగన్. 106

చ. సరసిజగంధి నీమది విచారము దోఁపఁగ వేఱొకందు లే
దరయఁగఁ గారణంబు నవయౌవనరూపకలావిలాసభా
స్వరుఁడగునట్టి యొక్కమగవానిపయిం గనువైచి తేమొ దు
ష్కరతరచింతచే నదియె కావలయుం దలపోసి చూచినన్. 107

మ. బలభిన్నీలకచామణీ యిదియుఁ దప్పా కాంతులంగోరి కాం
తలు చింతింపరొ కంతుకుంతముల వంతల్నింపరో లేక నీ
తలనే పుట్టెనె యైన నేరమొకఁ డేతత్కార్య మాద్యంతమున్
దెలియం బల్కకయుంట నీవలన నింతీ యంతనే వింతకే. 108

క. నావంటి బోఁటి గలుగం, గావగవఁగ నేల యెంతకార్యం బైన
న్నీవే కావలె నన్నం, దైవకటాక్షమునఁ గరగతము సేయ నటే. 109

చ. అనవిని యాలతాంగి నగవామతిలన్ననుఁ జూచి భావవే
దినివి గదమ్మ నీకు నిఁకఁ దెల్పకయుండఁగ నేర్తునమ్మ నీ
యనువు మదీయఘోరవిపదబ్ధిఁ నోడ గదమ్మ వాఁడిమై
నొనరినకంతుతూపులకు నోడఁగదమ్మ యిఁకన్ వధూమణీ. 110

గీ. నాతి యెఱుఁగుదువా యల్లనాఁడు డేగఁ, జేత వహియించి చిన్న తేజీదువాలిఁ
గాఁగఁ దోలుచు నీత్రోవగానె చనియె, నామనసు వానిమీఁదనె నాటెనమ్మ. 111

చ. కలకల నవ్వుమోము పురిగల్గిననెమ్మియి నూగునూగు మీ
సలు నవరంజిడా లెగుబుజంబులు చక్కనిముక్కు తేటక
న్నులు నిడుపోగకన్బొమలు నొక్కిన గ్రక్కునఁ బాలుగాఱు చె
క్కులు గసుమంతకాను తలుకుందొడ లాన్ప్రపమాళికే తగున్. 112

క. కనమో వినమో ఘనమో, ఘనమోహనమోదకారికచ మగవానిం
దినముం భువనంబులనా, మనము స్మరియించువాని మతిగంటి మటే. 113

గీ. వనజలోచన నేనుగావలసినట్టి, దానవై తేని నెటులైన మానవేంద్రుఁ
గూర్చి నాప్రాణ మిపుడె తెత్తుకొమ్మ లేని, పట్టుమైనను నామీఁదిబాళివిడుము 114

క. అని పలికి సొమ్మసిల్లినఁ, గని దీని మనంబు తెలిసెఁ గద యిఁకమీఁదన్
మనసిజుఁ డదయుఁడు శరమే, సిన నేమగునో పరాకు సేయుదమనుచున్. 115

గీ. ఎంతలే దింతి యిఁకలెమ్మ వంతయేల, యిందులకు నట్ల యొడఁగూర్చికొంద మబల

యప్పుడు నీచిత్తమే వచ్చు నిపుడు వట్టి, మాటలాడినఁ గలవమ్మ మానుషమ్ము. 116

క. కొమ్మలకుఁ బురుషులకుం, గమ్మని విలుకాఁడె వేల్పు గావున నతని
న్నెమ్మదిరాఁ బూజింతము, రమ్మా యలకేలివనికి రాజీవముఖీ. 117

క. అని పలికి యేను నెచ్చెలు, లును మచ్చిక హెచ్చనీవిలోలేక్షణఁ దో
డ్కొని వచ్చి కుసుమవిస్ఫుర, వనిఁజొచ్చి రసార్ద్రవచనవైఖరి బెరయన్. 118

చ. అలవడఁ జంచలాలియుతమై సుమనోహరచాపహార్యన
ర్గలగతిమించి పాదపవికస్వరవైభవహారియైన యీ
యలఘువనోల్లసద్ఘనమహత్వము నేమని చెప్పవచ్చునో
లలితలతాంగి కామితఫలంబు లొసంగుచుఁ బ్రోమనంపలిన్. 119

మ. పొలఁతీ యాపొన గున్నపొన్నవిరికిం బూఁదేనె బల్కొల్వగా
యలరన్ సారెకు నెక్కుచుం దిగుచు చాలై దుమ్మెద ల్మించె ని
చ్చలపుం జాయలతావిజాజివిరి నేజాజోడు గైకొన్నక్రొం
దలుకుం బచ్చలమేడఁ దార్చు జలయంత్రంబోయనంగంటివే. 120

మ. సరసాళు ల్నిజగంధమానుచుఁ జరించంగుంభినీజాతము
ల్వరుసం జుట్టుఁ జెలంగుచుండఁగ మహావాలంబుకుంజాస్తిచేఁ
గర మొప్పార సుధాప్రభావమధువుల్గ్రాల న్విదాహాలివి
స్ఫురితంబై విలసిల్లె నోయబల యీపున్నాగముం జూచితే. 121

చ. అరవిరివెండిచెంబుల నయంబునఁ దేనియపానకంబు లేఁ
బరువగు గుజ్జుమావి చలిపందిరుల న్లతకూన లియ్యఁగా
నరుదుగఁ గ్రోలియు న్సరసిజాస్త్రిగుణస్థితిఁ గందుదేఁటి ని
బ్బరమగుబాళిమై నధరపల్లవమంటుటఁ గంటివే చెలీ. 122

చ. హితగతినిందు బింబరుచు లింపుఘటింప మనోజకాండసం
గతిఁదగు కైరవారముల గర్వము మించె వధూటి కంటివే
హితగతి నిందుబింబరుచు లింపుఘటింప మనోజకాండసం
గతిఁదగు కైరవారముల గర్వము మించుట చోద్యమే చెలీ. 123

చ. తనతను వెల్లడాఁచికొని దక్షిణమారుతచోరకుండు నే
ర్పునఁ జనుదెంచి తావిఁగొనిపో వనదేవత హెచ్చరిల్లి కో
యని పెనుఁబోటుఁగూఁత లిడుచట్టిగతి న్వినవయ్యె వింటివే
యనుపమగాత్రి కోకిలకులాకులకేళి కుహూకుహూధ్వనుల్. 124

గీ. మేలితేనియ నిండిన మెట్టతమ్మిఁ, జేరి కొలనాడి పుష్పాడి పేరి రక్ష
పొసఁగ నవ్వలిక్రొవ్విరిపుకుటియిల్లు, వింతగాఁ జెందెఁ దేఁటి బాలెంత కంటె. 125

క. అనియాలివితతకేళీ, వనపాళిగరిమమెఱి నర్తించుమఁ గ్రొ
న్ననగుంపుఁ జిదుము వేడుక, జనియింపఁ గడంగి సరససల్లాపములన్. 126

రగడ.

అతివరో చూచితే యలరెడి మావులు—జతగూడిన వివె చల్లనితావులు
ఏలకిపొపలివె యిటురారాదటె—యేలపోయె దన నింతెనె వావటె
గాలుచాలు నీసంపెగ మొల్లము—బాలకంటివే పొదరిమొల్లము
నెలఁత రాఁగదే నిమ్మల నీడకు—నలుక నేలనే యంతటిక్రొవడకు
ఎగిరి పడకులే యీకంకేలికిఁ—జిగురుచాలదే చెలి నీకేలికి
నాసలేటికే యంపని పొగడకు—వేసటలే కీవికులనె పొగడకు
పడఁతి రాకు నాపాలిటి పొన్నకు—ముడివిడెరోసము మొన్నటిచిన్నకు
వాసంతికకై వచ్చెదు చిన్నదు—నోఁపమెఱుంగని తొయ్యలి నవ్వకు.
యీవిరవాదుల కేటికి ముచ్చట—తావులవిరికే తఱుచుకు మిచ్చట
నెఱసిన వివికంటివె వాసంతులు—యెఱుక లేదె నీకేటికి రంతులు
పొపలివచ్చటిపుష్పాడితిన్నెలు—అదిగొ కొనిరే యప్పుడె కన్నెలు
తెఱవ దాఁటితే తేనియకాల్వలు—వెఱచిరి నేఁడీవిద్యకుఁ జెల్వలు
సరసను మొలచెను జాలుగ మొల్లలు—దొరసెడు నచ్చటఁ దుమ్మెదపిల్లలు
బొండుమల్లెలివె పొలఁతిరో మెచ్చితె—పండలు కడువింతలుగా గ్రుచ్చితె
పలుకకు కోయిలపదువులు మూగెడు—బొలఁతి వెఱచితే పూఁబొద లోఁగెదు
వెలఁది చూడు కురువిందలయందము—కెలఁకులఁ గడుఁ దొలఁగించె మరందము
సురపొన్నల కీసున వెన్నాడకు—తరుణి వెఱతు నిత్తఱి నన్నాడకు
కోవిదారములకును వాదేటికి —నేనఁ గయ్యముల కేగెడు మాటికి
వనితలు బడలిన వగక నిపించెను—గొనకొని తుమ్మెదకోపము ముంచెను. 127

వ. అని పుష్పాపచయంబు గావించి చాలించినంత. 128

క. మధురిమధురీణసవిధవి, వినమాధవికాప్రసూనవిస్ఫురమారం
దధునీమిథోవిహృతిమ, న్మధుపపథాళింపమందమారుత మొందెన్. 129

ఉ. మానవతుల్గనుంగొని రమందమరందనవారవిందబృం
దానుసరన్మిళిందనికరాంధుకబంధురగంధసాంద్రమం

దానిలమత్తసింధురవిహారవిలోలతరంగజాలడో
లానిశఖేలనాకలితహంసము నొక్కసరోవతంసమున్. 130

వ. ఇత్తెఱంగునం గనుంగొని జలమానవకుమారు లెమ్మెలకై చిమ్ము క్రొమ్మెఱుంగుజము
దాకుల టెక్కునం దళుక్కున నెగురునిడువాలువాలుగుపిల్లలకై నికటతటతరు
పటలశాఖాశిఖానికరంబులనుండి దుముకు లకుముకులగుఱుతులు బెదుఱుగు మఱు
త్తుఱుం దోఱఁగు సరాగంబు లగుపరాగంబు లందగిలి యరవిందమందిరకుం దార్చినగం
దవొడియబెట్టెలచందంబున నీషదుచ్చలితతరఫాంగంబు లగుతరంగంబులసందున న
దభ్రవిభ్రమంబునం దిరుగుజలభ్రమంబులం దగిలి నిగనిగనికెంపురాలు నింపిన గో
ముగను వామనగుంటలం దలపించుటకు శిరఃకంపనంబు సేయుచు జలబిందుసందో
హకంపలితచిత్రశతపత్రపత్రసమావేల్లితం బగుహల్లకంబు వారిదేవత కత్తుమరకత
పాత్ర మూక్తికారాత్రికంబుల డంబువిడంబింప నందులకు సోబఁలువాఁడు ముత్తె
ముపుల చెలువున ప్రేమోయుతేఁటెనీటుకత్తియల తేటపాటలకుం జొక్కనో
యన నాయకులతోడి పొలయలుకలం దొలంగి చని వనజకుడుంగంబులం గపటని
ద్రాముద్రితలై చలితజలాంబులికలు సోఁకిన నులికిపడి యమనయింపం బతు లేతెం
చి రని బయలుజంకించు నీటుకత్తియల తేటపాటలకుం జొక్కనోయన నాయకు
లతోడి పొలయలుకలం దొలంగిచని వనజకుడుంగంబులం గపటనిద్రాముద్రితలై చ
లితజలాంబులికలుసోఁకిన నులికిపడియనునయింపం బతు లేతెంచిరని బయలు జంకిం
చు జక్కవమించుబోఁడుల యలత్యబహుతరాక్షేపంబుల పెల్లునకుం గొల్లున నవ్వ
చుఁ బువ్వుఁటిసాది మవ్వంపువనిగేసు మారుతమానవుచకుం దీరసంచారిశిఖావళికుమా
రికాకేకారావంబు లను గద్దింపులం జళుకు వొడమించి నడిద్దునెడం బర్విన రజం
బువిధంబున దుమారంబుగా నుప్పరం బెగయు పుప్పొడి పేరింట నుల్లసిల్లు నుల్లడ
నీడలవీడుజోడాడు వేడుకలఁ గమలినీకమలబంధుపాణిగ్రహణంబునకుఁ గులదేవతల
నెదురుకొనుచదురున లజ్జించుచు పుటసమంచితసకోరక బిసాగ్రపాలిక లగుచు వచ్చు
మరాలికాబాలికలకలకలంబుల సంగ్రమ్మికొని తమ్మిమేడ లెక్కి పెక్కువగల తేఁటుచి
కొక్కుమ్ముల సందునం దొంగిచూచు మగుపావరోధ వధూమణుల మిథస్సమ్మర్ద కల
కోలాహలబాహుళ్యంబులకుం దగవు లూహించుచు నాళీకముకుళంబులను కలశకు
లంబులం బ్రతిష్ఠించి నిస్త్రాసంపదం గలహంసదంపతులు ప్రథమసమాగమంబునం బు
ణ్యాహం బాచరించి యెదురు నూడం బొడసూపిన యజ్ఞాతప్రభాతం బగు నిశాస
మయంబు విధంబున దనరు పరిసరతరుచ్ఛాయామాయాంధకారంబునకుం దిగులువ

డి యప్పటప్పటికి వికసితాంబుజంబులు గనుంగొని యవియు ముకుళింపమిం బొం
గు రథాంగకామినుల వినోదంబులకు శేషమోదంబు లనుభవించుచుం జెంగటం జె
లంగు చెంగలువపూలపై నంకించిపాడుటెక్కుల తేంటిజక్కులవారియాలాపంబుల
లనం బరిఫుల్లసరోజం బనుకామిని చేయునం బరంగు విగళితప్రసవపరాగపరంపర య
నుపరికిప్రమ్ముగ్గుల దగ్గఱ నంపం బగుమందమరుదాందోళితేందీవరముపైనుండి శివ
మాడు సారసవరారోహలకు సమీపంబున శైవాలకలాపంబు లనుధూపంబులర్పిం
చుచు మూఁగికొని యాగామికార్యంబు లనుగుణమ్ములక్కులచందంబునం బొసంగు
నానావిధజలవిహంగమాంగనావ్యూహంబున కుతూహలంబుఁ బొందుచుఁ గమలాక
రాభిధానంబుగా నంగంకణవిరాజమానంబై పుష్కరిస్వరూపంబు గావున రాజహం
సకలాపంబై శోభితరంగవిశాలంబు గావున శైలరాజప్రముఖానుకూలంబై సారం
గవిలసితంబు గావునఁ బద్మకరేణుసూచితంబై యొసంగుటకు నంతరంగంబున నా
నంద మందమం జేరి. 131

సీ. వారు మీరను నొక్కవయసువారలు గాన నుచిత వారికి మీరు నుద్ది యనుచు
నోఁచవానిపై నోడిసిన నేలికసానిపాదములపై నాన యనుచు
నాజతోడ నేకాంతమాడితివి మాగుంపులో నీవుండఁ గూడ దనుచు
నంటెమి గాక మర్యాదతో నిచ్చనే యప్పటికైనయట్లగు నటంచు
బాలయాలనాఁడు నామీఁద నోలపెట్టి, తిప్పలిఁక వీఁడఁ జరియింపుమీ యటంచు
నంకు కేమాయెఁ గాని లేవమ్మ యనుచుఁ, బలికికొంచును దెగలుగాఁ బంచికొనుచు.

మ. మెలఁతల్ తుమ్మెదకంటుకమ్మవిరిరుమ్మీ పామపామామ మా
టలతెబ్బిచ్చి కల్కికీలుజడఁ గొప్పం బూను జేజేలయొ
జ్జలయిల్లాలనిప్రాసినట్టి యలుక ల్పాలించి యచ్చంపు ని
చ్చలుపుంజందురుకావి పావడలు మించన్ ఖేలనాలోలలై 133

గీ. డాసి దరి నిల్వ వారినీడలు పొసంగె, నీటిలోఁ దమ్మిమేడల నీటు రోసి
తన్ముఖాంభోజముల నిల్వఁ దలఁచి వచ్చు, పద్మ తాల్చిన విశ్వరూపము లనంగ. 134

చ. సుదతులు బంతిగాఁ గొలనుఁ జొచ్చినఁ గ్రమ్మక్రమంబునం
బదములు ముంచి పెంకొనలఁ బైకొని పొక్కుట నాఁగి చక్రసం
పదలు సహింపలేని కుచభారము లోఁగొని కంఠదఘ్నమై
తుది నటు మించదయ్యె నలతోయము కంబులు నాఁగమించుటన్. 135

మ. కొల నయ్యింతులు సొచ్చినంతఁ దగ సోఁకుల్ హెచ్చిన స్వేఁగుఁ వ

మ్ములపైఁ దేఁటులు వేఱుతామరలపై మూఁగం దదీయాళికే
ఖులు వాటింగదుమంగఁ దద్ధ్వనికి రేఁగం జక్కవ ల్దాఁటు నె
క్కులలేఁ దమ్మెరపుష్పాదుల్ చవలనాఁగం జిత్రమయ్యె న్వడిన్. 136

చ. చెలువ యొకర్తు క్రొంపఱుకుఁ జెందొవ బిట్టెగరంగనైవ న
య్యలరు తవంజలిం బడుట యద్భుత మయ్యె మదీయపద్మరే
ఖలఁ జెలరేఁగి గాసియుసఁగాఁ దగునే యని యేగుదెంచి చే
తులపయి వ్రాలి వేఁడికొను తోయజబాంధవబింబమో యనన్. 137

గీ. సారసుచశైలమథితకాసారజలధి, నప్పుడప్పుడు వొడమ నబ్జాతకరణి
నొకశుకాలాపమించి వెల్లకిల నీఁద, నమరె ముద్దులుగాఱు చిన్నారిమోము. 138

చ. ఎలమి నొకర్తు వెల్లకిల నీఁదఁగఁ జుట్టును గప్పు మొగ్గల
గ్గలముగ మించెఁ జన్నుఁగవకాంతులు గన్గొనవచ్చు నంబురా
జ్జలరుహగంధి పంపఁ బరిచారిక లచ్చట ముద్దుగాఁగ సొం
దులుగని నైచు గూటములతోడి కడానిగుడారము ల్బలెన్. 139

గీ. మొగము మాత్రంబు కానరా ముద్దుగుమ్మ
యొకతె నిలు వీఁత యీఁదఁ జెన్నొందెఁ గురులు
నీరజాకరమునెడు మున్నీటిలోఁ గృ
పీటములు గ్రోలు మేఘంబు పిల్లయనఁగ. 140

క. బోరగిల నీఁదు నొక్కమి, టారి వికంకటకటీతటంబొప్పారెన్
సారతరాపరపారా, వారొన్నత మైనభూమివలయం బనఁగన్. 141

గీ. బాలికలు మేలి జీరుసురాలనుండి, నీటికై జారు సౌరు నక్షింపఁదగియె
నలమదాలసపై నదరంట నేయు, నలువిలుకాని నునుదోనియమ్ములనఁగ. 142

సీ. చనుఁగవమీఁది చందనము చెందినచోటు విలివమ్మిపుష్పాదు ల్గలసికొనఁగ
మెడల కుంకుమదర్పమించి మునినచోటు చెంగల్వవిరిగుంపు చేరికొనఁగ
సారపూనుదుటి కస్తూరి మీటినచోటు తేఁటిరేజవరాంద్రు మాటికొనఁగఁ
నెమ్మినిఁ బసుపువన్నియలు పన్నినచోటు నవకంపుటకరులు నాఁచికొనఁగఁ
జెలువ లీరీతి నీరాడి కొలను వెడలి, తమముఖాంభోజముల నిండు తావి గ్రోలఁ
దేనియలు గ్రాయు కక్కుటిజ తేఁటులనఁగ, జలజకణములఁ గీలుగంటలు నొలంగ.

ఉ. తటమహిఁ జేరి యంతట మదాలసకుం గయిసేసి తాము ను
త్కటమణి భూషణావళులు దాలిచి యేటిపరాకులప్పు యి

కుటిలకచా శిఖామణికిఁ గోరుకు లిచ్చు రమాకుమారు నె
క్కుటిభజియింపకున్న నిది కార్యముగా దని యేగి యవ్వలన్. 144

చ. చెలువగు పూఁబొద న్వలపు చల్లెడు కస్తురి తిన్నె యందుఁ గెం
దలిరుపఱంగిపీఁట పయిఁ దామరతేకునఁ జెంతనున్న నె
చ్చెలి మొగ మోరసేయ రతి చెక్కులు నొక్కుచు మోవి యానుచున్
గలరవ మిచ్చు పచ్చవిలుకాని లిఖించి సఖీశిఖామణుల్. 145

చ. అలిగిన మ్రొక్కి చక్కజవరా లదలించుచుఁ గాలఁ దన్నినం
బులకలు దాల్చు చందురుని పొంకము వ్రాసి వసంతు మత్తకో
కిలములఁ దేఁటులం జిలుక గేస్తులఁ దెమ్మెరయాకతాయలన్
నిలిపి యమర్చి తెచ్చిన వనీకుసుమంబులు కుప్పవోయుచున్. 146

క. పూజించి చిలుక ముక్కు, తేజీవారఁ గూర్చి వికచదీవ్యద్గంగా
రాజీవ నవమధువ్రత, రాజీనరనై ఖరీపరంపరదొరయన్. 147

మ. హిమరుగ్బాంధవ మంత్రహీనము క్రియాహీనంబు సద్భక్తిహీ
నము మత్కల్పితమైన యీనిఖిలనానాసూనపూజావిధా
నము సంపూర్ణముగాఁ దలంచి దయనానందింపు నీవంటి దై
వము చిత్తంబున మెచ్చినం గలుగ లేవా మన్మనోభీష్టముల్. 148

గీ. అరయ హరునంతవాఁడు త్వద్గురుశరాగ్ర, దళితపురదర్పుఁడై మహావరముతోడ
నబ్జశరపాలిఁ గని మాళి నావహించు, ననిన నీశౌర్యసార మేమనఁగవచ్చు. 149

క. దైవం బనిన న్నీవే, దైవము గాకింక నొకఁడు ధవళాక్షుల నా
శీవిషవిశిఖ శిఖార్తులఁ, గావింప న్వారలఁ గూర్పఁగా నెవ్వఁడిఁకన్. 150

సీ. వేఁడి యోఁగదవయ్య విహితశైత్యాంధమంథరగంధవాహస్తనంధయంబు
వాఁడి యోఁగదవయ్య వనజాళిసహజాతి మార్దవనవకౌసుమవ్రజంబు
చేఁదుచూపుఁ గదయ్య జితసుధామాధురీసారకీరారావగౌరవంబు
వింతసేయుఁ గదయ్య సంతతాత్యంతపోషితహంసకాంతానిషేవణంబు
కామినీకాముకులకు యోగప్రసక్తి, దక్షుమగునీకటాక్షము దప్పెనేని
గాన నిను గొల్చువారిదే కౌశలంబు, భవజయోన్నిద్రతారీణ పంచబాణ. 151

సీ. వీటిఁబుచ్చవె దాసవిభుకన్యఁగను బరాశరమౌనివరుసదాచారగరిమ
బైటవైవవె బృహస్పతిభార్యఁ గనుఁగొన్న తారకాకామినీధవునిగుట్టు
నగడుసేయవె యహల్యాకాంతఁ జూచిన యమరలోకాధినాయకుని నడత

కొద వొనర్పవె కూర్మికూఁతు నీక్షించి యుబ్బినపద్మసంభవు పెద్దతనము
భావభవ యమ్మచెల్లగా నీవుచేత, సేజఁ బట్టిన నెవ్వారు నిలుచువారు
మారమణి నింతయేఁచిన యాఋతధ్వ, జేంద్రుఁ జెనకంగఁ జాల వదేమొకాని. 152

క. మారామపట్ల నీసుప, మారాజచ్ఛరము దాఁపుమా రాజ యిదే
మారాటమునకు నోర్వదు, మారాజముఖీమణీకుమారా మారా. 153

క. అని మగువ యపుడు మగుడం, బనివడి పొగడ స్మరాంధపాంథజిగీషా
తనుతత్తరంగ హేషా, ఘనతరఘోషాప్తి యొదవఁగాఁ గలఁగుటయున్. 154

శా. చీనాచక్కెర ఘాణపుంబులుఁగుఁ దేజీజోదుకేదంగి బ
ల్సానాకత్తికిఁ దత్తరిల్లి నవలా సాయంసమారంభ వే
లానాళీకిని లీల సొమ్మసిల బాలాపాలికల్ చంద్రకాం
తానర్ఘాంతిక వేదిఁ జేర్చి బహుచింతాకంపిత స్వాంతులై. 155

సీ. మదనుగుణవ్యక్తిఁ బొపలెదు తేఁటులే మంచకింకను ఝుంకరింపఁ దొడఁగె
మానసప్రేమ యేమఱని రాయంచలే మించికొంకక హుంకరింపఁ దొడఁగె
సహకారవృత్తిచే జరగు రాచిల్కలే కొంచకక్కడ వెక్కిరింపఁ దొడఁగె
ఘనమైత్రిచే నెమ్మిగను నెమ్మిగుంపులే ధృతియింకఁగా హుంకరింపఁ దొడఁగె
నేమి చేయుదుమే బోఁటి యింక నేటి, మాటలే పోటుమరునకు మగువమీఁద
నింతపగయేల బాలవాఁడేమి చేయు, మనలపాపంబు పొలియింప నను మఱియు.

ఉ. కొమ్మ చిగుళ్లు డమ్మ లతకూన విరుల్గొనిరమ్మ పద్మినీ
తమ్ములు గొంచురమ్మ వనితామణికి న్నవశీతలోపచా
రమ్మొనరించకున్న వలరాయని రాయిడి నేమి పుట్టునో
యమ్మకచెల్ల యింకఁ బడయం బనిలే దని సంభ్రమంబునన్. 157

సీ. అడుగునఁ బడవైచి రని దళం బెత్తునో నెత్తమ్మి పదముల నిలుపనేల
యంకంబునకుఁ దార్చి రని పొరవిచ్చునో యనఁటు లూరులచెంత నునుపనేల
యధరభూమిని నిల్పిరని మొనచూపునో చిగురాకు కెమ్మోవిఁ జేర్పనేల
యంబకమ్ములు నంచి రని రొజ్జవాఱునో హల్లకంబత్తుల నలమనేల
యిచట సమవస్తుసంయోగమేల యమ్మ, యిదియుఁ బగవూనె నేని నీయిగురుఁబోఁడి
తాళలేదమ్మ మీనేర్పు చాలునమ్మ, తరుణియివి యొల్ల మదనసాధనములమ్మ. 156

క. అనుమఁ బెనఁగొన్నతత్తర, మునఁ దగు శిశిరోపచారములు చేయుటయున్.
మనసిజశిఖి బగ్గురుమను, నెనరునఁ దత్సఖుఁడగుడు నెగ్గుపడఁగన్. 158

సీ. తనులతమీఁద జివ్వ్వననిఁకి మిహికాంబుకాండ మెంతయు నిరాకార మయ్యె
నళిచేరిపైఁ జూటచుట్ల గ్రుక్కియంపందఁ గొందమ్మి పుష్కరాకృతి వహించెఁ
గలికి కన్నులమీఁదఁ గములిన పరువంపు వనగుత్తు లరయ సూనంబు లయ్యె
మినుకుఁ జందోయిపైఁ దునిసి దూర్తికరాశి తిలకింప ముత్తెంపు తెరలువూనె
బళిర యివియెల్లఁ దమపాటు దలఁప కిప్పు, డంగజాగ్నికి సాహాయ్య మాచరించి
కొమ్మపై వేఁడి చూపె నాకమ్మవింటి, యెమ్మెకానికి విజయకాలము సుమ్ము. 158
గీ. అదియుఁ గాకిందుఁ జనుదెంచునపుడు తమ్మి, విరులదగుకమ్మదెమ్మెరల్ వీచెనమ్మ
నైకొనక వచ్చినంతయుఁ గంటిమమ్మ, యబలనిందుండనీయరా దమ్మయనుచు. 160
క. ఇందీవరలోచన లిం, దిందిరకచ సేదదేర్చి తెచ్చిరి సుషమా
కందలితైందవరుచిగరి, మందిరమగుధవళవసనమందిరమునకున్. 161
గీ. ఇట్లు చెలువలుదోడ్కొని యేగుదేర, నంబుజాననతనగుడారంబుఁ జేరె
ననిన జైమినిముని యావిహంగములన, నంతర కథావిధం బెట్టిదని యడిగిన. 162
శా. లక్ష్మీశోపమ వీరవేంకటనృపాలశ్రీమహారాయ ద
త్తక్ష్మామండల మండనాయిత యశోదామాభిరామాఁకుశ్రీ
రక్ష్మానతజన కార్తికేయముదినీప్రాణేశ చారుప్రకా
శక్ష్మాలత్ప్రతిపక్షభూమిపతియోషాలోచనాంభోరుహా. 163
క. ఘాటీఘోటీఖురఖుర, కోటీపాటితవిరోధిమతలపతిశిరః
కోటీరహారశకలవ, ధూటీనవమదన విభవధూర్వహసదనా. 164

పంచచామరము.

వదావదాహిభోగిరత్న వర్ణనర్ణితక్షమాం, గదాగదాసిమద్విరోధిఖండనాత్తలోకస
మ్మదా మదావళారివిక్రమస్ఫురద్వృశఃకలా, పదాపదానవద్గులోకపారిజాతవైభవా.

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయా
భరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మా
నసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజి
తచైత్రకాశ్యపగోత్రపవిత్ర జాతివార్తాకవిజనామోదసంధాయక చిననారాయణనా
యకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరాజద్వేంకటగిరి, శౌరిపదాంభోజభజనజనితోజ్జ్వలతో
దారవిభవేంద్ర సవరము, నారాయణభూపచంద్రనయగుణసాంద్రా. 1

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
నమ్మదాలస పటకుటీరంబుదారి, కమ్మతావుల తెమ్మెరల్గమ్మదారి. 2

క. వనిసొచ్చుట మరునకున, ర్పన లిచ్చుట సొమ్మసిల్లి సఖియలవలనం
గనువిచ్చుట వారచటికిఁ, జనుదెంచుట యెఱుఁగలేక తన్మయదశచేన్. 3

సీ. మనవులు విన్నవించిన వినునోయంచుఁ జేరుకన్నియమిన్న చిన్నఁబోవ
ననబంతి కానుకిచ్చినఁ జూచునోయంచు వచ్చునెచ్చెలి తలవంచికొనఁగఁ
నెనరుతో హెచ్చరించినఁ బల్కునోయంచుఁ గదియు పైపలి సిగ్గుగాంచి యొదుగ
గసిపించి జాతిచెప్పిన నవ్వునోయంచు నరుదెంచుహారిణాక్షి యవలి కరుగ
వినక చూడక పలుకక వేదనాప్తి, నవ్వకాపద్మనయన కాంతవశరాగ్ని
తప్తకిసలయముక్తనూతనపునఃప్ర, వాళికృతశయ్యఁ బొరలాడువేళయందు. 4

ఉ. ఈవనజాయతాక్షిఁ దరుణేక్షుధనుష్కతురుష్కమాళి యా
హావెతవెట్టెనంచు హృదయార్ద్రదయాభ్యుదయాప్తి చేత రా
జీవశరప్రహారగతిఁ జెందుట తెల్పఁగ సేగ నాఁగ గం
గావిభుఁ జేరెఁ గింశుకనఖద్యుతిఁ జొత్తిలి మిత్రుఁ డయ్యెడన్. 5

శా. ఛాయాప్రాగవకర్షణంబు సరసీజాతాంతభోగంబు కా
లాయానీకపతింగపాకపితృజాలప్రాప్తి పాంథప్రజా
స్థేయస్థానగతిప్రబోధకము దూతీప్రార్థనారూఢజా
గాయత్నంబు జరన్మహాతప ముదారంబయ్యె నంతంతకున్. 6

చ. వడి నపరాద్రిఁ జెంద నని వాసిగఁ బద్మిని నెత్తిమోఁదఁ జే
యిడి కరసంగతి న్సమయమేగఁ దదాశఁ గుడించి రాగమే
ర్పడఁగఁ జనంగఁ దేజమెదఁ బాయఁడె యీయినుఁ డంచు ప్రోఁత పె
ల్లడఁరగఁ జాటుమాటి సరసాళితతుల్వాఁజెనం గొలంకులన్. 7

చ. అవిరళనిర్గళన్మధురసాగ్రనిబద్ధ నిజానుబింబకై
తవమున హేలి కాలవశత న్నిజపద్మగృహంబుఁ జేర మా
ధవపద మాటచే రమ మదభ్రమరాళితమంబు వాసి వెం
దవులక యుండఁగాఁ దలఁపుదార్చె ననన్ముకుళించెఁ బద్మముల్. 8

ఉ. ఏకరథాంగభావము వహించిన నన్నిటు డించి పోవుట
ల్కీకునితంబుగా దయిన నీవలె నేనును నీరధిప్రవే
శాకలనంబుగాంతు నను నాకృతి భానుని దేఱిచూచుచుం
గోకము బాష్పవార్ధి సమకొల్పె భవిష్యవియోగఖిన్నమై. 9

ఉ. ఎంతయు బాడబంబు తనయింటికడం జెలువొందు జీవనం
బంతయుఁ గొల్లలాడ భువనావనశాలివి నీవు పేక్ష గ
న్నింతువె యంచుఁ బాశి మొఱ వెట్టఁగఁ జక్రము దానిపై రమా
కాంతుఁడు వైచెనో యన వికర్తనుఁ డయ్యెడఁ గ్రుంకె వార్ధిలోన్. 10

చ. కరముల బల్మిచే మెఱయు కంజహితుం డను మేటిజెట్టితో
నరుమఁగఁ బోరిపోరి సమయప్రతిమల్లకులేంద్రుఁ డాతఁడే
హరువుగఁ ద్రోచి మేనిచెమటూరఁగఁ దాల్చిన యెఱ్ఱమట్టినాఁ
గరమమరెం బ్రవాళరుచిగంధధురంధరసాంధ్యరాగముల్. 11

సీ. రవిగ్రుంక ముకుళించు రాజీవములఁ బాసి గమిఁగూడు తుమ్మెదకదుపనంగ
విభునిఁగానక భూమి వెదకనేతెంచి చొప్పడు ఛాయ విశ్వరూపం బనంగఁ
దొగనంటు సోమాఖ్య నెగడి రాఁగలఁడంచు గుమిగొన్న తామసగుణ మనంగ
రేకొన్న పతిరాక కైకొన్న ఘటియింపఁ గొసవిప్పు కురులడాల్గుం పనంగ
కాముకాఁగమనప్రతీక్షాపరాయ, త్తోత్పలాక్షీజనాంజనవ్యూఢవిస్రమ
రాయతాక్షీణనవవీక్షణౌఘమనఁగఁ, దండిచీఁకటితెంపంబు మెండుకొనియె. 12

సీ. నటదుగ్రఢక్కానినాదభిన్నాంతరిక్షమునఁ దాల్చిన వెండి కన్నులనంగ
జవమందమందగంధవహోర్మి మింటిపై రాలు వేలుప్రమాని పూవులనంగ
యామినీవిభువివాహమున కంబరవేది వరలు ముత్తెపురంగవల్లు లనఁగఁ
దమపుష్కరాభిఖ్యతథ్యంబు కా వియత్పథము చెందిన వెల్లదమ్ములనఁగ
సముదయమనుయాత్ర నాళీకసార్వభౌముఁ, డంబుజంబులఁ జెంగరోలంపజిక్కి
యనుతుపాకిని గగనలక్ష్యంబు వైవఁ, దగులు సీసంపుగుండ్లునాఁ దార లమరె. 13

క. అలపామునుగట్టు నగరు, న్వెలువడు రాజునకు మ్రోల వేళాసతి మె

చ్చులనుచ్చుఁ బట్టివైచిన, వెలిపానడ యవఁగఁ దూర్పు వెలుఁగం బాఱెన్. 15

సీ. తనభానుసంతతి ధరమీఁద వెలయింప భువిఁగాధిపతి గురుస్మరణఁ బెంప
రహిఁ బావమహిమచే జాతినాతి నొనర్ప నభవోగ్రధర్మ మొప్పారఁ జేయ
మానిత ధరణిజాతానంద మొనరింపఁ బాంథరామాత్మదర్పంబు లడఁప
వనగోరికములవర్గమ్మూర్తి తూయింపఁ దారేశరూఢివర్ధన మొనర్పఁ
జేసె రాయనిగర్వంబు గాచుపింప, సమధిక పలాశపరచక్రసమితి నొంచ
నమితకువలయపరిపాలనమున మెఱఁగఁ, దూర్పుదెస రామచంద్రుఁడు తోఁచెనపుడు.

• ప్రాగ్దిశాంగన కెంగేలఁ బట్టినట్టి, పురుతకాంస్యపాత్రిగ విసెన పొసుపు వలన
నంద మొందిన నిర్ద్రాపుటద్దమనఁగఁ, బొడుపుఁగొంపున జాబిల్లి పొడిచె నపుడు. 17

చ. అమలిన శుక్లపక్షమెనయందగు తద్విజరాజు మించి భే
దము సవరించి తేర్చు తెలితల్కులపాలనఁ బాంథదేహపాం
డిమబలెఁ జంద్రిక ల్నిగిడె డించిన నీరనఁ గాముకాత్మమో
హమువలె నంధకారనివహం బది యెక్కడనో యడంగఁగన్. 18

క. ఆకరణిఁ బొలుచు హృదయు, వ్యాకులతాతాపకారి యగు శోకారిం
జేకూరిన వగ వేఁగుపు, రాకూరిమిపట్టి యబ్బరంబుగఁ బలికెన్. 19

మ. సెవరొంవం ద్విజరాజుగా యితఁడు పొసీ యంచు నే నూరకుం
డిన నీవెంచక యేతువే యిటులఁ గానీ మంచిదే చంద్ర నా
నుచుబాలుంజవ చిల్వరాయనికి నిన్ను న్మేఁతగావింతురా
వినురా యేటిపరాకురా కుసుమధన్విం గూడి వే రాకురా. 20

గీ. అమృతరామకమండలు హరిణకృత్తి, కాసమన్వితు నుద్దండ కరుని నిన్నుఁ
గన్న సన్న్యాసిగతి దోఁచుచున్నదరయ, గగనమధ్యాభియుక్తి నీకగునె చంద్ర.

గీ. శరధిఁదోఁచుట నాళీకపరవిధంబు, గోరికాంచుటయును మోయుగుణముగల్గ
వింటనంటుట మమ్మేఁచు మంట తెలిసె, నేయువారలఁ గానమో తోయజారి 22

క. నళినాప్తువలన మండల, కలితుఁడవై వెలయుటెల్లఁ గలిగిన కరణిం
దలఁతువె శంబరహారికిఁ, గల[illegible] యుపకారమొందుఁ గమలకులారీ. 23

సీ. నినుఁ గడుపారఁ గాంచినవారిరాశికిఁ గడలేనిపాటులు గాంచవలసె
నిను నారికోరి కైకొను కల్వచెల్వకు విషములోఁ బ్రతుకుఁ గావింపవలసె
నినుఁ దలమీఁదఁ దాల్చిన శూలపాణికి నవిభవోపేతుఁడై యమరవలసె
నిను నమ్మి కొల్చి నిల్చిన తారకాళికిఁ జింతింప దుఃఖంబు చెందవలసె

నెవ్వరికి మంచివాఁడ విల్లెంచి చూడ, నించువిలుకాని కొక్కనికే మొకాని
వానిప్రథమాస్త్రి విభవంబువారి కొనవె, రాదు నీచెల్మి చేయఁ దారాసహాయ. 24

గీ. పాంథమదఖండనోద్దండపక్షకాండ, గర్వసాహాయ్యకలయొండు గన్న నీకు
సమరభోజ్యకళాగ్గలసంద్రుఁలోకు, లొకటికిఁ బదాఱు గల్పించి యుంచ్రులొప్ప 25

గీ. అనుమరామాలలామ పాంథాళిభీమ, ధామచయసీమ యగుచంపమామఁ గినిసి
వినిశితాంభోజనారాచ మెనసి యేఁచు, మంసిజా గుతింబి కొనుము నిట్లనుచుఁ బలికె.

గీ. అబ్జవైరి నీతండ్రి గ్రామైనగరుడ, గమనకేళికి గుండెలోఁగాల మింత
కొదవలే నీదుతల్లికిఁ గొంప చెఱుపు, వీరితోఁ గూడి యేఁచకు విషమబాణ. 27

చ. కమలశరా నిమం జెఱపఁగా నియమించినఁ జేరిమూఁడుగా
శ్రీముసలి కావునం పయలలాట విలోచనకేలి నిన్ను ని
క్కముగఁ గరంచకుండె ననికాదె గిరీంద్రకుమారికాపరుం
డమలినమంత్రపక్షసవనావని నాతనిఁ బాఱఁ ద్రోలుటల్. 28

సీ. భామానిరూఢిగన్పడ మండలాగ్రంబు మెఱయించు మొదట నీమేనమామ
కొమ్మలపైఁ బండ్లుకొటికి లావులనక్ష్ఘాటి కన్పించు నీఘోటకంబు
కాంతాళిపైఁ బరాగస్ఫూర్తి గల్పించి చెనకంగఁ జూచు నీచికిలితూపు
నారులప్రోఁత నానందించి నిలువెల్లఁ గన్నులు దాల్చు నీకార్ముకంబు
బళిబళీనీకు బాకైన తలిరుటాకు, లవిలతనూనలన్నఁ బైనంటి నిలుచు
నీవు మామీఁద శౌర్యంబు నెఱపుటరుగ, మానినీప్రాణచోర రమాకుమార. 29

చ. వనజకృపాణ చల్లనయినగ్గిలఁగాఁ బడిపాఁతనొంతు గో
సినగతిఁ బష్మివాలు గొని చిమ్మెదు పాంథులమీఁదఁ దేనెఁబూ
సిన పెనుఁగత్తి కావలయుఁ జేతి? నీకది విప్రయోగమొం
దినయల ముద్దియం బగిలి నెయ్యముఁ జూపఁగ నెట్టు లోర్చితో. 30

గీ. అనుచుఁ జెల్వపుఁజెంగల్వయరిదికిరుసు, దురుసుమాశ్లిని బవరి యియ్యరుసుపట్టి
గురుసుమద్యోతనునిదూఱిగరుసుమీఱి, పేరెములువారెదు మరుత్కుమారు ననియె.

సీ. మెడలపై నివలేక పడగలు చదిసిపో మేదిని భారమై మెఱయుఁ గాత
గట్టిగా నూపిరికుట్టు పట్టంగ నాళీకనాభుఁడు పవ్వళించుఁ గాత
నాభీలహాలాలమైనను జోరఁ బాఱి పిల్చి తార్క్ష్యుండు నొప్పించుఁ గాతఁ
గృతియైన భాష్యఫక్కికయందు నొకమాట తగుచుట్టుఁ బ్రోవమై తాఁకుఁ గాత
ప్రబలపన్నగపతిరాజ్యపట్టభద్రుఁ, డెన్నసనవీడ నొకప్రక్క నిన్ను మెసవి

లేఁడు పొమ్మని యనకున్నవాఁడు గాన, దళితపాంథవిహార శీతలసమీర. 32

క. కడుఁ దాత్పర్యము నాపై, నిడుతామరసాస్యశ్రీ కోడి యీనెయ్యంబు
న్విడు కాంతింపకు మదిఁ, జెందెదు తాలిమి నొక్కవిడుత తెమ్మెరబుడుతా. 33

గీ. అనుచు నిక్కాంత వలవంతఁ బొంచిచేఁడి, దొరలఁజెందిన కమ్మదెమ్మెరల దాఁటి
ముమ్మరమ్మగు తాపమ్ము గ్రమ్మఁ జమ్మి, పానుపున సొమ్మసిల్లుచు మేను సేర్ప. 34

ఉ. ఏను మనంబులోనఁ జెలు లింద అలంతలఁ జెందిరంచు
నప్పానుపునందు నిక్కలిక్కి ప్రక్కనె యించుక పవ్వళించు న
చ్చోనిఁక నేమి తెల్పుదు యశోధన కోలలఁ గొట్టి లేపిన
ట్లై నెఱిఁగంగనీ కొదవె నిద్దుర యిద్దురవస్థకై వెసన్. 35

ఉ. అంతట మేలుకాంచి నయనాబ్జము లాయ్యన విచ్చిచూడ ని
క్కాంతయు నేను నిక్కధరగహ్వరపట్టనరాజగేహసౌ
ధాంతిమునందు నుంటిమి మహాత్మక యిప్పు డిదేమొ యంచు మే
మెంతయుఁ జింత వంత గుఱియింప భయంపడి యున్నగ్రక్కునన్. 36

క. పాతాళకేతుఁ డంట యొకఁ, దైతేయుఁడు చేరవచ్చి సంభోగిహర్మ్యా
త్యాతాద్రిభీతహరిణీ, రీతిం వగు మమ్ముఁ జూచి కృతహాసముతోన్. 37

క. లోకములన్నియు నన్నుం, గైకొని పూజించు మీరుగామీ రానా
శీకాంబకుఁ బూజించితి, రాకామినులార నాకరం బెఱుఁగరొకో. 38

గీ. ఇప్పు డేమయ్యె నింక నాయించువింటి, వాఁడనుఁగు నేఁడు గూర్చి మీవాంఛదీర్ప
నేర్చునో నేరడో చూచి నెలఁతలార, యింపుపసలార నన్నుఁ బూజింపుఁడనుచు.

క. ఒకహెగ్గడి దానవనా, యకుతో నేమేమొ తెలిపి యాతఁడు వికట
భ్రుకుటీపటుతరనిటల, ప్రకటీకృతరోషుఁడై సభాస్థలికరుగన్. 40

క. ఆవచ్చిన చెలి నాతో, నేనగల ఋతధ్వజేంద్రుఁ డితనిం జంపం
గావిడిసినాఁడు బ్రదికితి, నీవేళకుఁ దాఁకుఁ డనుచు నేగెన్వేగన్. 41

గీ. నాఁటనుండియు వలవంత నాట నీన, ధూటి పడుపాటు కనుచు దోధూయమాన
మానసాంభోజనై యున్నదానయ్య, యనఘునా పేరు కుండల యండ్రు సురలు.

వ. మహాత్మా! యిది మదీయవృత్తాంతంబు దురంతసంతాపచింతాపరాయత్తంబగు చిత్తంబు వివరింప భవత్కథాకథనంబున కడ్డంబుగా నింతయు విన్నవించితి నీయపరాధంబునకుం బ్రార్థనారంజకంబగు నంజలిరచియించెద నాఁడు ఋతధ్వజవసుంధరాపురందరు దారుణం జూచుటం జేసి నిర్ధారణాసామర్థ్యంబులేమిం జేసి డోలా

యమానమానసనై యున్నదానఁగాని నీయందలి సౌందర్యగాంభీర్యాదిగుణంబులు స్వయంప్రత్యభిజ్ఞావిధాయకంబులై యున్నయవి. అయినను మద్విలోచనచకోరికా చంద్రబింబంబగు నీయాకృతియుం బోలె యుష్మద్వృత్తాంతంబుఁ గూడ మన్మనః కమలంబునకు మార్తాండమండలంబుగా నానతీయ నవధరింపుము.

చ. అన విని యాజనాననగుణావని యావనితాశిరోమణిం
గనుఁగొని యింత నేర్పరివి గాకయ యుండిన నీవధూటి కిం
పెనయ నయస్య వాడువె భళీయిటువచ్చెను రాక్షసాధముం
డనుమ ఋతధ్వజుం డనవృషున్ భవదూహకుఁ దప్పు గల్గునే. 44

క. నాకోరికతో నీక, న్యాకాంక్షిత మెల్ల సఫల మయ్యెం దివిష
ద్భీకరుఁ డీదనుజుఁడు ఘనో, రాకారతఁ గూలె మచ్ఛరావళిచేతన్. 45

గీ. అదియు నెఱుఁగుదు వింక నేణాంకవదన, మంజువాణియు నేను నీమాటలోని
వారమైతిమి మాకు నేదారి నడువ, నలయునో యట్లు నడిపింపు పలుకులేల. 46

చ. అనవుడు నమ్మరాలస ముఖాబ్జమునం జిఱునవ్వువెన్నెలల్
నునుఁ జనుఁదోయిపైఁ బులకలున్ నిటలంబున ఘర్మబిందువుల్
మనమున సిగ్గుఁ గన్నుఁగొనలం బ్రవహించు ముదశ్రుపూరముల్
కనఁబడ నున్నఁ జూచి చెలికత్తియ యత్తఱి రాజచంద్రుతోన్. 47

చ. ఇపుడు గదా మదాళి పయి నెత్తిన వింటిపయిం జెలంగు నం
దపువిరివమ్మితూపు దెసనా దొరకేల్ రతి నిబ్బరంపు సి
బ్బపు నలిగబ్బిగుబ్బకవనై జెరలాడెఁ దొడంగె నేఁడుమా
తపముఫలించె నింక వసుధావర తామస మేటికియ్యెడన్. 48

సీ. వేఁడిసెగల్గల్గవేల్పు సాకిరిగ్గాయిన యప్పుడు గాని కేలంటరాదు
ప్రామిన్కురొపలు గన్పఁ గంటెకట్టునప్పుడుగాని గళయుక్తిఁ బొందరాదు
పొలుపుగా వ్రేలిమి బొట్టమరించునప్పుడుగాని ముంగురుల్ పొదువరాదు
మొకమోరసేయు సన్నికలు మెట్టించు నప్పుడుగాని పాదాప్తిఁ బొరయరాదు
వృషదంపతులకు విడెమిచ్చుపోవ, మెనయునప్పుడుగాని పాన్పెక్కరాదు
నీవెఱుంగవె శాస్త్రోక్తి నిగ్గయుద్ర, చారము లుదారకుంభినీజంభవైరి. 49

ఉ. ఏను నచింప నీవు వినుటిప్పుడకా యిఁకమీఁద నీసరో
జానన యొక్కవేళఁ బొలయల్కఁ బరాకున నున్న యప్పుడే
మానినుఁ బిల్చు పెద్దతనముం గనినప్పటికైన నీసుపా

దానవి నాకుఁ బోఁటియయి యప్పుడె యప్పని నేర్పకుండునే. 50

సీ. రాచిల్క రాయబారమున దారికిరాక చడ్డింపు కోరమీసములు దువ్వి
యదిగా దనుచు నింతటంతటఁ జేరరాఁ గేడింపబిట్టుగాఁ గేకవైచి
నీ బంట నన్ను మన్నించవేయన విని వినమి సేయుచు దుంటవిల్లువంచి
దుడుకుగాఁ జెఱగంట ముడిగొన్న బొమ్మలానించిచూచిన తెగనిండఁ దీసి
యతనుఁ డీయింతికలుక చల్లార్ప నీవు, పాదముల వ్రాల దీనబాష్పములు చూచి
యస్త్రసన్న్యాస మొనరించు నట్లుగాఁగ, నింపుసొంపారఁగా విహరింపుఁడింక.

గీ. అనిన మునమంది యమ్మందరాద్రి ధీరుఁ, డావధూటులఁ దోడ్కొని యాత్మపురికి
నరుగుటయ కాని లేదు కార్యం బటంచు, నగవుదైవారఁ గుండలమొగము చూచి.

క. మంచిది మనపురిఁ జేరుద, మాదు ల్లేచుటయు నవ్వయస్యయుఁ గమ్మల్
మించుగ ననియాడఁగ బదుఁ, డంచుం జేఁజూపి మందహాసముతోడన్. 53

చ. చెలువుని వెంటఁబోఁ దరువుసేయు మనోజ్ఞను మాట చెల్లనీ
కలమొకు లజ్జకన్న ఘనమైన కటీతటి వ్రేఁగున న్నడ
న్బైశకఁగ నంచబిత్తరినలె న్మరిపంబున నమ్మదాలసా
జలరుహగంధి రా నృపతిచంద్రుని వెంబడి మేడ డిగ్గినన్. 54

మ. అతఁ డచ్చోఁ దురగంబు నెక్కి హృపయాజ్ఞాపూర్ణమార్గార్ణవాం
చితుఁడై వారల వెన్క నుంచుకొని యక్షీణైకమాణిక్య దీ
ధితిజాతావృతదిగ్వితాన మగుదైతేయాధినాథాయతా
యతనం బల్లన నిర్గమించి పురబాహ్యక్షోణి కేతెంచు చున్. 55

ఉ. అచ్చట నున్న సైన్యము బలాధిపతుల్ వెనువెంటరా సము
ద్యచ్చటులాశ్వటిం గువలయాశ్వుఁడు ధేయని చౌకుచేసినన్
బ్రోచ్చలితావనీరజము లాకమొగంబునఁ బిక్కటిల్లఁ బై
యచ్చరవీథిఁ గప్ప నదియాత్మపురాంగణసీమఁ జేరినన్. 56

గీ. ఆవటి కెదురుగవచ్చి ధరాధిపతులు, కామినీయుక్తుఁడై చేరఁ గ్రమమెఱింగి
దవ్వులనె నిల్వ నిజమణిధామ మొంది, రమణులును దాను సంతోషమున కరిగె.

ఉ. అంతట దానవాంతకుని యర్మిలితమ్ముఁడు తాళకేతుఁ డ
త్యంతమహోగ్రహోముఖకహాకహనాదమహాట్టహాసవి
భ్రాంతసమీకశోకపరిపాకభయాకరదైత్యలోకదు
ర్దాంతవిరక్తనోదరగదాత్రిశికేశవుఁ డొక్కయమ్మునన్. 58

చ. కొలువునఁనుండి యింద్రుకడకు స్మర మంపినవాఁడువచ్చినా
పిలువు మటన్న వేత్రధరబృందము తోకొనితెచ్చి ముంగల
న్నిలిపిన వాఁడు భీతియు వినీతియుఁ దోఁప దురాపకోపచా
పలమున హుంకరించు నిజభర్తకుఁ గేలు మొగిడ్చి యిట్లనున్. 59

క. దేవరప్రతాపగరిమకు, నేవెఱతుం గాని నిర్జరేంద్రుఁడు వెఱపం
డావంతయైన నిపుడే, మోవింతలుపుట్టె దనుజమూర్ధన్యమణీ. 60

సీ. దొర కాపులై కావ్యసరణిఁ దెల్పెడి కవీశ్వరులకు లంచపంచంబు లొసఁగి
సమ్ముఖమ్మునుండి చనుదెంచు నల్ప్రాయసమువారి కాశపాశలు ఘటించి
బోనవెచ్చము గొంచుఁబోవు శచీదేవిదాదులకును బరిధాన మిచ్చి
పిలువ నేతెంచు వేగులవారి వెంటనే యరుగు నియోగుల ననుసరించి
కినిసి వాకిటివా రడ్డగించుకతన, నేనువచ్చినమాట దేవేంద్రుతోడఁ
దెలుపు మని యొంతవేఁడినఁ దెలుపరైరి, వినివినమిచేసెనో కాని వేల్పుఱేఁడు. 61

క. మనగురు వఁట నేవచ్చుట, వినెనేమో గ్రుడ్డికంటి వేలుపుదొరతో
వినిపించి యతనియనుమతి, ననుఁ గొని చని సమ్ముఖమ్మున న్నిలుపుటయున్. 62

సీ. ననుఁ గని పాట నిల్పినతుంబురుని జూచి యీతాన మీసారి యనుమటంచుఁ
గమలజోద్భవ సుమాళము చెందినాఁడవు వింతవార్తలు గలవే యటంచు
నీతని నంపరాదే యంచు సన్నగాఁ దెల్పువారలను గద్దించుకొనుచుఁ
గ్రేఁగంటఁ బల్కరుంకించు నన్నని పట్టుగద్దిగ లెస్సాయె గా యటంచు
సడ్డ సేయక నిరుపమైశ్వర్యగర్వ, పటిమపడఁతులు జలకంబు పట్టియున్న
దనఁగఁ గట్టికవారిండ్లకనిపికొండ, యందఱు నటంచు మ్రోయ నయ్యవసరమున.

గీ. మనగురుఁడు చేరి ననుఁ జూపి మనవి గాఁగ
నితని వీడ్కొల్పుఁ డన్న దేవేంద్రుఁ డొద్ద
నున్న గీష్పతిఁ గని కనుసన్న సేయ
నతఁడు నాదిక్కుఁ జూచి యనాదరమున. 64

క. ఏమోయి తాళకేతుం, డేమని పంపించె నిర్జరేంద్రుని కడకు
ద్దామక్షేమాహతసాం, గ్రామికుఁ డాతనికి శుభమె కదయనిపలుకన్. 65

గీ. చెఱచుఱను జూచి దొరనిన్నుఁ జూచువాఁడుఁ, నంతలోనన నీవు నన్నడుగువాఁడ
వాబలా పొట్టక్రొవ్వుగాకంచు నేను, గోత్రపరిపంథితోఁ గొంకుకొసరు లేక. 66

క. తారారంభలు చక్కఁగ, వారనఁగా మెచ్చి దనుజవల్లభుఁడు నినుం

చేసికొని పేఁడుమన్నాఁ, డారమణుల నొప్పగింపు మటుగాకున్నన్. 67

సీ. అలవాటు చేసికొమ్మఖిలమహాస్త్రాలములఁ గూడికొని సిల్వాశిల్వాదును
నభ్యసింపఁగఁ జేయు మలజయంతునకు వేళ యెఱింగి వెండికాలాచి దాల్ప
దారికిఁ దెచ్చుకొమ్మారూఢిఁ బౌలోమి సైరంధ్రికాసదాచారమునకు
నలవడఁగా నేర్ప మచ్చరలకు మాఱునలుకఱి బానిసపాటులకును
దలఁపకమ్మృతంబు నైజయంతంబు మఱవు, విడువు నగ్రజాయుధముతోడి గోడవ యింక
నిచటనుండక వెడలి రమ్మిపుడు దేవ, పట్టనం బేను దోరణకట్టి నాఁడ. 68

క. అని నీల్గు నన్నుఁ దప్పకఁ, గనుఁగొనలం గొప్పనిప్పుకలు కుప్పలుగాఁ
గనుఁగొను ప్రథమకము ప్రతిఁ, గని దేవగురుండు రోషకలుషేక్షణుఁడై 69

క. ఓరీ మీదొర గోరిన, తారారంధ్రలవిటావతంసులచేతన్
మీరజనీచరుఁ డగ్రజుఁ, జేరంజనుఁగాక యని వచించుచు నలుకన్. 70

గీ. వీని వెడలంగఁ ద్రోయుఁ డివ్వీటినోట, దాఁటునందాఁక ననుమాట నోటనుండ
నీటు వోమీటి గరువంబు మాటి యిటకుఁ, బెద్దపర్వున నచ్చి బెపరువుట్టి. 71

క. ధారాధరవాహన గ, ర్వారూఢియు గురుని శాప మటులుండేఁ గదా
మీరజనీచరుఁ డగ్రజుఁ, జేరం జనుగాక యనుటఁ జెందితి వగలన్. 72

క. పాతాళకేతుఁ డాదృత, దైతేయుఁడు వీఁకఁ దమ్ముదాలసకొఱకై
యేతెఱఁగున నేమయ్యెనొ, కో తెలియ దటంచుఁ దెలిసికొను నట్టియెడన్. 73

గీ. ఆరితిఘటిల్లఁ గొందఱు చారవరులు, వచ్చి నతిసల్పి కువలయాశ్వక్షితీంద్రు
చేతనైనట్టి పాతాళకేతు పాటు, తోఁపఁ దెల్పినఁ దాళకేతుండు కనలి. 74

చ. ఒదవిన శోక మాచికొని యుగ్రతరాగ్రహకేళికావశం
వదుఁడయి యింద్రు గెల్చుటకు వచ్చిననే మటుమీఁదఁ గాఁడె నేఁ
డదయత నన్నరేంద్రుఁడు మదాలసకై కద భాసమానదో
ర్మదుని మదగ్రజుం బిలుకుమార్చెను దాని హరింతు నిత్తఱిన్. 75

గీ. కపటమునఁ దెత్తునా హంసగమన నదియె, తెంగి మార్కొన్న నాతని భంగపఱతుఁ
బగయడంపక యున్న నీపగిది సెగులు, సైఁచవచ్చునె యిదియ నిశ్చయ మటంచు.

సీ. ఎదురిండ్లు పలుసాల లెనసి వర్ణింపఁజాలిన మేలిపఁణ్ణశాలికలు కొన్ని
యాగమాతంబుల యందలి యర్థము ల్ప్రకటించు కీరశారికలు కొన్ని
హావిరన్నసంభృమద్దివిజకోలాహలాంకములైన యాగవాటములు కొన్ని
దున్ని విత్తక పుట్టి యెన్నులవ్రేఁగున వ్రాలు నివ్వరిప్రాలచేలు కొన్ని

తోఁపు లోకకొన్ని తెలినీటిదొనలు కొన్ని, కొలఁకు లోకకొన్ని పెంపుడుపులులుకొన్ని
మొదవు లోకకొన్ని చేమంతి పొదలుకొన్ని, బెరయఁగఁ దపోవనంబుఁ గల్పించి యపుడు

గీ. తోడిదైత్యులు శిష్యులై కూడి నడువఁ, దేరు ముండవ్వుఁ దనుమఁ గల్పించుకొనుచు
గొన్నిమాయలు మదిలోన నెన్నికొనుచుఁ, గువలయాశ్వుని పట్టణ క్షోణిఁ జేరె. 78

ఉ. అంతట పౌరసారసదళౌఘము లుదారవిహారసౌధము
ధ్వాంతము లెక్కఁ గంటి రటవమ్ము మునీశ్వరుఁ డొక్కఁ డిమ్మహీ
కాంతునిఁ జేరి రాక్షసనికాయము చేత మదీయయజ్ఞమా
ద్యంతముఁ గోలు పోయితి నయా యని శోకనిశోవుచందముల్. 79

ఉ. నిన్న గదమ్మ గాలవమునిప్రభు వెంబడి నేగి రక్కసు
న్వ్రస్నియమార్చి రాచిలుకవంటి మదాలసఁ దెచ్చి యుద్వహో
ఛ్ఛ్యన్నతిఁ గోరి నేఁటికి ముహూర్త మటంచును నిశ్చయించె నీ
యెన్నిక చిన్నవోవఁగ ఋషీశ్వరుఁ డెక్కడవచ్చె నక్కటా. 80

సీ. తలవాంచి బెసుకుఁ జూపులు క్రేళ్లుతుళ్లఁగఁ దెరమొఱంగుననిల్చు నొరపుఁ జూచి
చెలికత్తె చేమెచ్చవలె నన్న సిగ్గుతోఁ దలఁ బ్రాలువోయు చిత్తరముఁ జూచి
వ్రేలిమిఁ జెమరించు కీలనంటెడు లాజ లందిచ్చునట్టి సోయగముఁ జూచి
కులదేవతకు మ్రొక్కుకొను వేళఁ దనపేరు వలుకఁ గొంకెడు ముద్దుబాగుఁ జూచి
ముచ్చటలు దీర్చుపూనిక వచ్చియితనిఁ, దోఁచుకొనిపోవుచున్నాఁడు దుడుకుఁదపసి
యతని మాటకు మారాడఁ డయ్యె యీతఁ, డిందుముఖి రాజులకు సౌఖ్యమేషదమ్మ

క. దొర నయ్యెద నని కోరుచు, రరయగ జను లెవ్వరైన నాపెను బెడ ద
ల్పొరికింపరు దొరతనపు, న్సరవు ల్మతికత్తిమీఁది సాములు సుమ్మీ. 82

సీ. మంత్రుల మర్మకర్మము లెఱింగెడు దారి కోటలు కాపాడుకొనెడు నేర్పు
తటికాపు చెడకుండ సరిగోరుకొనుకీర్తి యీతిబాధలు చెందనీని సొంపు
పరులమూలోచన ల్పరికించు గరిమంబు నర్థార్జనముమీఁది యాసరంబు
వేఁటతోఁటలమీఁద విలసిల్లు నాసక్తి యొడ్డోలగం బుండు నొప్పిదంబు
తగిలిపిరుపీఁకు సేయు మన్దంపువృత్తిఁ, జెలఁగుటయె కాని మనసు వచ్చినమిటారిఁ
గూడితమిమీఱ సయ్యాట లాడికొనుచు, నడువఁ గూడునె మేదినీనాయకులకు. 83

క. అని యాడికొనఁగ మాయా, ముని వెంబడిఁ గువలయాశ్వమున్నాకిరయుం
బునఁ జని యారామముఁడు, గనియెం దత్పర్ణశాలికాప్రాంగణమున్. 84

గీ. అంత నమ్మాయతపసి యయ్యాధిపవర్యుఁ, గమ్మవమ్ముఁ దుష్మెవదిమ్ముఁదోలి

మాన్మరపుఁ బుప్పొడుల్ నెమ్మిఁ గ్రుమ్మరించు, తెమ్మెరలు గ్రమ్మఁ గమలాకరమ్ముఁ జేర్చి

గీ. అధిప నీవిందు వచ్చిన యపుడె తొలఁగి, రక్కసులమాయ పద్మాకరంబునందు
వరుణజపమొనరించి యేనమ్మ వనుక, నిచట నుండంగవలయు నీవేమి యనక. 85

గీ. అయ్య నినునమ్మఁ గూడ దేనరుగు దేరఁ, దామసంబైన జరగనవేమొ నీవు
కాకయుండిన నిమ్ము నీకంఠహార, మిప్పు డన చిన్నినవ్వుతో నిచ్చుటయును. 86

క. జలదేవతకుం బ్రాంజలి, సలుపుచు నక్కొలన మునిఁగి జనపతినగర
స్థలమున నంతిపురంబున, నలరుం బావిచెంత డిగ్గియందేలుటయున్. 87

గీ. కుండలియుఁ దానునవ్వుచుఁ గూడియున్న, యమ్మదాలసఁ గని మంత్రియందమొంది
యమ్మునిరాజు మాని యాగమ్ముగాచె, రక్కసులఁ దోలి భుజబలప్రాభవమున. 88

ఉ. అమ్ముని యంత సంతసము నంది యనిందితకార్యధుర్య రా
ధమ్ముగ నీవివాహ మిచటం జరగింపఁగఁ గోర్కె వేడ్క యీ
యిమ్మునఁ బట్టనంబు రచియించెద నాదు తపోబలంబునం
గొమ్మను బిల్వ బంపు మిటకు న్ననుమాటలు పల్కి కేమియున్. 89

గీ. అనిన మాటాడ వెఱచి యమ్మనుజనాథుఁ, డానవాలుగ నీకంఠహార మిచ్చి
నిన్ను వేవేగఁ దోడి తెమ్మన్న వచ్చి, నాఁడ రావమ్మ కుండలతోడఁ గూడి. 90

మ. అనియామాత్తికహార మిచ్చుటయు సాంద్రానందమున్ బొంది మా
సని మేకోలునఁ గుండలావచనము న్వీక్షింప నయ్యంబుజా
నన కానిమ్మని పల్కఁ గృత్రిమవిమానం బెక్కఁగాఁ జేసి య
ద్దనుజాధీశుఁడు తానదృశ్యుఁడయి చెంతంబోయి సంతుష్టుఁడై 91

వ. అత్తఱిం దటిత్తరుణభానువిరాజమానం బగు నమ్మాయావిమానంబు జలయంత్రంబును పమఁ బ్రవేశంబునకుం గమకించునంపకంబురకంబునఁ బొడవుగా నెగిరి యొక్క పరిరథంబువిధంబున మందగతిం జనుచు నొక్కసారి లకోరిదారి రివ్వున నిగుడుచు నొక్కతేప బొంగరంబు రంగున బిఱబిఱం దిరుగుచు నొక్కమాఱు గాలిపటంబునీటున నసియాడుచు నొక్కరొదఁ జుక్క తెగిపడ్డ విధంబున డిగ్గుచు నొక్కచోటం బుట్టచెండు వడువున నుప్పరంబునకుం బోవుచు నొక్కవంక జీనుదిగనైచిన కప్పలి చొప్పునఁ గదలక నిల్చుచు నొక్కపరిబైరిడేగ యొయారంబునం దిర్యక్ప్రచారంబుఁ జూపుచుఁ బోయి మేరుధారుణీధరంబున నిబిడాంధకారబంధురం బగునొక్కబిలంబున దమాలతాలతక్కొలరసాలసాల ముఖసాలవిశాలం బగు వనంబునం బునఃపునర్వర్ధమాన గిరిఝరీవితానంబులకు నుబ్బగన్పించు పస్నిటిపిల్ల

కాలువలకుం బ్రోదిసేయు జాదివిరిదేనియవాక వెంబడిం బొదుకొను పోఁకప్రాకు
ల కట్టకడపటనెట్టు కొనిన యిందుకాంతవేదికాబృందంబులతోడి గురివిందపందిళ్ళ
నొరసికొనియున్నతిన్నని మగతాలివన్నియలఁ జెన్నగు పనికల సముదుకొన్న క
న్నెసుకపొన్నగున్నలఁ బెనఁగొన్న నతిబియసజాతికి నాధారంబగు గొప్పకెంపులు
బ్బ చప్పరంబులం గప్పికొన గుజ్జుమావులక్రేవలఁ దమ్మితావులకుం దావులైన తెలి
నీటి కేళాకూళినంటికొనిన యానంటులవలనం దొరఁగు కప్పురంపు రసలుం బాఱు
కాలువకూటంబు డిగ్గిచను మెట్లసగ్గఱ నగ్గలంబగు నీలంబు నిగ్గులు గగ్గోలువడు కో
నపాదిరింగొఁగిలించిన పొగడగుంపుల నట్టనడుమఁ బట్టుగఁ బొదరిండ్లఁ జొట్టఁబ
డియున్న బిత్తరం బగుక్రొత్తముత్తియంపుఁబదుకటింట నపరంజిగొలుసులం జెలం
గు తూఁగుటుయ్యెలచేరువకుం జని యద్దనుజవీరుండు నిజాకారంబుతో నయ్యెడ్డ
ఱం దగ్గృహంబున నుచియతిఘోరాకారలగు దైతేయభామలం గాపువెట్టి కృత
కృత్యుం డగుచుం దలంచుకొని యాక్షణంబున. 92

చ. మునుపటిపారికాంక్షి విసముం భజియించుచునంబుజాకర
బునఁ బడి తేలి యోనృపతిపుంగవ నీభుజసారగౌరవం
బున జపమెల్లఁ దీఱెఁ బోలివోనక నీవిఁకఁ బట్టనస్థలం
బునకయి పొమ్ము రాజునకుఁ బోలునె యాశ్రమవాసఖిన్నతల్. 93

చ. అని యనుపన్ హసావని నృపాగ్రణి యమ్మునిలోకచంద్రు వీ
డ్కొని తనతేజి నెక్కి గిరికోటులఁ గానవాటులు న్మహా
జనపదము ల్నదంబులును జయ్యనదాఁటి పురంబుఁ జేరి కాం
చనసముదార మై తగుహజారమునం బమవారు చేరఁగన్. 94

క. తురగంబుడిగ్గి యచ్చటి, పరిజనుల న్వేసుకొల్పి పార్థివచంద్రుం
డరిఁగి గృహాంతరమునఁ బ, త్తరుణీమణి లేమి నగ్భశోసమగ్నుండై. 95

ఉ. అక్కటయెందువోయెనో ఘయూరపు సంచులముద్దుగు న్మయే
చిక్కని దాఁగెనో కలికి చక్కనలెక్కవగుబ్బలాడి యే
దిక్కననున్నదో సొలపు దేఱిడిచూపుల హాంతకారి యే
యిక్కవనిల్చెనో యొరపు నీనెడు చిల్కలకొల్కి దైవమా. 96

ఉ. ఆనన లామెఱుంగుఁదొడ లాకడగంటన మాఁచుసోయగం
బానెరు లామిటారిశెరు లాముఱిపంబునఁ బల్కుపాటనం
బానొస లామెఱుంగుఁబుసలా తెలివయ్యనచక్కఁ జేర్పుసొం

పేనలినాక్షికైనఁ గలదే కలరే యిటువంటి కాముకుల్. 97

సీ. కలికిబంగరుబొట్టియలు జాఱఁగాఁ జక్కనలవరించెద నంచునిలిచినిలిచి
బయట నున్నది చిల్కపంజరమున నుంచి మఱివచ్చెద నటంచు మరలి మరలి
యూరిన యల్లపుడేమి యంటివే యేచిరాకయియుంటిఁ దెల్పుమం చడిగి యడిగి
చెమటచేఁ దిలకంబు చెదరెనో యని వింతసొలపుతో నద్దంబు చూచి చూచి
ప్రొద్దు గడపుట కని తోడి పూవుఁబోఁడు, లదరనైనంగఁ దనయూరువయానగరిమ
యినుమడింప మదీయమోహనగృహంబుఁ, జేరు టెన్నఁడో యానీలచికుర నికర 98

శా. కైజాచేసినబొండుమల్లెవిరిబంగ్గాడాజగాజోదు తే
జీజాపం దలవాంచి బోఁటిచెఱఁగుం జేఁ గట్టిగాఁ బట్టి ను
న్గాజాం గంబము చాఁటున న్నిలిచి క్రేఁగంట న్ననుంజూచు నం
భోజాతాక్షిని సెజ్జకుం దిగుచు నేర్పు ల్గల్గనే మీఁదటన్. 99

క. ఎక్కడి యాలోచన యిది, యక్కట యక్కలికి యున్నయప్పటికిఁ గదా
యిక్కోరికియని నవవి, ల్లాక్కలిదొరవిరిలకోరి మొనకుం దలఁకున్. 100

సీ. పాడఁగనవచ్చు నాళ్ళులవేళఁ గాపంచు నవసరంబులవార లడ్డగింపఁ
బనిగల్గియుండినఁ దనకు మంత్రులకు లేఁజిగురుఁ బోఁడులచేతఁ జీట్లు నడుప
నిదియేమొ కడువింత గదయంచు నవరోధ బిసరుహాక్షులు గుసగుసలువోవఁ
గొలువుకూటమునందుఁ జెలఁగెడు సింగంపుగద్దియగవిసెన గైకొనంగ
బొక్కసంబులు పెనుబీగములు భజింప, నుడిగములవారలకు నాటవిడుపు గాఁగ
నోలమును మాని మేదినీయువతిజాని, యింతి భావించు నంతఃపురాంతరమున. 101

క. ఈకరణి నన్నృపాగ్రణి, యేకరణీయములు మాని హిమకరవిలస
ద్రాకలకు న్వెలిదమ్మెర, రాకలకుం జాలినొని విరాళిఁ బడంగన్. 102

ఉ. ఆతని నేస్తగాండ్రు భుజగాత్మజు లవ్వగ లెల్లఁ గాంచి య
య్యో తమవంటివార లిటు లుండియు నీదొర నీ దురంతచిం
తాతనుతానితాంతహృదయవ్యథఁ గూఱఁగ నూరకున్న సం
గాతులమౌదుమే యిపుడుగాక మఱెప్పటికీ వయస్యతల్. 103

క. అని యయ్యిద్దఱుఁ జని తమ, జనకుం డగునశ్వతరుని సమ్ముఖమున న
జ్జనపాలువిరహవేదన, వినిపించి తదాకృతి మాన్పవే యనివేఁడన్. 104

చ. తనయులు స్నేహబాంధవవిధానము లెంచి నరేంద్రుఁ దంటిమా
ఘనుఁ డటువంటివాని కుపకార మొనర్చినఁ గీర్తి చెందదే

యని రజతాద్రికిం జని నగాత్మజతోఁ జదరంగ మాడు రు
ద్రుని గని మ్రొక్కి కుంచలిపయుం బటు నిల్చిన నాదరంబునన్. 105
గీ. అంబికయును నితం డెవ్వఁ డనుచు నడిగి, యధిపుఁ డశ్వతరుండు గాఁడా యటన్న
నీతఁడా యశ్వతరుఁడు సంగీతవిద్య, దొడ్డవాఁడఁట యనిన రుద్రుండు చెలఁగి.
క. వెనుకం బురుహూతు దెసం, దనతంబురవలన గెలిచె నానాగతుల
న్మనతుంబురు నీవెన్నఁడు, వినవంబురుహాక్షి నేఁడు విను మనిపలుకన్. 107
గీ. మంచిది సగటుపై నిదె మంత్రికావ, లున్నదీచదరంగ మిట్లుండనిమ్ము
వెనుక నాడువమని సతి వనజనయన, యభిముఖంబుగఁ గూర్చున్న యవసరమున. 108
గీ. జోరె నారాక ఫలియించె నంచు నెంచి, యచటఁ కూర్చుండి యయ్యురగాధినేత
గవిసెన నపెల్చి తంబుర కలికిపైఁడి, బిరడలు బిగించి శ్రుతులెల్ల సరిగఁ గూర్చి. 109
క. రాకాశశాంకవదన ప, రాకా యిటు నీకు మ్రోల రిహి గనిపింపన్
నాకుఁ దరమా నె మ్మెనం, గాకుండిన నీకు ముద్దు గద యని యంతన్. 110
సీ. శ్రుతి తోడఁగూడి మెచ్చులు రాసిజంబుగ సంచుదంపగ నాలపించుసొంపు
గడియమైనను గుక్కవిడువకహాయిలుగా నవగడంబుగఁ దానము నెఱనేర్పు
పరరాగముల వింత సోరనీక వ్యాప్తిమై మించుగారాగంబుఁ బెంచు వింత
తాళంబు తప్పక తనువు గదల్పక బాగుమీర పదంబు బాడుదారి
ఎడనెడఁ బరాకు వినుడను హెచ్చరింపు, మీరు మెచ్చిన యీవిద్య మీరొసంగు
నట్టిదని గర్వపరిహార మలర నతఁడు, గాణ వవుదనకు ఫమార్గము నటించి. 111
గీ. గోఁటి వాద్యంబు కిన్నరమీటు బడ్డి, వాద్యము రబాబు వగలుసర్వంబు మెరయ
దురు సుగతి జూపఁ బార్వతీ తరుణి మెచ్చి, జాయ సరిగంచు పయ్యంటఁ జక్కఁ జేర్చి
ఉ. ఎక్కడినారదుండు మఱి యెక్కడి తుంబురుఁ డోగిరీశ యే
దిక్కననైన నీవిధము తేటపడం గనుఁగొంటలేద యే
పెక్కువ తత్ప్రనంబుఁ గనిపెట్టుక యుంటిలి మొదుఁ గానము
మ్మక్కళ బాసు మేలు హావుసంచు ఫణీశ్వరుఁ జూచి యింపునన్. 113
క. వరముడుగుమనిన గంగా, సరసిజముఖి యీసుతోడి జంకెనచూపుల్
బొరసిన మొగంబుఁ ద్రిప్పెం, గిరిజకు డెందమున వింత కినుకజనింపన్. 114
ఉ. అమ్మక చెల్ల యెన్ని వగ లద్దిరనాయకుఁ డొద్ద నుండఁగా
నెమ్మెలు గాక యేను వరమిచ్చెద నంటి విదేటిమాట దో
సమ్మసుమీ నఘుటులను జవ్వని నాధు ననుజ్ఞలేక యే

కొమ్మని యీఁగఁజెల్లునె యకుంఠిత చాతురి గల్గియుండినన్. 115

గీ. అని పలుక నెంత లేదామృగాక్షిమాట, వినకు మడుగుము వరమిత్తు విభుఁడుతనకు
నంతచనువిచ్చినాడన నవ్వఘూటిఁ, జాలుకు చులుకునఁ బాష్పాళిఁజూచెనపుడు. 116

చ. ఉరగవిభుండు లేచి కుధరోద్భవఁ గన్గొని యమ్మ మేదినీ
వరుఁడు ఋతధ్వజుండు భుజవైభవశాలి మదాలసాసతిం
బరిణయమాడునంచు నిజమందిరమం దిరవొందఁ జేసి త
త్తరుణి వయస్యఁ గుండల వితావితఁ గావక వంతఁగుందెడున్. 117

గీ. వారి నిద్దరి రప్పింపవలయు ననిన, గిరిజ, కానిమ్మనంగఁ దత్సరసిజాక్షి
కాని కుండల రావంచు గంగ పలుక, నభవుడిద్దరియందు మధ్యస్థుఁడగుచు. 118

గీ. మంచిదహిరాజ రెండునాళ్ళుంచుమించు, గాగఁ గుండల చనుదెంచు గాకయిప్పు
డమ్మదాలస వచ్చు నీవలుగుమనిన, నదియుపదివేలుగా నెంచి యాతఁడటఁగె. 119

ఉ. అంతటి లోననే యలమదాలస నిద్దురవోవ నయ్యుమా
కాంతుఁడు మాయచే నురగ కత్యగృహంబున నల్పనాతఁ డ
త్యంతముసంతసించి తనయాత్మజగా నురరీకరించి య
య్యింతిని గొల్వ వెవుద మృగేక్షణల న్నియమించి యత్తరిన్. 120

చ. తనయులఁ బిల్చి మీరు వనితామణి వచ్చిన మాటఁ దెల్పక
జ్జనపతిఁ దోడితెందనఁ బ్రసాదమటంచును వారలేగి గ్ర
క్కున నడిగంపుఁ జేడియలు కొందఱు గొల్వఁగ నున్న భూవరుం
గనిన నతండు నిండు కుతుకంబునఁ జేరువ నుంచి యిట్లనున్. 121

ఉ. ఇన్ని దినంబు లంబుజవనీశుఁడు చెందొనయిండ్లలోన ర
క్కన్న మదాళిఁ బద్మగృహకోటికిఁ బొమ్మని తీవరించు నం
తన్ననుఁ జేరవత్తువుగదా యొక యామము బోవుదాక రా
కున్న తెఱంగు మాకు విన యోగ్యము యేని వచింపుఁ డింపుగన్. 122

క. పరబల ఖండన మంత్రా, చరణమొ గృహకృత్యగత విచారమొ కాకో
వరపుత్రులార మీ, రిట కరుదేరక యుండ నాఁగినది యెయ్యదియో. 123

చ. అనుడు భుజంగరాజ సుతు లట్టివి యేవియులేవు లెండు మా
జనకుఁడు మీగుణంబువిని సంతసమంది మిముం గనుంగొనన్
మనమునఁ గోరి తాన పయనంబయినన్ వలదా యిలాబలా
రిపు దొడిఁ దెత్తుమంచు వివరించుటకై తడవుంటి మిత్తరిన్. 124

క. అతివినయఁ బలుకఁగరా, దో తెలియదు గాని శౌర్యధుర్యాహవసం
గాతముచే నీమన్ననఁ జేతందొడి తేరఁ బ్రబలినఁ జేసితి వనుఁడున్. 125
క. మాయూరె తా రావలెనా, యూయెడకే నరుగుదెంతు నాయిల్లనఁగా
నీ యిల్లనగా వేఱా, వోయఁగ రా విట్టులైన భువి సఖ్యంబుల్. 126
మ. అనుచుం గట్టికయింతి దేవర పరాకయ్యా పరాకంచు బో
రన మ్రోయన్ వలెవాటు కుప్పటి చెరం గల్లాడఁగాఁ జేఁగటా
రిని లోభాగము నూఁది నిల్వఁదగు వారి న్నిల్పఁగున్ మేలిపుం
దనపుం గద్దియ డిగ్గి నిల్చె సురగేంద్రత్వ్కు దివ్యస్ఫూరతిన్. 127
చ. నిలచి పరావనీప రథి నీరథి మంథనమందరాద్రి య
బ్బలి యుఁడొకండ పాప దొరపట్టులు తెన్నెఱిఁగించుమండఁగా
నలరుచుఁ నేఁగి కాంచె సికతాంచితతీరసమేతకేతకీ
తిలకగ చంచరీక సుదతీ కృత గీతిక గోమతీనదిన్. 128
చ. కనుఁగొని చిల్వరాచకవ గ్రక్కున నన్నదిఁ గ్రుంకఁ జేసి తో
డ్కొని చనఁ నేఁగి చూచె ఫణకోటి మణీఘృణి వేణి కోర్థ్వ దీ
పనికర భూత్రపాచరిత శౌగషకేళి విధూత రత్నరు
గ్జనిత నవస్మితానన భుజంగిక మొక్కపురంబు ముందరన్. 129
చ. అచటి వియోగిభోగి జలజాక్షులు మారుని వ్రాసి కోల్చునో
నచలితభక్తిఁ జందురిని యంపమెఱుంగమి మున్ వసుంధరా
రుచి గరుణావలోకులు పరుల్ చెలి నీ మొక మబ్జునంటిదన్
వచనము లంతలోఁ దలఁచి వ్రాయుదు రున్మకరాగ్ర వీక్షలై. 130
క. ఈకరణిఁ జూచి డిగు నా, భూకాంతున కొక్కయింపుఁ బొసమించెను ద
ర్వీకర నైశాకర రు, చ్యాకర ముక్తానుషక్త హర్మ్యతలంబుల్. 131
సీ. తీవయుయ్యెలలూఁగు పూవు బోఁడులవీఁగు కొప్పచీఁకఁటిఁ డాఁగు కోర్కియొకటి
నును పుట్ట చెండాడు వనితల యరవీడు జిలుగుపయ్యెదఁ గూడు చెలువ మొకటి
యలయించ నదలించు చెలుల జంకెనమించు బెళుకుచూపులముంచు బెడికి యొకటి
పూవుబంతులు రువ్వు పొలతుల తెలినవ్వు కలికి వెన్నెలఁ గ్రొవ్వు గనుటయొకటి
గాని మఱియేమి వలదని కంకణంబు, గట్టుకొని సల్పుపతి దృష్టిగ్రమ్మరించి
చలిది గట్టించి త్రిప్పె నిస్తుల సువస్తు, నవ్యసంతోషకరమగు నాగపురము. 132
వ. ఇటువలెఁ జూచుచుం జను నరేశకు శేశయబాణు చూడ్కి న

న్నిటమగుడించె భోగి పరిణీ తరుణీ ఫణ ధోరణీ నవా
ఘటిత మణీగణీ ఘనదకంప ఘృణీత వియన్నిశంగ మో
త్కట ఝుకిణీ.సరోజ మతికారి నమేరు పర్ణీర మారుతుల్. 133

క. అన్వనముఁ జేరి మన్నవు, జన్వనవున్ రాచకొమరుఁ జల్లనిమంచుం
దువ్వారల నిన్వటిల్లెడు, పువ్వుంబొదరింట నునిచి భుజగకుమారుల్. 134

క. ఇట నుండుము మేము నీవ, చ్చుట యురగేంద్రునకుఁ జెల్పి శోభనలీలా
ఘటనాపూర్వంబుగ ని, చ్చుటి కేతెంచెద మటంచుఁ జనుటయు నతఁడున్. 135

మ. వెలుఁగు ల్గాఁపగు మిన్నతీవియల కీవిన్ రాయు పన్నిటికా
ల్వాల తుంపుర్లకు మాగు గాఁబలెఁ జలద్వ్యాసంతికా నూన ని
ర్మల మారంపకణాళి జారి తనపై వ్రాలంగ రాయంచ లె
క్కలు ఝూడించినఁ గ్రమ్ము తెమ్మెరల రాకన్ హాయి మంచున్నెడన్. 136

చ. హడపము వీణ కిన్నెర హిమాంబువు నించిన గిండి చల్వపా
వడలుఁ గురంగనాభియు జవాదియుఁ దట్టుపునుంగు వీవనల్
ముడి విరు లద్దముల్ సురటులుం దెలిపంతపు దవ్వొసల్ ముసం
బడర ధరించి యూడిగపు టబ్బురపున్ వలిగుబ్బెతల్ దగన్. 137

సీ. జిగిచాలు దగుకీలు చిగురాకునను బ్రాఁకు కలికికోయిలలకుఁ గాలు పనుప
నెలగోవగలమోము తెలిపమ్మిఁగల తుమ్మెదలకు నమ్మిక కమ్మలలనరింప
నెఱకప్పఁగను కొప్పఁ నెరిమబ్బునకు నుబ్బ నెమలికిఁ ద్రోవబత్యములననుప
ననుమోవిపైకేవి మను బింబ నికురుంబములకేఁగు రాచిల్కకోళ్ళుబియ్య
లెనగవు డాలు కైదండ పూను దూపు, తళుకుచే మ్రొక్కఁగొనెడు ముత్యాలరెట్ట
పేట పాపటబొట్టు తుంపిళ్ళు గుజియ, నచటికేతెంచె నొకచకోరాయతాక్షి. 138

సీ. కావలిఁగనునింతి కానుకిచ్చినబంతిఁ గనుసన్న నొకకన్నె గైకొనంగ
దెలిమాపు గమి తాఁపిలుచు నిల్చిన యంతఁ బడతులిద్దరు బరాబరులు సేయ
నగుమోము జిగితమ్మి నిగుడు ఘర్మముగ్రమ్మి వంతుకై చెలువపావడలు దుడువ
తొలఁగు బంగరురంగు జిలుగు పయ్యెదకొంగు సకియ యొక్కతె చక్కసవపరింప
కట్టికమిటారి మొకరి చెల్కత్తెగములఁ, బొడఁగనఁగఁ జేయ బంగారుపొంతమొలుఁగు
టరిగె గుంపులనీడ నొయ్యారమొసఁగ, వచ్చి పుష్పాపచయకేళివాంఛ దేలి. 139

క. మడమఁబడు నిడుపవాలిక, జడ నడుమున జుట్టిపైట సరిగె చెరంగుల్
బెడఁగుఁ జనుదోయి పొడ లే, ర్పడ బిగియింపుచు ననుంగుఁ బడతులు గొల్వన్. 140

చ. చిలుకలలోన చిల్కలయి చెల్వపుటంచల లోననంచలై
తెలివిహంసంగు తీవియలఁ దీవియలై సరసంపుఁ బల్కులన్
గులుకునడల్ పసిండి తలుకుల్ గలమేనులు గానుపింపఁ జే
తుల కసివోనఁ దేనియలతో ననతోయములెల్ల గెల్తురన్. 141

సీ. కలిగొట్టుఁ జేరబో కలి గొట్టు సేయునీ బీరమేమిటికి జంబీరమదిగొ
సిందువారము తెనె సిందు వారములేని పైరుగాఁదేఁటి కింపై రుచించుఁ
జూతము పదరమ్మ చూతము మదనతీగానంబు లచ్చోట గావరావె
రమ్మ మారుని గుడారమ్మ మారు నిజమ్మ గుంపునోటుల గుజిగుంపులేల
యీరమా యీరమానీతి యీప్రసూన, వాసనల్ వాసనల్ వంకసందికొనఁగ
పాటలాపాటలాళిచేపడియె ననుచు మాటకే మాటకేమిలేమావివిరులు. 142

క. అని జవ్వను లవ్వలిఁ గ్రొ, వ్వునఁ బువ్వులు గోసి కడు దవుల్కొను నవ్వుల్
నన రువ్వులు కొంపరు మెచ్చనిచివ్వలు నివ్వటిల్లఁ జని యవ్వలనన్. 143

సీ. కంబముల్ గాన నిల్కడఁ గన్న పోఁక బోదియలపై నడిగాగ దీటుకొన్న
యలదీవ చాలు వాకిలి సొచ్చి లేమావి గుమురుల క్రీనీడఁగొప్పకెంపు
లలితంపు మెట్లఁ గేళాకూళికవ్వల జలయంత్రములవీఁగుచలువగాడ్పు
గదియంగఁ గలువ మేల్కట్టు పూవుల గప్పు సాంబ్రాణి దూపంపుజలపపాళి
నరసిఁ బురివిప్పఁజను నెమ్మి నాస గలుగు, దాని గాఁజేసికొనెడి చిత్తరువుబొమ్మ
చిలువచెలువంపు జడ గుంపు సొలపు నింప, నీఁడుగాననియొకచిన్ని మేఁడమీఁద.

క. చెలువైన పసిడిగద్దియఁ, గొలువై నలువంకఁ జెలువ గుంపులుగొలువన్.
బలువైఖరి పావడ నెల, తలు వైవఁగఁ గన్నెయున్నతఱినటమున్నన్. 145

శా. ఆజన్మస్థిర ధర్మకర్మ నిపుణుం, డౌరాజు రాచిల్క మే
త్తైజీ జోత్తేదొక పొంతకాఁడయి తనుం ద్రిప్పంగ నయ్యాంతి య
య్యోజన్ వచ్చుట గోలెఁ బూపొదలలో నున్నట్లువీక్షించి యా
రాజీవేక్షణ వెంటనంటఁ జని గారామార సౌధస్థలిన్.. 146

క. వలభిన్మణిగణగుంభిత, వలభిం దద్రుచి తమంబు వలఁగొని పొదువన్
జలదాచ్ఛాదితుఁడగుత, మ్మలదాయ యనంగ నిలిచి ముదితం జూడన్. 147

శా. ఏకైకాంగవిలోకనాకల నతుష్టైకాంతసామంత భా
వాకూతంబులు తద్విఘాత్రరచనా త్యాశ్చర్య గాఢాప్త మూ
ర్ధాకంపంబులుఁ దత్సమానకృత మానాధీన నానావని

శ్రీకంబుల్ మహిపావలోకములు నారీమాళిపై వ్రాలుచున్. 148

చ. అలికచ కావిమోవి బెడఁగానెడు తేనియ సోనవానలన్
నిలిచి శరీరకాంతి ఝరిణీ పరిణీ తము లై కుచాచలం
బులఁదప మాచరించుచును మున్ను వరోరువిలాసిరంభతో
గలసిన కొంతపో విభుముఖంబుఁ గనుణ్ నృపవీక్షణావలుల్. 149

క. మిన్నుకు చను గుబ్బగుబ్బలి, కొననుండియు గాఢనాభికూపంబునఁ గ్ర
క్కున దుమికి నెలవు మఱఁగనుఁ, గొనమి న్నృపుచూపు లుడ్డుకుడుము మవెసలెన్.

గీ. కలికిలేగాను నిలువెల్ల కల్లయగుట
వెస వద్రశ్యాంజనంబు సెవించెనేమొ
నెగడదటులయ్యుఁ బతిదృష్టి నెనుకఁ దొడఁగ
వెఱచువారలఁ గనుఁగొన్న వెంటఁ బడెరె. 151

క. ఈనటనఁ జూచి నివ్వెర, గానఁ బడెన్ రాజహంస గమనాదృతిచే
మానసము మానసముగా, నానరపతి యతిశయప్రియంబు దగంగన్. 152

సీ. శాబాసు నవచెండు జిగిఁ జెండు చనులొండు గబ్బిగుబ్బలిచాలు గెల్చుఁ జాలు
హాయిసరే నెఱిమించు నవలించుకనుమించు కమ్మపమ్ములమేలు గ్రుమ్మఁజాలు
చాగురే విరిపువ్వు సరిరవ్వ చిరునవ్వు తొగరాచ జిగిజాలుఁ ద్రోవఁజాలు
మాయురే యళిపెంపు మరపింపు నెరిగుంపు మెలినీలపుడాలు నేలజాలు
మెలుసంపంగి దండలు డీలుపఱచు, కెలునునుపూలతీగెల వ్రీలజాలు
వాలుగల డాలు దొరచేతి వాలుకలున, వాలుగాబోలుఁ దలఁప వీవాలుగంటి. 153

ఉ. అనికొని యాడి చేడియ నొయారపు రాశిని జేసినట్టి య
వ్వనజజుచేతికిం బిరుదు వైవఁగవచ్చుఁ గదయ్య దీనిద్రా
పున ముదమొందు కొందలిరు బొందళిపుందొర మాచు వారలన్.
వెనుకొని పూవుటంపరలఁ బెంపరలాడఁజేసి మన్నమానునే. 154

శా. ఓసేకా మునుపెన్నఁడో చెలియ చాయంజూచి నట్టయ్యెదున్
గాన న్వచ్చె మదాలసావయవ రేఖావైభవం బింత యే
లా! హామాన స మీలతాంగి పయి లీలాడోలికాకేళికా
శ్రీనైపుణ్యముఁ జూపఁగా హావణుఁ గాంచెం దద్గుణాలంబమై: 155

మ. వరభామాంగము మించుఁగా నితరముం బాటించకే మన్మనః
స్థిరహంసం బది మానసంబుగను రీతిన్ నాతి వీక్షింపుచోఁ

గరముత్సాహముఁ జెందిపొంగెదు నదేకాదా మహాచిత్రమై
యిరవొందెన్ మదినాకు నాకవెరగయ్యెంగంటివే యిప్పటన్. 156

క. వినవప్పుడే మదాలస, గానోప్పఁ జూమీ లతాంగి కాసుండినచోఁ
గానీ కాసుండు బలా, యీనిగనిగజిగులు గందుమే యొంగైనన్. 157

సీ. మోముచాయయె కాదు ముద్దుపల్కులలోని తటితీపు మెడగుల్కు దానివగయె
మోవి కావియ కాదు మతిపెంపు పెంపుతో నాను జంకెన మాపు దానివగయె
పలుసోయగమె కాదు పచ్చిదేరఁగ నాఁడు తరుణిపై బొమముడి దానివగయె
మోముచాయయె కాదు ముద్దుమాటకుఁ జెక్కులోనిండు లేనవ్వు దానివగయె
అన్నియును నాయెఁగా యీమృగాయతాక్షి, యదిగొ గూర్చున్న యుగ్రపలీలాంబుజంబు
వలని యొల్లమి మూర్కొన్న చెలువుదాని, వగయె కావలె బాపురే వనజజన్మ.

క. అని సమవస్తు నిరీక్షణ, మునసరిసేయంగ బుద్ధి పొడమితలఁచి యా
జనపతి రతివిపరిస్పృశ. మనమతిచంచలముగాఁగ మతియుందనలోన్. 159

గీ. ఇది మదాలస యగునేనియిచట కెట్టు, లఱుగుదెంచెనో దీనిప్రాణంబులైన
యల్లకుండల యిప్పుడే మయ్యెనొక్కొ, శిరికపఁ బాయునలసెనో విధికృతమున 160

సీ. అలనాఁడు మందరాహార్యకందర భాగమునఁ గుంపఁగాఁ బలాశనకులాగ్ర
జాతుమాయాతి విఖ్యాతు భీతామరవ్రాతుని పాతాళకేతుఁ గూల్చి
ప్రమదంబుతోఁ దేజిపైకిరమ్మన నాలుఁగడుగులు పిఱుదన నఱుగుదెంచి
యటునిల్చి మురిపెంపు టల్లికసిగ్గుతో గొరలు కొంకునఁ బైట కొంగునేల
నలమి యీకాంత వింతదైన్యంబు నెట్టి, కొనఁగ ననుఁ జూచి దానిఁ జూచిన నెఱింగి
వనితతోఁ గూడ దానినా వెనుకనుంచి, తోడితెచ్చితిఁ గాదె మత్పురమునకును. 161

ఉ. అంబరవీథిపైఁ గువలయాశ్వము మీరి లకోరి కోలవే
గంబునఁ బొవ వెన్ను వెనుకందగుదాని వశంబుగాక రాఁగ
గంబునదాని మోవిపలుగంటొనరింపక దానిపాలభా
గంబునఁ జిందులాఁడు నలకంబులు దీర్పక మోసపోదునే. 162

చ. విడివడియున్నవానన్ గగనవీథికి గుఱ్ఱము చౌకళించినన్
వడకుచు గబ్బిగుబ్బల మొనల్ వెసవెన్నున నాఁటి రొమ్మునన్
వెడలఁగ గోలతుంగ భయవిహ్వలమై ననుఁ గాగలింప న
ప్పడతి మదీయ వేగ రసభంగ మొనర్చె భయంబుఁ దెల్పుమన్. 163

సీ. ఎదురుకోనలెనందు నేతెంచు మున్నెవారలఁ జూచి పవ్వనవ్వుఁ బెరియగ

ద్వారలు వచ్చిరటంచుఁ దిరుగు ద్రోఁకక్రాళ్ళ నియోగు లొక్కొక్కచోట నొదిగి నిల్వ
నలయమాత్యులు నిల్చుటరసి పాఱులను గంచుకి ముక్కు మొకముఁ జూడక యెతలుమ
గట్టికవాని యాగ్రహవృత్తిఁ గని పౌరు లంతంత సన్నఁగ నణఁగుదేర
నభ్రయానంబు వీడి హయంబు పురముఁ, జేర నీనారి తిరిగి యాచెలువ నడుగ
యాదియు నానల్లఁ దెలిసి యిత్యధిపవర్య, కటకమని తెల్ప నతిగిలిగాడమున్న.

క. అటువంటి కూర్మికత్తియ, కుటిలాలక నెడసి నేమొకో యదివిధి సం
ఘటనము గావలె నీవలఁ, గటకట యీకార్యమెట్లు గావినఁ బడెనో. 165

క. అని పతితల్పపోయఁగ సిం, ఫున వీణియలందు గీతముల్ వడిఁ బలికిం
చినగతి వినఁబడె నిద్దఱ, వనితల యన్యోన్యకలహ వాచాప్రౌఢుల్. 166

సీ. చనవరివలె నెందుఁ జనెదు నడ్డములేక మాకును నొకయడ్డమా మృగాక్షి
యంతటి దొరసాని వగుదు వెవ్వతెవీవు, తెలియదే యింద్రునికొలువుదాన
నతనిఁ గొల్చిన వారలరయ నెంచరు లేరు వారిలో నెంచఁగ తారగా నె
యిటు నిల్వ మెవ్వతె నైన నేమి భయంబు నిలువనీరదు పోవనలయుమాకు
యెంత వేగిర కత్తెవే యింతికాన, మాముఁగు నగొల్వ వచ్చితి మోమిటారి
యేరిఁ బోలుదు కొలిచినవారిలోన, సుదతి యాకారగరిమంబు చూచి పల్కు. 167

క. అనుకలకలంబు చెవిఁబడఁ, గనుసన్న సె యవసరంపుఁ గల్కిమిటారిన్
వినిరమ్మని చెలిఁ బంపినఁ, బనివిని యదివచ్చి వినయపరవశయగుచున్. 168

చ. సముఖమువారిఁ ద్రోఁచి బురుసాపని చీరజరీచెరంగు వ
క్త్రియునకు మాటుసేయుచుఁ బరాకు లతాంగి సురేంద్రు కొల్వుబో
గముపఁట శేరుతార యనఁగా నులిఁగన్న మిటారి యెంతగ
ర్వమొ యిటు చొచ్చి రానచటి వాకిటి కావలి చెల్వ నిల్పెనన్. 169

క. వారల జగడపుమాటల, తీరిది వేఱేమిలేదు దేవి యనఁగఁగ
న్యారత్నంబును విస్మయ, మారంగను గొమ్మనిక్కమంతయు వినుచున్, 170

గీ. ఎదురుగానేఁగి యానెకా యచట నిలిచి యెంతవింతనటించితి విందువదన
చాలురావక్కయనుచుఁ గెంగేలుఁ బట్టి, తోడుకొని పోయి బంగారు మేడమీఁద.

వ. కలప మలందుచో నొలుకు కస్తురి చిందులచేత ఘుమ్మనన్.
వలపు నెఱుంగు బంగరు తివాసి కుయిన్ దగు నొక్క రంగుకే
ళ్పలువు పరంగిలాగి జిగిచొక్కపుఁ గద్దిగ మీఁద నిద్దరుల్
దలగడఁ జేతులూఁది చిఱునవ్వులతో నసియించు యున్నెడన్. 172

గీ. రాజముఖి కొంతవడికి దారావధూటి, సొగసు నెమ్మోముఁ దప్పక చూచి పేర్మి
నువిద నీ వెంత కొంచక త్తెవె జయంతు, గాపుఁ జేసిన గరితవు కావె నీవు. 178

క. అనిపల్కి నందులకుఁ బ, క్కనఁ దారయు నవ్వ నచట హరజూటవనీ
వనితామర లోకధునీ, వినుత ఘనీభూత రుచుల వెన్నెల గుటిసెన్. 174

ఉ. ఆననజాక్షి యంత దివిజాంగన కేలు దెమల్చియో నెకా
యావిధమేమొ లెస్స విననైతి పరాకున మున్ను నీకథల్
నీవె నచింపఁగా వినవలెన్ వివరింపుమటన్న నేమితే
దే; వినవే యటంచు నది తెల్పఁదొడంగె నుదంతమంతయున్. 175

చ. కమలదళేక్షణా యమరకాంత్తు జయంతుఁడు నేను గూడియుం
టిమి కద నాఁడు వాని నెఱినీటుల వెక్కుడ వాని వింతయం
దములకు వాని యిచ్చకపుఁ దల్కులకున్ మఱి వాని మేనిడాల్
కొమరున కేను మేలువడి గుత్తకు నిచ్చితి నేమి చెప్పుదున్. 176

సీ. ఇంద్రుకల్పైదుట నే నృత్య మాడెడు వేళ బుడుతలచే నాకు ముడుపులంపు
అమ్మతో నొక కేని నలుక గడింపుచు నెటులనో సాయింట నేపసింమ
తోఁడితిలోత్త మాదులు వచ్చిపాడఁగన్న నను౹జూచి కనుగీఁటి నవ్వఁజూడు
నెవ్వరు వినిపించి రేనియు వినఁట్టి మనవి నే తెల్పినంతనె ఘటించు
బ్రొద్దుపోకకుఁ గస్తూరి బొట్టుఁ బెట్టి, కీలుజడయల్లి సురతావిపూలు జుట్టి
సొగసుఁ జేసి యొగాదిగఁజూచి సిగ్గు, మురిపెమును బొందు ననుఁజేరి ముద్దు వెట్టి. 177

చ. సవసవఁ గానెఱింగి తనుజాతుఁడు నేనును నుండఁ గొల్వులో
దివిజవిభుండు లెరగవుఁ దెచ్చికొనున్ శచియల్కఁ జూడఁ గై
తవమునఁ బిల్వనంపి నను దప్పకజూచుచు సొమ్ములెల్ల మ
క్కువనొసఁగుం చురుక్కురని కోపలిఁజంకెనచే నదల్చుచున్. 178

క. ఈకరణి న్నాతోడిదె, లోకంబైయుండ నేను లోనగుచుఁ బురీ
రాకేందు వదనలాకవ, నీకడ ననుకొనఁగ నతఁడె నే నైయుంటిన్. 189

సీ. పనియుండి యొడఁబాసి పని రాకయున్న నే బిలువ నంపింతు నెచ్చెలులచేత
పసిడి యొవ్వలె హత్తుకొనునె వీని నటంమి వెంట నే బుడుతల వేగఁబనుతు
నతని నెవ్వరు దూరనాడిన వారితోఁ జలపట్టి పట్టివాదులకుఁ బోదు
రతిపారవశ్యత నతఁడొనర్చిన మోవిగంటి పిమ్మట నొవ్వఁగా నపల్తు
వాను నవ్వుచు నిటికె నచ్చె నేని ప్రేమ దట్టింప, నే వెంగేరి యుంచు

రిచ్చవడుమోముతోఁ జేర వచ్చెనేని, గుండెఝగ్గున నేమనుకొందు నబల. 180

చ. వలచుట జాతిలోనఁ దలవంపగు నే కద యింకఁ దాఁచఁగా
గలిగెడి దేమి నానసుపుకాంక్షను దొల్లిటి వారి వీధిలో
వలఁ గనినంత వెచ్చనగుబాటున కోరిచి యన్నదమ్ముల౯
బిలిచి వరించి బిల్వ వలపించెఁ జుమీ యతఁడంబుజాననా. 181

గీ. అట్లు వలపించి లోనయ్యె నంచుఁ దెలిసి, తరుమ కానల్లు పెట్టి మాయిరుగుపొరుగు
చెలులతోనైన ముచ్చటఁ బలుక నీక, త్రాడు గట్టిన వాని చందాన నేలె. 182

సీ. పలుక నియ్యడు కమ్మవలపు హెచ్చిన నాసవములు దెచ్చిన యింద్రపనితోడ
జూడ నీడొక వేళ జోగునకై వచ్చి మేలు దెల్పెడు జోగురాలి నైన
గూడఁగానీడు కొక్కోకంబు చదువుకోఁ జేరు వేలుపు రాచ చిన్నపడుచు
సరసమాడఁగనీడు వరుసఁదప్పక తెచ్చి విరులిచ్చు పుష్పలావికలతోడ
అకట యేమందు తల్లి యిల్లాలికైనఁ నెపగలదు గాని వానిలోనడచు గాని
కుబుసు పోకడ నేని వేటొక్కదారి, మిసుక కూడదు మేడదు మేరగాక. 183

సీ. తారానఘాటి బందాకోరుగాఁ జేసె మనజయంతుఁడె జాణయనెడు వారు
నదిగాక మోహింపఁ దలఁచి బాటునఁ నేలుకొనుటకై యట్లున్నదనెడువారు
దీనికేమాయెనే వానిఁగాక మఱెవ్వరిని బిల్వఁబట్ట చూడు మనెడువారు
నది బుంతవాని మాయలకు లోగునె యెంపరిని జక్కఁ బెట్టునో యనెడువారు
వనుమ నచ్చర నెచ్చెలు లాడుకొంగ్ర, నిగళముల తోడ మదహస్తి నిగుడు పగిది
వెంటఁ గావలి మాష్టీలు వేగిరింప, భూధరారాతి నగరికిఁ బోవు వేళ. 184

కం. అతఁడెంత యెంచినను సం, మతమై మదిఁ దోచుఁగాని మాటి యితరవిటా
యతనానావిధలోక, స్థితి గొంపల మొంప వలపు చెడ్డది సుమ్మా. 185

చ. అడకువగాని పేరిమి జయంతుని పట్టున నొక్కతీరుగాఁ
నడతునె కాని మున్ను నెర నమ్మిన నెచ్చెలి కాంద్రునచ్చినా
కడపయ మెట్టిరేనిఁ జరకాపడె నిత్తు విరుల్ దుకూలముల్
విడెములు నాడెఁ గాగ నను వేఁడక మున్న ప్రియంబుఁ జేసెదు౯. 186

క. మిన్నకతెవీయుసఖులే, కన్నియగాపలెనటన్నఁ గానీదాని౯
చిన్నారి నగవు మాపుఁ, సన్నసె రప్పించి కూర్తు సమ్మపమొసవ౯. 187

సీ. ఒరపుగా విరుతతో నెరికొప్ప ఘుటుయింతు నదిమానగిల్లశిమాల్లికొంగు
గిలుచు గున్మడి గాజానామము నిర్తు నదిమాని డిల్ల బొట్టనఘరింతు

వలిపన్నుఁదోయి గొప్పు పండగీలింతు నదిమాని ముత్యాల హారముంతు
మినుకు పైకపు ప్రాతపని చీరఁ గట్టెదాల్తు నదిమాని తెలిచల్వ యలవరింతు
రవిక బిగియింతు నదియును నవలవైచి, కుంకుమపుఁబూత చిమ చిమఁగొనెడుదిన్ని
పచ్చికొనగోటితాఁకులు రచ్చసేయ, గుబ్బయరగానరాఁ బైటకొంగువైతు. 188

చ. వినుమిటులుండఁగాఁ దిమిరవేణి కుబేరుఁడు కమ్మ పంపఁగా
దివ ఁరి చీటులందు గడిదేరు జయంతుని వర్తమానముల్
వినినలకూబరుం డదిర వేలుపు తేని కుమారునిన్ ముపం
బెనయఁ గనింత సేసెనిది యెంతటిదో యని విస్మయంబునన్. 189

సీ. తిరుగఁడే కొన్నాళ్లు సరసీతిలోత్తమా పుంభావ సంభోగములకుఁ జొచ్చి
మెలఁగఁడే కొన్నాళ్లు చిత్రసేనాకంతు పారావతారావ పటిమఁ దగిలి
నవసఁడే కొన్నాళ్లు నవ మేనకాధరాధర సుధాపాన విస్ఫురణ కలరి
మెలఁగడే కొన్నాళ్లు కలితోర్వశీవశీ కరుణాకరోక్తి వైఖరికి మెచ్చి
కొరలి దరగంటి దొరసూతి కేళులందుఁ, జొచ్చిచూపక మానినచోటుగలదె
నన్నుఁబలె యోర్తుపైఁబడియున్నవాఁడె, సుకరముగ మేలునడెనె వాడొకతెకేని.

గీ. చదివికొన్నాఁడు మదనశాస్త్రంబులెల్లఁ, దెలిసికొన్నాఁడు వెలమిటారుల బెడంగు
కొసరు వగలెల్ల నటువంటి కోడెకాని, వలచి వలపించుకొనియె నే వనరుహాక్షి.

సీ. అతఁడొంటి కల్లంత నరుదేరఁ దావచ్చి మించుచూపుల నె తేలించునేమొ
యతఁడు కీల్జడకేల నదిమిన మే నోసరించి కోపమున గద్దించునేమొ
యతఁడించుక పెనంగి యలయఁ దానదలించి మించి పైకొని పచారించునేమొ
యతఁడు చక్కెర మోవి యానఁ దా గుల్కుపెల్లించి బిగ్గిలఁ గౌగలించునేమొ
బెడఁగు మొనపంట నగమాకు మడుపులిచ్చి, కొసరుమాటల మటియును గూడ నెచ్చ
రించి యాతని కాసపుట్టించునేమొ, బాల సురతాంతమందు బాగాలొసంగి 192

క. ఇదిగంటివి యీవరకున్, మదనక్రీడారహస్య మతకోవిదయై
ముదమునఁ దేలింపు మనను, చదురాలై యిపుడు చాల ఔక యొనర్చెన్. 193

సీ. నేవచ్చువేళఁ దానింట నుండకపోయి పొరుగింట నిరుగింటఁ బ్రొద్దు గడపు
వలవాడు నీచుట్టు మరుటెంచె ననిన నేమారియొలే వచ్చుఁ గాకంచు బిగియు
నిలలేక స్వయముగాఁ బిలువఁబోయినఁగాని బెదరించు నిదిగొ వచ్చెదనటంచు
వలసినప్పుడువచ్చి యలిగియున్నట్టి నే పలికించుదాక పవ్వళించి నిల్చు
నంతటను నేనె పైటకొంగలమి బలిమి, సెజ్జపై సార్చి యలకలచిక్కుఁదీర్చి

క్రొమ్మొక్కచు నదల్చి నునుపోకముడివదల్చి, కరఁగఁ జేసిన యటుమీఁదఁ గౌగలించు.

చ. పరిపరిరీతులం బ్రసవ బాణునికేళి యొనర్చు తొంటి నై
పుణి నెర పారుతంపుర్గొవగానఁబడం దలయెత్తి నామనో
హర దవునీవ యంటి నవురాయను నంతటి పారవశ్యముం
బొరయుదు నున్నఁగంచుఁ గను మోడ్చుట లేదిపు డెంచుకేనియున్. 195

క. నెనరైన దాఁకిటుపలె, గనరైనను వీడ చూచెఁ గడుమాలిమిచే
దనరంగ స్మృతులు నెయ్యొప, పనవనెయతి పరిచయావనజ్ఞాయనఁగన్ 196

గీ. దీనిపొగరార్చ నెరనేర్చు దిట్టతనము, మురువు హారువును గల జగన్మోహనాంగి
లేమగా యంమ దివిని గాలింతునేఁడు, కలిగెఁ గాతార నవకాంతి దళితతార. 197

చ. అని చెలికాండ్రతోడ నతఁడాడిన ముచ్చటలెల్ల వారునన్
గనుఁగొనివచ్చి యిచ్చకముగా వినిపించిన నెంత మాట చ
క్కని జనరాలు రంభ యదిగాక జయంతుఁడు తామునుండు వ
త్తన కిదిమేర తామెరుగరాయని చీటిని బుచ్చిపంపుదున్. 198

ఉ. అంతట నొక్కనాఁడల ధనాధిపుఁ డశ్వము వాగె నెక్కసిన్
రంతులు మీర నెక్కి పెనురౌతన జోడన చెల్వఁ జూపుచుం
బంతము మీర వీధుల దుమారము రేఁగ సవారిఁ జేసి ప్రా
ద్దెంతయు నెక్కఁగా నడుమ యించుక మేశ్రమంబుపూనఁగన్. 199

చ. హరిగెలవీడ వేత్రధరు లయ్యెడ నామములుగ్గడించి హే
చ్చరికె యొనర్ప క్రొమ్మొక్క భటజాలము వీడ్కొని యాస్యపద్మముం
బరిజనులంపపుంజలువ బావడలందుదునంగ నాత్మముం
దిరమున కేగి యందు నొక తిన్నని కెంపుల తిన్నెనిల్చుచున్. 200

ఉ. జెట్టులు చేరిలేత విడి చెందొవ్రవాతరుమాలువున్ సిగం
జుట్టి యులందుకుంకుమపుపోఁకల బంగరుతీగెరంగుని
ట్టట్టన నీని జందెము భుజాగ్రమునం బదనైచి నీతక్కృతుల్
వట్టముగాఁగ వింతవగలన్ మెయిమర్దన సేయునత్తరిన్. 201

చ. చెలువపు వెన్నతోఁ జలిదిచిక్కముఖున్ మెడద్రాఁడు చీఁకటుల్
గులికెడు వీలిదట్టిపొరలోపల కమ్మచెరంగు వెన్నునం
దొలకెడు నెత్తి జొట్టు తెలిదుప్పటి వీనుల మాణికంపు నా
గుల పదగల్ రహింపఁ దగనొక్కొండగు యొంటరి బోయఁడుదలిన్. 202

గీ. వచ్చి యనఘాయ కువలయాశ్వక్షితీంద్రుఁ, డల్లపాతాళకేతుఁ గీటడఁచె ననుచు
నచటికరుగుమనుండి సురాధినేత, మిమ్ముఁ రమ్మనియెడి యుత్తరమ్ము పనిచె. 203

క. అని వినిపించు కుబేరుని, కని చెంద్రిక మీఁదఁ బ్రాసి యందు శిఖావే
సిన కమ్మఁ గద్దె చేరువ, నునిచినఁ జూచుకొని చుట్టి యున్ముఖుఁడగుచున్. 204

సీ. హరినీలములమేడ యవలకెంపుల సజ్జ కడమకట్టఁగ సుడుగర యొసంగి
పెరఁ బోట వడిదాచిపెట్టిన నవనిధానములు దేవాప్తసంఘములఁ బనిచి
కారుకు లెత్తి చక్కఁగఁ జేయుఁడఁ జైత్రరథమని తగు భటప్రతతిఁ బనిచి
యరయమిచే డొక్కలంటి పెట్టుకయున్న యిభకోటులకు మేపులిడ ఘటించి
పుడమిఁ బాతాళకేతుండు గడసినపుడె, నిత్యముగ నిల్చె నలకాధిపత్యమను మ
ననిమిషాధీశ్వరుని చెంతకనుపఁదలఁచి పుత్రుఁ బిలుమన్న నూడిగరపుభటులపుడు.

గీ. తోడి యక్షకుమారుల తోడఁ గోడి, పడవగాడవలఁ బడి యర్థపతిసుతుండు
గాడమైల శలాయష్టి కాకివన్నె, మొవలుగాఁగల కుక్కుటంబులను దెచ్చి 206

ఉ. పట్టెపు జుట్టునిక్క మెడ బాగునఁ జివ్వనయారె పొంకమున్
రెట్టల బల్మి నెమ్మిఁ బురణించిన యీకల జోకులున్ దగల్
గొట్టక యుండ మేపు పలుకోయపుమందులు గల్గు పుంజుఁ జే
పట్టి గ్రహంబు వెన్కఁగనుపట్టఁగ నల్లలు దీసి యంతటన్. 207

గీ. ఎదుటిదానిని విడుమంచు హెచ్చరించి. యతఁడు తేను వేగిరింప మల్లాడికొనుచుఁ
గినిసి యొండొంటిఁ బిట్టుదాకించి యీసు, బోడమ రెంటెనిగదియించి విడుచుటయును.

వ. అప్పుడనిర్వార గర్వధామంబులగు నత్తామ్రచూడ సార్వభౌమంబు లతి రూక్ష వీక్షా పరంపరలఁ జూరం జూరంజూచి పవరంజుకొని జుంజురించిన మెడలు నిగుడించుకొని సాటిలేని యూనునం గాటియ్యక తిరుపులుగట్టిన యురవుడదిరుగుచు నింపుసొంపుల గుంపులు గొని నిజవిజయపరాజయంబులు గోరుచు నొకళ్లొకళ్ళ త్రొక్కళ్ళఁ బోడము జగడంబుల జరాలుమనంగటాకులు దుముకొని పెద్దలు వారింపం దేరి యచ్చటికింజేరి ముంచుకొను కొంచెపుగాండ్రు పెడమోము వెట్టినటెంక వెంటనుట్టినడుమ గోడి నెత్తికొను పోవుచు నెట్టికొనిదగలు తొట్టినం బట్టి యీకలూడమడ వెడలించి పన్నీటితేటల రెట్టలనుం జలువ పుట్టించిన కట్టుకంబట్టి తప్పించుకొని యొండొంటి నంటి నొప్పించుచు నేవమీరి గోతమయుంగ పోరుగనా మాన భంగకరణాది కారణారవ సిగ్నిద్ర చరణాయుధలోకపట్టభద్ర గెలిచితివనుచు నుతింపుచుఁ బండె వన్నెపొవడలునై చుచు మచ్చరంబున నిరుపాగును నెచ్చరించి

న నిలిచి తన్నుఁ బోయి నెనఁగు వీరకుమారుని కుక్కుట కంఠీరవంబు వెనుక నడని
కేడించి చుట్టుకొని చురుక్కునం జుట్టు నొక్కినఁ గ్రక్కున నది లేవనీకించి యె
దిరి చరణాయుధంబునకు నడ్డంబుగా నడచి యారె విరుగంపన్నిన నంజక యక్షకుం
జకుని పుంజు బిరబిరంజుట్టి కట్టలోపలంపలసొనిపి గిలిగింతలుగొనినం బ్రతిపక్షియు
నెగిరి తప్పించుకొని గుప్పున నవ్వలం గుప్పించి యెదురై యులికి కరము వంగురిన
నలకూబరుని కోడియు సమంచరయంబునం గ్రిందికిఁ జగ్గి నెత్తురు జొత్తిల్లఁ గుత్తుక
కఱచి వెనుకకు మ్రొగ్గి యీడిగిలంబడిననరాతియు మెడ ముడివిడిపించుకొని త
రిమిన గ్రమ్మికొను చెమ్మటనపయు మున్నెయోడెనుచు నెల్లవారలు గొల్లుగొల్లున
నవ్వుచు నెన్నుకొనం గిన్నరరాజకుమారుని చరణాయుధంబు సేవదేరి యడియాస
లం వన్నికొని వమ్ము నభియాతినలయించి సిలువంబడునెడం జేరి పారిపో
వం వన్నిన. 209

గీ. కేరితోడఁ దట్టికొని బిట్టుకేక వైచి, మీసములు దీటి యెదిరికిరోస మొదవ
డవిణ వాయింపఁ జేయుచు డాసి పుంజు, నట్టె మాచుచు నున్నట్టి యతనిఁ గాంచి.

చ. ఉడిగపువారు చేరి సమయోచిత మేతగఁ దెల్పసుద్దులే
నుడువుచు నౌగదా యని కనుంగొన దేవర సంతరించు సె
క్కుడువగపుంజుతోడ నొకకోడి యెదుర్చెనె యంచుఁ జెంతకుం
వఁజని యయ్యగారు పిలువంబనుపం బని వింటి మంచనన్. 211

సీ. ఒక్కఁడు చెంపకై యొరఁగుపువ్వులతోడి దసిలీరుమాలు వందముగఁ జుట్ట
జేరి యొక్కండయ్యగారిచ్చుకట్టు వర్గములకు ముల్లెలు గైకొనంగ
నొక్కండు దరహాసమొదవంగ నేటికుక్కుటము కేడించిన గొడవఁ దెల్ప
నొక్కండు రంభాపయోజాక్షి పడవగెల్చినమాట వినిసంతసించుననఁగ
నలిగి తండ్రికిఁ బ్రణమిల్లి యతఁడుకమ్మ, నచ్చుటలు దెల్పి తేజీదు వాలి నోలి
నలసియున్నాడ నీవేగు మనుచు ననుప, నగుమొగంబున నీయని నగరువెడలి. 212

సీ. పానిపటాణి తేజిని ముందరనిల్పి సామి యటంచు సలాముసేయ
మావటీఁడు గజోత్తమముఁ దెచ్చి యంకుశంబు దనర్చుకేలితో మ్రొక్కు వేయ
సారథి రథముకన్ చాయనుఁ బోనిచ్చి యటునిల్పివచ్చి జోహారుసేయ
దాకాధినాథు డందళము ముందరనిల్పి తమిసపాత్తులతోడ దండమొసఁగ
పావలటు మీటి కొల్లాయి బండిరొక్కి, దురదురన రంభ యింటికినరిగితనదు
పలయన మెటించి సమ్మవసదనిదాని, గుస్తరించుచు ననిపించుకొని యుతండు. 213

వ. స్ఫురితవిభాసమానమగు పుష్పకనామ విమానమెక్కి ని
ర్జరతతి తోడ నేఁగి దితిజక్షణ శిక్షణ దక్షరూక్షభా
స్వరశర సాంద్రగుణాన్వితి చంద్రనుతించు సురేంద్రు వెంబడిం
దరిగి శుభాకరంబగు తదీయపురంబును జేరి యుండులన్. 214

క. అల యదితి విప్రపూజలు, సలుపంగను గొనఁగఁ బాకశాసనుఁడుతనున్
నిలుపఁగ నలుపానించిన, చెలువొందెడు విడిదిలో వసించెనతండున్. 215

గీ. అనముదాలస తారామృగాంకవదన, తెల్లముగ మీఁది కతలెల్లఁ దెలుపు మనిమె
ననిన జైమిని మునియా విహంగములను, నంతరకథావిధం బెట్టిదని యడిగిన. 216

అశ్వాశాంతపద్యములు

శా. సంధ్యాతాండవ చండ ఖండపరశుస్ఫాయ జ్జటా మండలీ
సంధ్యాహిండితగాంగ భంగజ మిథస్సంఘర్ష పుంజీకృతా
వంధ్యారావ ఘుమం ఘుమోన్నతి సప్తగ్రావజ్ఞాల పుణ్యాకృతీ
వింధ్యక్ష్మాధర కూట కోటి విచరద్విద్వేషి యోషిత్తతీ. 217

క. అమిత ప్రతాప తాపని. సమదాన విభావిభాన జన్మాకారా
నుతగోత్ర గోత్రభిష్టుత, హిమకరనిభకీర్తికాండ హిమకరగండా. 218

మాలిని. ధరణిపకులసోమా, దర్పితారాతిభీమా పరిహృతకవిభీమా భానుసంకాశ ధామా
సరసకవనభోజా సాధు సంతానభూజా, మురరిపునుతతేజా మూర్తిమాంబాతనూజా.

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయాభరణ నారాయణభూపాలతనూభవ శతగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మానసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్రకాశ్యపగోత్రపవిత్ర జాతివార్తికవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

సమాప్తము.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీకర నవనము తిమ్మధ, రాకాముకగర్భజలధిరాకాచంద్రా
లోకనుత దానగుణ సం, ధాకర్ణసమాన నారణ నరేంద్రమణీ. 1

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
నమ్మదాలసతో మనోహర సుధా, విధానధాన వచోరీతిఁ దారపలికె. 2

వ. అవ్విధంబున నమరావతీపురంబుఁ జేరి నలకూబరుండు. 3

మ. తననీటుల్ మెఱయించు జేన పొడవుఁ దాల్మింటి యందంపుఁ గుం
దనపుంబల్కులు గుమ్మరించు చిరుసానాకత్తి చిమ్ముం గళిం
బున గోరొత్తుల పేరి యారజపు సొమ్ముల్ మోవిపైఁ గెంపు ని
గ్గను మీసంబులు దిద్దినాడికొను జగ్గుల్ మీర నావీథులన్. 4

సీ. చూచి దిగ్గన లేచు సుదతిఁ గూర్చుండవే యనుచోట మొగమున నలరుకులుకు
రంభ సేమము వేఁడు రమణీమణి మొగంబుఁ జూచుచో నవ్వులో సోలయు హొయలు
నెదురుగాఁ జనుదెంచు నింతి మ్రొక్కులనందికొను చోటఁ జూపులోఁగులుకుసొగసు
కనియంపలము డిగ్గు పనిఁ తో బరిహాస మాడుచో మాటలో నందగింపు
బుడత లందిచ్చు తేలనాకు మడుపుపంట, నందికొనునీటు నుడువులో నారజంపు
చిత్తరపుపాట రొమ్ములో బిగువు సొగడ, నేఁగునాకారి వెంటనయ్యెమ్మెకాఁడు. 5

ఉ. చక్కదనాలకేమి నెఱజాణవునే కద తప్పుగాదు లే
కొక్కల రంభ భాగ్యము కడింది సుమీ యిటువంటినాయకున్
దక్కఁ బెనంగెఁ జూడు మనినం బిగువెత్తెదు నీకొరకోసమా
యొక్కఁడిదో యటంచుఁ గలహింతురు నాథులతోడ నచ్చరల్. 6

చ. అలిగెదుతీరు వేడికొను నందముఁ జొందికలోని పొరువా
పలుకుల భేదముల్ సురతబంధములుంగళలంటు వైఖరుల్
వలపులు రేఁచు నేర్చు సరవాదులతో వివదించు కట్టుఁగొంగు
లముడివీడ నచ్చరలు గుంపయి పొంచు వినన్ ముదంబునన్. 7

వ. వెలుపలిరచ్చ సొక్కయెడ వేలుపుసానికి సన్నకానిఁం

గలహాము కర్గైనేని జతనంబునఁ జేరఁగవచ్చి రోసపుం
బలుకుల వాదు రేపి శిగపట్లకు దగ్గరఁ జేసి క్రొవ్వునం
గలకల నవ్వువాఁడు చపుకట్లసియాడ రమాలు వీడఁగన్. 8

సీ. సంగీత మేళముప్పొంగఁ దేజీనెక్కి కంప మంటుచు రవగాలు చూపు
పగటుపావలు మెట్టి బట్లు కైవారముల్ జోడింప హరిగెల నీడకేగు
విచ్చుకత్తులవారు వెంటరా సంపలంబును నిబ్బరంబుగాఁ బోవనిచ్చు
దేగను బూని మాష్టీని సుద్దులుచెప్పి కొనుచు సెబ్బెలికాండ్రఁ గూడి యరుగు
పికిలిపిట్టల కోళ్లాటఁ బెట్టి చూచు, దిట్టతనమునఁ జెలుసు పందెంబు లాడు
డీకొనఁగఁ జేసి యనికిఁ బొట్టేళ్ళవిడుచు, రంభ చుట్టంబు వైభవపార్థివమున. 9

సీ. అమ్మకచెల్ల చోద్యముగాక నామీఁద మనసు పుట్టునె వానికను మృగాక్షి
యెన్ని మాయలు గుత్తకున్న దానిదొరంగి యసల మాటాడునే యనులతాంగి
కాక మరేమి రంభాకాంతతోడి కీర్యాన కెవ్వతె యోర్చు ననువధూటి
అనువుకాదయి తన యక్కరదీరిన నటికే చనుగదా యను మిటారి
యౌరి గుజగుజలాడుచు నాత్మవిటులు, కొసరుఁబుక్కలతోఁ గుచ్చిగుచ్చియడుగ
నెమిలేదని మాటి సారేందువదన, లాతఁబడిగింప నిజగృహాభ్యంతరముల. 10

ఉ. నంటున నొక్కవేళ సురనాథకుమారుని దోడికొంచు మా
యింటికి వచ్చి సిగ్గుపడి యేఁ జన నానలువెట్టి పిల్చి క్రేఁ
గంటనె నన్నుఁజూచి యరుగుంగద యేమిటికో యతండు చొ
క్కంటఁగ మోవి నొక్కికొని యాసల యూచు నొయారమేర్పడన్. 11

ఉ. అంతట మేళవించిన యొయారపుతంబుర చేతికిచ్చి యే
వింత పదంబుఁ బాడఁ జదివేల విధంబుల మెచ్చికొంచు మే
మింతటఁ బోయి రానలపదే యని దుప్పటిఁ దెచ్చి కప్పనోఁ
గొంత కరంబుగిరుఁ గొనగోర ననున్ నను మేను జమ్మనన్. 12

క. అది మొదలుగ నితరసుధా, హృదయంబులఁ దన్నునిలువ నీయనికతనన్
మదనుఁడు నామదిలోపల, సుదతీమణి తనబలంబుఁ జూపందొడఁగెన్. 13

క. నానాటఁ బాటలాధర, యేనాటలు పాట లుడిగి యినుమడికోర్కుల్
లోనాటఁగఁ ద్రిమూస, ధ్యానాట మనోంబు జాత్తనె వర్తిలుచుండె. 14

చ. కలికితనంబుఁ జేసి నయగారము మీఱ జయంత యేమిరా
పలుకవు వింతచో మనసు బారనో యేమిటఁ బ్రొద్దుపోదురా

యల నలకూబరుం బిలువఁ బంపర యంచును బిల్వఁ బంచి సొం
పులఁ గడకంటిచూపులనె ముచ్చట తీరఁగఁ జూతు నాతనిన్. 15

ఉ. జవ్వని యించుకే మొగము చాటున నుండఁగ వేర నూతి యా
దవ్వులనుండి నాపెదవి తప్పక కన్గొన నే నెఱింగి లో
నువ్విలులూర ముద్దుమొగి యూరక తాఁబయలాని సందుకే
నవ్వఁగఁ దానునవ్వి సురనాథకుమారునిఁ బిల్తునాయనున్. 16

సీ. వానిఁ దొయ్యారంపుఁ బావలు తెప్పించి నిబ్బంపుఁ జనుదోయిఁ జేర్చుకొందు
ప్రేవఁ దప్పక చూచి శివిగా వాఁడంత ననుఁ జూడఁ జూపు గ్రక్కున మరల్తు
వానిపైఁ బద్యమెవ్వరు లేనివేళఁ బాంచాల శయ్యఁ బాసంగఁ జదివికొందుఁ
బరులతో నర్మోక్తి పలుక నే నెఱుఁగి లేనగవుతో వానినెమ్మొగముఁ జూతు
మఱియు నొక్కొక్క వేళ సుమాళి మొదవఁ, బరిమళంబుల బాగాలు పలకనుంచి
నే నొసంగఁగఁ గొంకిన దాని కరణిఁ, బ్రియునిచేతనె వానికిప్పింతునమ్మ. 17

చ. అలికచ జోలి తప్పనటు లయ్యెడు నాదువికార మంతయున్
దెలుపఁగ వచ్చెనన్ వినఁగదే మఱియంతట నొక్క నాఁడు నె
చ్చెలులు మొఱంగి కేళిగృహసీమ జయంతుఁడు లేనివేళ గు
బ్బలపయిఁ బైటజారఁ బువుపాన్పు పయింబడి నెమ్మనంబునన్. 18

సీ. ఇదియేమి చోద్యము మదిలో వితావితా నలకూబరుని మీఁద నాకుఁ బ్రేమ
దోర కుమారుండును దురుసు కటారిగాఁ డీ జయంతుఁడు బాయనీఁడు నన్ను
వాఁడైన మఱిఁ గొంచెకాఁడు మాష్టిని జోకలు జూపఁదగు సగకాఁడు కాని
యందఱిలో మున్నె యగడౌట చాలదే యింక గొహోరు వాదేల తఃకు
నేటికి గొహోరు తనకు నాకేల వెఱవ, నౌర యిల్లాలనా వారివారికరణి
కంటికింపైన వానితోఁ గలసి మెలఁగ, నన్నుఁ గన్నాఁడు మావారి నాయకుఁడు. 19

ఉ. ఒక్కటి రంభ యేమను నొకోయని లోఁగుట యంతె కాక నా
కెక్కుడి యాజ్ఞ యాసరసిజేక్షణకైనఁ బనేమి యెమ్మెకా
డొక్కఁతె సొమ్ముగా నిలుచునే యది యేలిక సానియే యిదే
మక్కట యైన దాని నిలయంబున నుండఁగ హత్తుకొంటినో. 20

ఉ. అందులకేమి యప్పటికి నైనటు లయ్యెడుఁ గాని నేఁడు వా
రందరు గానకుండఁగ ధనాధిపపుత్రునిఁ దెచ్చి కూర్చు వా
రెందు మఱెవ్వఁ డెట్టి పని యెవ్వరితో నెఱిగింతుఁ గూడ దీ

యంపము లెస్స యంచొక యుపాయముఁ గాంచి సునిశ్చయంబుగన్. 21

ఉ. అంగజసన్నిభుండగు ధనాధిప సూతికిఁ దార ప్రొక్కి చే
యాంగల విన్నపంబు మదనాతుర నైతి మదీయమందిర
ప్రాంగణ వృక్షవాటికి రయంబున రావలె రాకయున్న నీ
యంగన నైన రంభ పవమాన యటంచొకచీటి వ్రాయుచున్. 22

గీ. ఒక్కసంపంగి బంతిలోఁ జెక్కి వింత, యందమిది లెస్స చూచి కొమ్మని కుబేర
పుత్రునకు నిచ్చిరమ్మన్న బోఁటి పైఁట, బొదివికొని ముద్దునడలతో బోవునపుడు. 23

ఉ. చెక్కిటఁ జేయిఁ జేర్చి ననుఁ జెందెడు కోర్కుల నూడిగంపు వా
డొక్కడుఁ దాను నుండి యతఁడో చెలి రమ్మనరేంద్రనందనుం
డెక్కడనుండెఁ దార యిపుడేమి యొనర్చుచు నున్నదంచు పె
న్మక్కువ నాదరించి బహుమానము సేయఁగ డాయ నేఁగుచున్. 24

గీ. అయ్య మాబావ తమయస్వయాచరించు, విష్ణుపూజలకటిగ నెవ్వేళ రాడు.
వనితయీబంతి మీ చెంత కనిచె వింత, చెలువు సూర్పంగ గలదని చేతికొసఁగ. 25

చ. కనఁగొని మోవిఁగోగ్రతి మొగంబునఁ జేర్చుచుఁ బల్చకుం బలెం
గనుఁగవఁ దార్చుచుం జెలికిఁ గ్రప్పు వీడె మొసంగి పంచి యి
చ్చిన తమిచెందు విచ్చి యటఁ జెక్కిన చీటిపత్రిని చూచి యే
మని కొనియాడెనో తెలియు దంతట నిచ్చలు నేను గ్రక్కునన్. 26

ఉ. ఇంతకు నచ్చెనో యతని కీపనికిన్ మనసొగ్గదో శచీ
కాంతుని యొద్దకీ యలుకు గాంచునో చూతమటంచు వెంటనే
కాంతయు రాక యుండఁ దిరుగందిరుగం గనుఁగొంచు మద్వన
ప్రాంతముఁ జేరి యందొక లతాంత నికుంజముఁ జేరబోయినన్. 27

క. మొలవంక పెద్దకత్తియు, చెలువగు చేలమ్ము ధట్టి చెరగులు ఖురసా
తళుకు రుమాలువు మించఁగ, నలకూబరుఁ దద్గృహంబునం గనుఁగొంటిన్. 28

గీ. అప్పుడేమందు నాదు సిగ్గమ్మలార, వెనుకడుగు గాఁగఁ దలవంచికొనఁగఁ జేసె
కాంచి వాఁడును నిలువుగఁ గౌగలింపఁ, బొంగి పైఁబడితిని బైడిబొమ్మవోలె. 29

మ. అకృతానందనివాస దీనవచనం బప్రాప్త చేష్టావిధా
నకమజ్ఞాత నఖక్షతాంకుర మసందష్టాధరోష్ఠంబ వే
తకపోతారవ మప్రయుక్త గురు బంధప్రౌఢిమం బైన ద
ర్పక జన్యంబున గేస్తురాల నయితిం బ్రావీణ్య హైన్యంబునన్. 30

చ. విడువని కౌఁగిలింత పురివిచ్చని మచ్చిక తన్పులేని సం
దడి కొసవింత చూపు మరునాటికి రమ్మని మ్రొక్కు తోడి త్రో
క్కుడు వగ మాట నీటొలయు గూడని నెమ్మది గల్గి యొక్క కై
వడిఁ జెడఁ బాసి యింటికిని వచ్చితి నాతఁడు నేఁగునంతటన్. 31

క. దినదినమున్ వనమున ముం, దనజనముం గను మొరంగి ధనరాట్సుతుతోఁ
ఘనరాగము దనరారఁగ, ననరాశిక్రీడ నోలలాడుచు నుందున్. 32

ఉ. అక్కడ యిదేమొ కాని తెలియం బడదాతఁడు వీథివెంట బల్
టక్కులతోడ రాఁ బొదిగిటన్ నిలువంబడి తొంగి చూచుచో
దక్కిన చేష్టలున్న వెకదా మఱి యెక్కడనుండి వచ్చనో
పక్కన వచ్చునమ్మ చలపాది మిటారపు నవ్వుతోక్కటన్. 33

క. తనువు జయంతుని పక్కన్, మనసా ధనరాజవరకుమారుని చెంతన్.
జొనుపుదుఁ గోరకపశనా, ననపసెనాజోదు దురమునం బెనఁగు నెడన్. 34

సీ. చెలరేఁగి పలరాచ పెలుపుల పెనుకతల్ వినిపించునప్పు డూకొనెడుదారి
ఎటుఁ బోయి తన నిట్టి యొడకంచుఁ బొసగింపఁ బోవు గోఁ దడఁబడుబొంకుమాట
ద్రేకఁటి యలుక కల్పించి మంచముకోఁడు గౌఁగలించుచో కమ్మగాని వింత
యల్లయా చెలిమంచిదని మెచ్చుచోఁ కోపగించక మైకొలుగాంచు సేర్పు
నించువిలుకాని జగడాన నెంతతడవు, చాలువనుపల్కు నిన్నాళ్ళసరణిరాజ
రాజతనుజాతుఁ దలపకూరకయ యుంటఁ, దెలిసి దేవేంద్రసుతుడు సందియముఁ జెందె.

గీ. అంత నచ్చట రంభామృగాయతాక్షి, యేమొ నలకూబరుం డఁటి యిటవు కొనియె
నౌర యింటికిఁ గమ్మను మరుకెమ్మ, యంపఁ డొంతటి దొరతనంబనుచుఁ బలికె. 36

సీ. విసనింపుగా మేళవించి యుంచినయట్టి యల్లకీణియ యుంచి నట్లె యుండ
వెరబొంత గొనెనవేసి మూసినయట్టి యరలపెట్టియ మూసినట్టె యుండ
నెటికగాఁ బెట్టి దండెమ్ము మీఁద వైచిన యంగదట్టము వైచినట్లె యుండ
నెరపుగా నూరి గిన్నియల నించినయట్టి యరిదికుంకుమ నించినట్లె యుండ
నెందుపై నిచ్చలేక యేమేమొ తలఁచు, కొనుచుఁ జెలులను జంకించుకొనుచు జిలుక
కొసరుమాటకుఁ గట్టిగాఁ గసరుకొనుచుఁ, దాళఁగూడనివింత విరాళి యొత్తె. 37

గీ. చికిలిలోపలనే చీకుచిటుకుమన్నఁ గనకననహూయు బకదారి కవలకడన
మరుని వెరలించు మల్లంటు విరులకడనఁ, బసుకయిలునాని విరహతాపంబుబూని. 38

సీ. నీనాయకుఁడు నవచ్చెనేయన్న విసువుగా నతఁడేమిటికి వచ్చునమ్మ యనుచు

సొలసినమదిగో వచ్చునటన్నఁ బోలి వాఁడిటువచ్చి యెంత రాకెంతయనుచు
రాఁకున్నవాని గోరకుమన్న నయ్యెఁబో నవ్వానిఁ గోరనాకేల యనుచు
యదివచ్చెననలేచి యందరావానఁ జిక్కను బిల్వవచ్చితినటంచు
చెలుల కాత్మీయవిరహంబు తెలియనీక, మాటిమాటికి నిలిచిన చోట నిలువ
కాలతా తన్వి మది జాలిమాలికొనుచు, నతనికడకేగు తమి నున్నయవసరమున. 39

సీ. కైటభాదినిశాట ఝూట ఖండనపాట వాటోప కరు విూఁది పాటలవర
రాజతాచల రాజ రాజహంస విరాజి, తంబగు తనుకాంతి యోజమెరయ
తోయజినీ ప్రాణనాయకరుచి ధాయ కాయతంబగు జటా చ్ఛాయ వెలయ
సామజ ఘనసారసోమ కల్పకభూమ ధామకంబగు నక్షదామ మొఱయ
ఆలములు లేమి డొక్కవెన్నంటికొనఁగ, దెలివిగలకన్నుఁదోయి గుంటలుపడంగ
బొంచికొని జెట్టిమాట లాలించుకొనుచు, నచ్చటికి వచ్చె వేలుపు గచ్చకాఁడు. 40

గీ. వచ్చి యచ్చరప్రోయాల వచ్చివెనుక, మ్రొక్కుడువుగాని కొమ్మనీముద్దునగని
యొద్దనుండినదని వీణె యొరగులోని, చీటివడి నిచ్చి చనిన నచ్చెరువుదోఁప. 41

క. అది చదివి కొంతసేపా, మదవతి నివ్వెరఁగుకతన మ్రూన్పడి మఱియుం
జదివికొని యదిర తారా, మదిరేక్షణ కింతభోగమా కావలెనే. 42

సీ. మఱచెనో సంగీత మర్మకర్మములు నావలన నొక్కొకవేళఁ దెలిసికొనుట
యెఱుఁగదో తాను నాయింటికి వచ్చి నేనీదాన జుమ్మి మన్నించు మనుట
కానదో యూర్వసీ కాంతకుఁ దనకు వాఁడిచ్చిన నేను వహించుకొనుట
తలఁపదో సురరాజు కొలువులోఁదన పాటవినిపించుమని నన్ను వేఁడికొనుట
యేటికీపని తనచెల్మి వీటిపోవ, నిన్నఁగదవమ్మ వింతపన్నియలవంచు
సురటు లంతలఁ బల్లటీ జోడులనిపె, నింతలోనన యీగర్వమేల వచ్చె. 43

సీ. దేవేంద్రుఁ గనఁ బోవునోవాని చెంగటఁ జెలుల నమ్మక దాని నిలిపిపోవు
వాఁడునేనును వింతపగలఁ గూడిన పొందికల దారి దానితోఁ బలికికొందు
దీని నేటికి నిందుఁ దెచ్చితి వన వానిదిక్కు వీక్షించి గద్దించి నైతు
వాఁడు నామది మెచ్చవలసి తెచ్చినమంచికానుకల్ వెసదాఁచి దానికిత్తుఁ
గపట మింతేనిఁ దెలియదుకనుక మేక, వన్నెపులియయి యుందురమ్మనఁగనిల్లు
నైకొనుట గానలేక యాకాపురాలఁ, గారవింతునె నమ్మినే వీరినైతి. 44

గీ. అప్పుడేవాని బావ బావనుచు మేర, మీరినడువంగఁ గని మందమేలమనుచు
నోర్చుకొని యుంటిఁగాక యీయుత్పలాక్షి, గురువులకు బొమ్మవెట్టుటయరయనైతి.

గీ. ఇపుడు నైతము దానిపై నీకు లేదు, నమ్మికరయఁగాని యాతంపనాల తపసి
కడుపు సాకంగవలసి యాశరణిఁ జేటి, నేసుగినియంగ గల్పించె నేమొకాని. 46

మ. అకటా కాదిది తారద్రావాలవును జామ్మకన్నె యావన్నె కా
నికిఁదానంపిన దేమొచీటి మతివానిం జూడఁగాఁబోయి యా
సికులాగ్రేసరుఁ డేమరించి వడిదీనిం గైకొనం బోలుఁగా
నుకగాఁ దెమ్మని కానిచో నతఁడు నవ్వం జోకగాఁ జూచునే. 47

శా. ఔనే తార శబాసు మెచ్చవలె నాహా నీగుణం బింకిటన్
వానిం జూచిన నీవు నిన్నుఁ గనుఁగొన్నట్ వానికిన్ శోకసం
ధానంబొందఁగఁ జేసినప్పుడుగదా, నా కూచి లేకున్నచో
నీ వేరంభవె యచ్చరల్ వొగడఁగా, నీ పేరునం బిల్వవే. 48

క. అని నిశ్చయించి రోషం, బినుమడిగాఁ జేటియిచ్చి యేమేమో మం
తనమాడి పొమ్మపొమ్మని, తనబోటిం బనుపఁ ఘనపదస్ఫుటగతిరైయె. 49

చ. అది చనుదెంచి నందన వనావనిఁ జప్పుడు కాకయుండఁ గం
పొదవిన చూడ్కితోఁ బరిజనోత్కరముం జడ మల్లి చూచుచున్
గుడిగొన మాటి గాగఁ గనుఁ గొంచు మెఱుంగుల నంట వెంట బె
ట్టిదముగ గుప్తతంపము పడిం బడ వేయు జయంతు చెంతకున్. 50

గీ. చేరి మారంభ పనిచె నీచీటిఁ జూచి, కొమ్ము నీవంటివానికిఁ గొదవగాద
యాట దానికి నింతమత్తా యిదేటి, మోహమయ్యె యటంచునమ్మదిత వలుక. 51

క. ఆచీటిఁ జూచి వేలుపు రాచూలి మెఱుఁగు కలకరాఁ జేటి దసన్
జూచి వినుమింతె విటులకు, మీచెల్లికిన్ జూడు నేఁడు మెచ్చనుటెంతున్. 52

గీ. అనిగిఱుకుఁ దిరిగి యయ్యమరనాథ, పుత్రుఁడందటి నిండ్లకుఁ బోవబనిచి
నురగ దురదుర నాయింటి కరుగుదెంచి, యేమిచెప్పదుఁబొవరింటికేగుదెంచె. 53

మ. అపుడే గ్రావ్విరులందిడి యాయ ధనరాజాపత్య మచ్చంపు ని
ష్కృప్రుఁ ద్రేమన్ జడయల్ల నేమడు పాసంగం బట్టి చేన్జోక్కి
రుపులో నిచ్చినఁ గాని యుల్లసని మారోమ్మైన నేనంతఁ బ
ల్కుపరాకింద మటంచు మర్లయుసగం గోపంబు దీపింపఁగన్. 54

క. ఔనన్నా నరకూబర కానీమన్నా యటంచు గ్రక్కునఁ దిరిగన్
దానుంజనె నర్థేంద్రజుఁ. డేనుక్ భయమొదవనింటి కేగితిసంతన్. 55

క నూరెలను నిద్రజుఁడు కో, లారికమందిన నతండు లలితోల్లాసం

వారంగఁ గొనవడినా యీరీతియు మంచిదని ప్రియంబునఁ బలికెన్.

సీ. ముడిపువ్వుటొత్తులు మూఁడువేళలఁ దెచ్చియిచ్చువారలయిష్టమెల్ల గలిగెఁ
జనువులో దారికట్టును మొనకట్టును దెలుపు వారల మనువులు ఫలించె
నింత మాత్రమునకు నీవేల కేబూనికొనియెదవనివారి కోర్కులాడవె
కైపంట వింతగా గైసేయు నూడిగంబుల వారి యాప్తవిస్ఫురణమించె
జార దాతలరాయ బ్రహ్మయు వసెను, వారికెల్లను ధనములవ్వారియయ్యె
నొంటిపోట్లాట తత్తరంబునన మేని, వాంఛయుంజక వర్తించు వారివలన. 56

సీ. బొక్కసంబుల బీగములు దెచ్చి సొమ్ములు వెట్టి యెత్తినరీతి వెచ్చబెట్టి
గెలిచిన నొసఁగా తలఁప వేఁలొకమైన పయ యుంచుఁడనుచుఁ బెద్దలకుఁ దెలిపి
వడిరోసమెత్తి పైఁ బడకెచ్చరించి చెంగట నిల్వుఁడని నేస్తకాండ్రఁబలికి
చెల్లుగా మనసువచ్చిన పదార్థములెల్ల నరత వ్రతీరంగ ననుభవించి
యోర్వఁ ద్దరు తమలోన యొవనికొక్క, యీ చెలి యటంచుమదిలోన హెచ్చరించె
పొగలపెట్టెలు నునుధట్టిపొరల వరల, తెల్లవారక మును బయల్ దేరుటయును. 57

వ. అప్పటత్త్యాశ్చర్య చర్యాధుర్యంబగు నక్కార్యంబు ఆరణు విని కిన్నరులాలించి విద్యాధరులు చెవినిడి కిన్నరులాకర్ణించి వెరగుపడం దదాప్త పరంపరానువాక్యంబుల నెక్కడెక్కడ యని తత్తరంబునఁ బరువెత్తువారును నేమేమి యని యడిగిన వి స్తరింపక జయంతెల కూబరులంట యనుచుం బనుచు వారును తారనిమిత్తంబున నెంత పుట్టెంగంటిరే యెంత గయ్యాళి యనుచుం జనువారును నింద్రనందనునకు బందా కోరైన యీరాజనదన కుబేరకుమారునకు లోనైన యప్పుడే వివాదంబు సిద్ధంబను వారును వెలకొమ్మలమనంబులునమ్మవచ్చునే యనుచు నవ్వువారును నట్టి యెడంబు ట్టిన రోసంబులు వారింపనెవ్వరి తరంబనుచుఁ దమ యేలికలకు నెప్పటి సమాచారం బులప్పటికిఁ జీటులువ్రాయుచుఁ గ్రక్కునంజనవలెఁ జుమ్మీ యనుచు వేగులవారి నెచ్చరించుచుఁ బోవు నియోగులును ఘొల్లునఁ గేకలువైచి కేరుచుఁ జంగునఁ దా టుచు నేఁడుగదా వేఁడుక చూడఁ గలిగెఁ గదా యనుచు గమకించు కోడెకాం డ్రును గాయంబులు గట్టుటకు మంచసంచులు భుజంబుల వ్రేలాఁడ బొజ్జలదరంజ ను వేలుపు వెజ్జులును చేటికావిదిత తదీయవృత్తాంతంబు విని యమ్మక్క యీచక్క ని వారలకెక్కడ నుండి వచ్చెనే యనుచు మేడలెక్కి కనుంగొను నవరోధగిరి ప యోధరులును గన్నంగని యెంతసిగ్గరివి తలయెత్తవే కంగనాచియనుచు మాటలు పాడుచువారును నింక మీఁదముసిపెంబులు చెల్లునే యనుమదలఁ బంకించు న

చ్చరమెఋంగు బోడులును నైయమరావతీపురంబు వారంపఋను సంపడింబడఁ బురం దరుండు హెగ్గడికత్తియల వలనవిని డిగ్గన లేచి శచీమత్తకాశిని దుఃఖాయత్త చిత్తంబుతో నచ్చటికి నత్తునను చుఁపత్తరింప బొమముడితో నతిరూక్షంబగు వీక్షణంబున నిలువరించి నగరు వెలువడి తమకంబునఁ బైటికిం జనుచెంచెనంత నంతయు విని యఖిలదిక్పాలకులును బ్రహ్మాదిదేవతలు నేతెంచిరట్టియెడ. 58

సీ. మనకేమి పని మాచికొని యుంప వీవేమి యనఁబోకుమీ యనియనుసరించి
నీపున్నె మిచ్చట నీపగ్గె నెరయించి బోరు దీర్ఘ మంచుఁ బొందుగలచి
మనచేతఁ గాదు వీరిని శాంతుల నొనర్ప నూరకుండెపమంచు నొద్దనిలచి
నానోటి కడికి విఘ్నముఁ జేసినపుడె శపింతుఁ జుమ్మీయని బెదరఁ జేసి
వారి వైరంబుఁ బురికొల్పఁ జేరి నారదుండు వీణగవిశనను దొలఁగఁ జేసి
మెట్లుతపఁబడఁ దుఘుకుగా మేళవించి, నిలువవారిద్దరును రణోన్ముఖులైన. 59

క. హరిహయుఁడుఁ గుబేరుఁడు ని, ద్దరునొగి నన్నలువ యపగుఁ దమ్ముల బ్రాలన్
గరుణించి సకలదేవో, త్కరములతో నతఁడు నిలచి తన్మధ్యమునన్. 60

గీ వలపనిన వారిలో దుస్సినైచి నట్టి, కైగువులజూచి బలికె నే కన్మొరంగ
నొరుల వైతురెయంచు నొందొడ్డికొనుచు, నవునెకప యంచునతఁడుండు నవ్వసరమున

శా. అయ్యా కావరె యాడుదాన నబలన్ హా యెవ్వరింగాననా
కుయ్యాలింపరె నన్ను నెత్తికొని దిక్కుల్ చూచుచుంబారెడిన్
దయ్యం బీతని నెవ్వరేని నిఃఖర్గ ప్రోద్యదుగ్రాగ్నికిం
ధాయ్యంజేయక యాడుదీవెనలఁ బొంపం లేరె నేత్రముక్కొదన్ 62

క. అని యెడు నాడుమొరల్ విని, వనజాఁ డిది తాళకేతు వర్తన మరయన్
మునుదేవ గురుఁడుశపియిం, చినచందము నిట్టిదనుచుఁ జింతించునెడన్. 63

క. ధనరాజసుతుజయంతుం, గనుఁగొని యాచాయ వచ్చు కరివ్యాధుని బ్రే
లునఁ జూపి వీని నిద్దరు, దునుముఁడు పొందనినఁ జండదోర్దండులునై. 64

క. డేగ వెరచూపు నిగుడెడు, వేగంబున నిగుడు దనుజ వీరుని బుజముల్
ప్రోగువడఁ బంచికొనుచువి, భాగించిరి లేనువుతోడఁ బాసిచనంగన్. 65

వ. అంతే

సీ. నిగనిగనిగని పెన్నెరిగెంపు ముడివీడి తనదీర్ఘ రీతి యందతికి దెలుప
నపరుపాటునఁ జూచు చదురు చూపులవల్లఁ గలువ వసంతంబు గలయఁజల్ల
నుసుగక గుండెయుఁ బడఁబడమనుటఁ గెంపుల దంపఁ జనుఁదోయి పుటము లెత్త

గడ గడ మను మేను గలిగెఁ దోడుగ నంచు ననియాడు కాను సంతసము జెంద
పీడుపర్యోద వసివాళ్ళువాఁడు మోము, నడుగు దడఁబాటు నెమ్మెనఁ బొడము చెమట
మెఱయ రక్కసుచే వీడి మీనదయన, యచ్చరలగుంపుఁ జేరంగ ననుసరించె. 67

గీ. అంత దేవతలెల్ల జయంతధనద, పుత్రకులనొక్కటిగఁ జేసి పొంకపఱచి
నెలవులకు నేగఁ జాలు నానింపతప్పి, ననుచు నేదానిఁ దోడ్కొని యరుగుదెంచి.

క. నాయింటనుంచి మఱి యా, తోయజముఖి తనకునాఁడుఁ దోడుగఁ జెలిమిం
జేయుచునుండఁగ నొకనాఁ, డాయమ ననుఁజూచి వికసితాననయగుచున్. 69

సీ. వినవమ్మ కుండల యనుదాన నలవిభావసుకుమారిక మదాలసయు నేను
గ్రీడింపఁ బాతాళకేతుండు గొనిపోయి మందరభూధరంబందు నిల్ప
నటకేఁ గువలయాశ్వాధీశుఁ డేతెంచి దనుజేంద్రు ఘోరయుద్ధమునఁ ద్రుంచి
మముఁ దోడికొనిపోవ మఱివానియనుజుండు తాళకేతుఁడు మహోత్తాలలీల
మాయచే మమ్ముఁ దోకొనిపోయి మేరు, మందిరములందునునుప నమ్మందగమన
గాన నొకనాఁటిరాత్రి నక్కాంతఁ దలఁచి, తలఁచి పొగులుచునున్న నద్దనుజుఁ డేఁగి.

గీ. వెనుకవచ్చిన నీవేగు మనుచు దాని, మున్ను గానంపఁ బోలు నీవన్నెలాఁడి
మోసపోయిన నిదియును మొరఁగి పోవు, నను మనొకయాగ్రహముఁ దెచ్చుకొనియతండు.

క. వేఱొకతావున నుండం, గోరికిమై నన్ను నెత్తికొని చనుదేఱన్
మీరల్ చూడఁగ నైనది, మీ కెఱుఁగుదు రింక నేల మీదటివార్తల్. 72

క. నాకత యిత్తెఱఁగయ్యెన్, వ్యాకులమున నింత కమ్మదాలస నెటకుం
దోకొనిపోయె నొ దను జా, నీకంబులచేత నెంత నెగులొందునొకో. 73

చ. తనువులె రెండుగాని వనితా మఱి ప్రాణములొక్కటమ్మ మా
కని పలుకంగ సిగ్గుదళుకయ్యెడు నట్టిప్రియాళిఁ బాసి యీ
యనువునఁ బ్రాణముల్ నిలిపినట్టి కఠంబున దానిఁ జూడ కుం
డిన నిమిషంబు తాళఁగలనే! మఱియెచ్చటికేని నేగెదన్. 74

గీ. అనిన నూరార్చి యవ్వార్త నరసివత్తు, నుండుమని దాని నాయింట నునిచి యేను
బుడమిపై డిగ్గివచ్చితో నడుమఁగంటె, నారదుని చేత నీను చందంబు లెల్ల. 75

క. విని యిచ్చటి కరుదెంచితి, మనముచ్చట లెల్లఁ దీరె మనకుండలనుం
గొనివచ్చెద నని తారా, వనజేక్షణ చనియె నిజనివాసంబునకున్. 76

ఉ. ఆసమయంబునం దొక పయస్విని చలత్కబరీవినిర్గళ
త్కుసుమపుంజముల్ వరణకింజను జాడల రాలి మరుఁడా

యాసముతో వశీకృతికినై రజమెత్తఁగఁ బూజవెంబడిం
జేసిన రీతి మించి యతిచిత్రజవంబున వచ్చిమచ్చికన్. 77

క. అక్క ఋతధ్వజుఁ డట యతఁ, డిక్కడికే తెంచెనఁట ఫణీశ్వరుఁ డతనిం
గ్రక్కున నెదుర్కొనంజనె, ఢక్కాపటుపటహతమ్మటధ్వనులాలయన్. 78

క. నగరికిఁ జని కెంపులపని సొగసులుగల మేడయెక్కి చూతమె యనినన్
మగువలిగమిన్నయరిగెన్, మొగమలరం జేటికాసమూహము గొలువన్. 79

ఉ. అంత భుజంగపుంగవుఁ డుదారతురంగశతాంగకోటితో
దంతిఘటాఘటాగ్రబహుధావిగళన్మదధార మార్గసీ
మాంతరమందు జల్లు కలయంపులకుం బునరుక్తి నింపన
త్యంతముదంతరంగుల నిజాత్మజులం గనుఁగొంచు వచ్చినన్. 80

గీ. అచట మున్నె తరుచ్ఛాయ నాశ్రయించి
యున్న యానరలోకమాన్యుండు నప్పు
డెమరుగాఁ జని తోడ్కొని యేఁగి యచట
నుచితకృత్యంబు నడుప నయ్యురగ విభుఁడు. 81

గీ. లేచి నిలుచున్న మంత్రులఁ జూచి రాజు, గారి గుణకథనంబు లవ్వారిగాఁగఁ
దెలుప విన్నందులకు మేము పిలువనంపి, నపుడె వచ్చినయందుకు ననుగుణంబు. 82

క. అని సన్నుతించి విడిదికిఁ జనుఁడెంచని కుంభినీంద్రజంభారిం దో
డ్కొని చని యట నలుపా నిం, డినరయొక గేహమున విడిది నియమించె వెసన్. 83

చ. అతనికి నమ్మదాలస యుదారకథాభ్యుదయంబుఁ దెల్పి యో
క్షితివర పెండ్లి యిచ్చుటనె చేయుతలంపున నిన్నుఁ బిల్వఁబం
చితినని సంబరం బొదవఁజేసి ఫణీంద్రుఁడు పట్టనం బలం
కృతముగఁ జేయఁబంచె బహుకేతి ముహూర్తము నిశ్చయించుచున్. 84

క. అంతఁ గుండలఁ దోడ్కొని యరుగుదెంచి, తార యంతయు విని మోదపారిరాశి
మగ్నయై తద్వివాహసంభ్రమముఁ జూచు, తలఁపు బొడమిన నచ్చోటనిలిచెనంత.

క. ఘలమి నల చిలువరాజ్ఞే, చెలిచెల్వఁడు పెండ్లికొడుకు సింగారింపన్
జెలులను బనిచిన ననిచిన, తలఁపుల వారరిగి వస్తుతతు లింపొసఁగన్. 86

చ. పనిహరువుం బెనంగొనిన బంగరునిద్దఁపుఁ బెంజిపీఁటపై
జనపతి నుంచి యొక్క యెలజవ్వని మేల్ బురుసా రుమాలు గుం
డనపు మెఱుఁగుపైఁ గవఁగఁ దాయెతు చేర్పుల నిండఁ దావి కు

మ్మను విరిపువ్వుబొత్తుల నొయ్యారముగా సవరించు నంతటన్. 87

మ. తళుకుం బాపటబొట్టు దంతమున నృత్యంబాడు నాసామణిం
బలె నర్తించు సరంబురీతి నటనప్రావీణ్యముం జూపు గు
బ్బల హస్తద్వయ కంకణధ్వనుల సెబాసంచు మెచ్చం దమిం
దలయంటెం దరళాక్షి యొక్కతె ధరానాథాన్వయస్వామికిన్. 88

క. ముందుగ నిగ్గులనీలము, లొందింపక చిక్కువడక యుండ న్నెఱులన్
గండపుటటక లిడియె నొక, యందపునెఱవన్నెలాఁడి యన్నరపతికిన్. 89

మ. జలముల్ తెచ్చినపైఁడిబిందియల మెచ్చంబోని ఘర్మాంబుకం
దళపుం జన్నులమిన్న లీయ లతలానందమ్మునం దేనెసో
నలుచంచన్ నెలువొందు తుమ్మెదలనన్ రాజిల్లఁగాఁ బెన్నెఱుల్
జలకం బార్చిరి కొందఱిందుముఖు లాసర్వంసహానేతకున్. 90

చ. చలువలొసంగి వేడుక పొసంగ మెఱుంగుపరంగిపీఁట న
న్నెలఁతలు రాచ కేమగని నిల్పి కురుల్ తడియార్చి గోరులం
గలయఁగ దువ్వుచున్ హొయలుగా సిగవైచి మెఱుంగుముత్యమున్
గులికెడు బాసికంబు దగఁగట్టి రుమాలువు గట్టిరంతటన్. 91

గీ. కలికియొక్కతె పెట్టె చౌకట్లు పెట్టె, ముదితయొక్కతె నీలంపుమురువు నిలిపె
రమణియొక్కతె పచ్చతురాయమర్చెఁ, గాంతయొక్కతె తెలిపతకంబులిడియె. 92

క. ఈరీతిఁ జెలులు నృపుసిం, గారించి యనంతభుజగకాంతుపనుపునం
దార మొదలైన వారొ, య్యారింగైసేయ విస్ఫురానందమునన్. 93

వ. భుజంగపుంగవుండభంగురత్వరాయత్తచిత్తంబుతో బడిబడిం బనుపఁ బుడిబుడిం
జనుదెంచి యమాత్యులు ముహూర్తకాలం బాసన్నం బయ్యెనంచుఁ విన్నవించిన ప్ర
సన్నవదనంబుతోఁ జిన్నివెన్నెలతో సరిమన్నెకం బుప్పళించు కప్పురంబులతోడి
విడియంబు లొసఁగి గద్దియ డిగ్గి ముద్దియలొసంగు కైదండఁ గొని విడిదివెలువడి
యుద్దండగండమదధారావిభ్రమద్భ్రమరీ మండలంబగు వేదండంబు నెక్కి వామ
హస్తంబునం బ్రశస్తమణిగణోత్కీర్ణంబగు నంకుశంబునం గుంభంబులూఁది వెనుకం
దగునూడిగంపుఁ జేడియ లందియిచ్చు పావడకుం దెలనాకుమడుపులకుం జాచు ద
క్షిణకరంబునం బొసంగు నుంగరంబులం జెలంగు మగటాల డాలు పరిచారకులపై
వెలిపావడలతో వీడఁజోడాడ నిజప్రకల్పితతరంగతురంగమోన్నిద్రుండగుటకు
మెచ్చి తరణియనిపినకిరణసహస్రంబులనం బెంపుఁగను కరదీపనికాయంబులు త

లతలనం బ్రతిఫలించి గజాంబుధిరాజపుత్రికారాత్రికంబు సవరింపంగాం బరఁగె నా
రు దీప ప్రతాపాంకురంబులనం బరఁగు బురుసలతోఁ గుఱ్ఱంబులపైఁ గిఱుగు నాటఁగ
కరిగమనల వలయాకారపరిభ్రమచ్ఛిరోమణినికాయంబులకు సంగడీలై తురంగ
లింప గంగదుత్తుంగధర్మ్యహార్మ్యంగనావికీర్ణలాజాసమాజంబులు భానుకన్యాతం
బులగు ముత్తెంపుఁ దలఁబ్రాలునకు స్మారకంబులై రకంబుఁ జూప వింతకోపుల
నాఁడు వెలచేడియల మైసిరియొసం దళుకుతళుక్కనం బిక్కటిల్లిన వెన్నెల లీ
క్షీణమణిగవాక్షరంబుల వలనం జూడు నవరోధగిరి పయోధరల మొగంబుల ముత్తు
బట్టబయలు చేయ సర్వసన్నాహంబు మెఱసి యరుగుదెంచిన కువలయాశ్వునశ్వత
రోరగేశ్వరుం డెదుర్కొని నీరాజనాద్యుపచారంబులు నడిపించి తోడ్కొని చని
వివాహవేదికాంతరంబున సుఖసమాసీనుం జేసిన యనంతరమున. 94

చ. వరుస మెఱుంగు బాసికపు వజ్రపుఁ గుచ్చుల గచ్చుపైఁ బరా
బరి యొనరించు ముత్తియపు బావిలి నిగ్గు పరాకుఁ దెల్పని
బ్బరముగఁ గొంకుఁజూపు దొరపాదనఖద్యుతి మీఁదిసేరమే
యరయ వివాహవేదికపై కల్లమరాలస వచ్చినిల్చినన్ 95

సీ. తరుణులు వెలిపట్టు తెరపట్టఁగా నశ్వతరుఁడు దేవిపసిండి తపుకుఁగిండిఁ
బన్నీరుఁ గంప భూపాలు పాదాబ్జముల్ కడిఁగి కన్నియమాట కరణిఁ దనరు
మొనగి క్రొంజిగికట్టు ప్రాలపుట్టికలపైఁ బలియుగతియు
నిలిచిన ముద్దుగుమ్మలసోబనపుఁ బాట నిజపురోహితవేదనినదమఖిల
వాద్యఘోషంబు ఘనవైభవంబు మెఱయ, దారవోసెను పదపడి వారుకొంత
సిగ్గు తమకంబుఁ జిఱునవ్వుఁ దొంగలింప, నొండొరులమాట వీక్షింప నుచితరీతి. 96

మ. కులుకుల్ సందిటఁ జెందు మైలతిక క్రొంగుల్ రంగులీనంగఁ గ
మ్మల డాల్ చెక్కిటఁ జల్లుకీలు గొనఁ గొమ్మల్ చేరి పోయించఁగా
బలు తీవుల్ పచరించు దూపుజిగితో వాదించు ముత్తెంబులం
దలఁబ్రాల్ వోసె వధూటి భూధవసుధాధామోత్తమాంగంబునన్. 97

క. అంగాంగసంగతిని దన, ముం గైచెమరింపఁ గరతమున సతికిన్ రా
జాంగజుఁడు కట్టె మణిమయ, మంగళసూత్రంబు జాయమానోత్సుకుఁడై. 98

క. తాలిమిఁ బురోహితుఁడు మం, త్రాళుల్ చదువంగ నిర్భరానందమునం
గీలిడఁగ దంపతుల్ మఱి, వేలిమి గావించి రుచితవిధమున నంతన్. 99

గీ. మంత్రయుతంగ సన్నికల్ మెట్టఁ జేసి, రప్పుడు పురోహితచయంబులంబురగ

కాంతు లాదటుఁ గట్టువర్గములగములు, వరుసఁ జదివించి రవ్వధూసరులకెలఁకు. 100
వ. ఇవ్విధంబున వివాహమహోత్సవంబు ప్రవర్తిల్లినం దినచతుష్టయానంతరంబునం బ్ర
తిప్రయాణోన్ముఖుండైన కువలయాశ్వునకు నశ్వతరుం డనేకవస్తువులగణంబొసంగి
మదాలసావిలాసవతికిం బుద్ధులు గఱపి కుమారద్వయంబును దాదాకుండలాదివేదం
డగమనలను వెంటం గూర్చి యనిపిన రథారూఢులై వారు గోమతీనదీముఖంబునఁ
బాతాళలోకంబు నిర్గమించి శోభనాలంకారాకారంబగు నయోధ్యాపురంబుం బ్ర
వేశించి గృహప్రవేశంబు గావించి యున్నమఱునాఁడు దినాంతసమయంబున. 101
ఉ. ముంగల నుబ్బుచప్పరము ముత్తెపు బ్రుగ్గులుఁ బూలమేలుక
ట్టుం గొదలేని చిత్తరువులున్ బురుసాపనితోడిమంచముం
జెంగట బీఁకపాగముల చెల్వము గల్గిన కేళిగేహసీ
మంగమనీయవేషమున మానవనాయకుఁ డుండు నయ్యెడన్. 102
గీ. తార కింశుల మొదలైన తలిరుఁబోఁడు, లమ్మదాలసఁ జూచి రావమ్మ సీకు
వరశుభప్రాప్తి చేకూర వలయు ననుచు, ననుచు వేడుకఁ దమలోన నవ్వుకొనుచు.
చ. జలకముఁ దీర్చి పావడ కశల్ వడిమార్చుడిపైచి జాలువా
వలిపెముఁ గట్టి గుబ్బల జవాదియలంది తురాయిరీతిగా
నలరులు కొప్పునందుఁ జెమి హారములుంచి పిసాళికస్తురిం
దిలకము ముద్దుగా నుదుట దిద్ది గుముల్గొని వారలత్తఱిన్. 104
సీ. అన్నియుఁ దెలిసిన వన్నెలాఁడికి నీకు దెలిపెడిదేమమ్మ కలువకంటి
వినవమ్మ మగవాని మనసు మాపఁగఁ గంటుఁబడను వంటిదిసుమీ పద్మగంధి
యిన్నాళ్ళవలెఁ దోడి యింతులతోడి యాటలుగావుగద యిదితలిరుఁబోఁడి
యిదిపతి మనమెట్లు లెనయించెదో నేఁడు నీనేర్పుచూతము నీరజాక్షి
యిక్కడనె యింతసిగ్గైన హృదయనాథు, నెట్లు గరఁగింప నేర్చెదే యిందువదన
భావమెఱిఁగినజాణవుగా వెసమయ, మెఱిఁగితఱితీర్పు సేయుమీ యిసురుబోణి. 105
గీ. అనుచుఁ దోతేఱ నప్పుడవ్వనజవదన, సిగ్గు వెనుకకుఁ దిగువనెచ్చెలులఁ జూఱుతు
మాటముందఱికీడ్వఁగ మందగమన, మినుమడింపఁగఁ జనికేళిగృహముఁ జేర 106
క. వనజాక్షులందఱొక్కొ, క్క, పనినెపమున జరుగ సరసఁ బగడపుఁ గంబం
బును జాఁటుగాఁ గొనుచు ని, ల్చినతరుణిం జూచి విభుఁడు చిఱునవ్వొలయన్. 107
గీ. లేచి నిలువున నే కౌఁగిలించుకొనుచు, విరులపాన్పుననుంచి పెన్నెఱులు దువ్వి
కప్పురపుఁదావి గుప్పు బాగాలొసంగి, పొదలి తమకంబు రెట్టింపఁ బుజ్జగించి.
సీ. అలరులానిన తుమ్మెదలొ నిక్కపుస్తనాగ్ర తరుణిచూతమటంచుఁ గురులు దువ్వి

కమ్మబంగరు సిగ్గొ కలిగినపలుకాలా చెలువమాతమటంచుఁ జెక్కునొక్కి,
ముక్కుఁ ఈ ముత్తియంపు మెఱుంగొలేనవ్వు మధిలచూతమటంచు మోవిపుడికి
కుంకుమ జిగియె నెక్కొను గుంపుదంపయో కొమ్మచూతమటంచు గుబ్బలంటి
తెలివిమైమీరు నూగారు దీప్తియొక్కొ, మేలి మొలనూలి నీలమో మెఱుఁగుబోఁడి
చూతమని పోకముడివిప్పి సుదతిఁగఁగఁచి, యింపువిలుకాని సామ్రాజ్యమేలివిభుఁడు.

క. అంతట వేఁగిన ధరణీ, కాంతుఁడు సంధ్యాదికములు గావించి ప్రజన్
సంతసమునఁ బాలింపుచు, నింతింగవఁ గూడి సౌఖ్యమెనయుచు నుండెన్. 110

వ. మునీంద్రా! మార్తాండదత్తంబగు కువలయాశ్వంబు వలనం జయంబందుటంజేసి ఋ
తధ్వజుండు కువలయాశ్వుండనంబరఁగనని సంతోషధుర్యుండై జైమినిముని యాష్ట్వ
హాంగమములం బూజించి సుఖంబుండెనంతే. 111

క. ఈకువలయాశ్వచరితముఁ, గైకొనిచదివినను వినినఁ గారుణ్యసుధా
శ్రీకరుఁడు కృష్ణుఁడొసఁగున్, శ్రీకరముగఁ బుత్రపౌత్రచిరవిభవంబుల్. 112

శా. పూర్వగ్రస్తవినిర్మలత్వ బహిరుద్యద్భాటికీర్త్యంకురా
ఖర్వచ్ఛాయ కరస్థఖడ్గ, సబలాకారేఖ మేఘోల్లస
త్సర్వాశాఘురమిశ్రఘుస్మరమహాసౌదామినీనూతికా
గుర్వర్థార్పణ హృష్టయాచకజనా కోదండలీలార్జునా. 113

క. ధాటీకరటి ఘటారథ, కోటీక్షిస్తారికుంభికుంభతటమణీ
కోటీవైవాహికము, క్తాక్షీకనవిజయమాశ్రితకరాంబురుహా. 114

మాలిని—పరిభృశభుజతేజా భానుమద్బింబభానూ
ద్భవహరిదబలాంగ స్థాయిఘుర్మ్యదబింమా
భవదనభిముఖాపి భ్రామ్యదైభాగ్రహస్తా
ప్రవివృతబలతేజా ప్రౌఢకీర్తిప్రకాశా. 115

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయా
భరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మా
నసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజి
తచైత్రకాశ్యపగోత్రపవిత్ర జాతివాతాఙ్కకవిజనామోదసంధాయక చిననారాయణ
నాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబను మహాప్రబంధమునందు సర్వంబు
ను బంచమాశ్వాసము.

సమాప్తము.